WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం, ఆగస్టు 01, 2024 | సంపుటి - 20 | సంచిక 322 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## రాజకీయ చర్చలతో
# దద్దరిల్లిన అసెంబ్లీ

- ఫిరాయింపులపై సబితతో ఫిర్యాదును ప్రస్తావించిన సీతక్క
- తనను టార్గెట్ చేస్తున్నారంటూ సబిత ఆగ్రహం
- సబిత మోసం చేసింది నిజమే అన్న సిఎం రేవంత్
- కాంగ్రెస్‌ను మోసం చేసిన ఘనత మీదే అన్న భట్టి
- దళితుడు విపక్షనేత కాకుండా చేశారని ఆగ్రహం

వివరాలు 4లో..

**హైదరాబాద్, నినాదం:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో మాటల యుద్ధంతో ద్దరిల్లింది. ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చలో రాజకీయాలువి చోటు చేసుకున్నాయి. మొదట.. మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ వర్సెస్ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులుగా సుమారు గంట కుపైగానే సభ నడవగా ఆ తర్వాత ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రస్తావన వచ్చింది.

## ప్రభుత్వానికి సినీ పరిశ్రమ సహకరించడం లేదా?

గద్దర్ అవార్డులపై ఎందుకీ ఆలస్య స్పందన

గద్దర్ పేరు పెట్టడం ఇష్టం లేకనేనా?

సర్వత్రా ఇప్పుడు ఇదే చర్చ

04



## ద్రవ్యవినిమయ బిల్లుపై పక్కదారి పట్టిన చర్చ

04

వ్యక్తిగత విమర్శలు..దూషణలకే పరిమితమైన నేతలు

గత ప్రభుత్వం గొప్పలు చెప్పుకునే ప్రయత్నం చేసిన కెటిఆర్

కెటిఆర్ వ్యాఖ్యలను తిప్పికొట్టిన సిఎం రేవంత్, మంత్రులు



## గందరగోళం మధ్యనే బిల్లు పాస్


ద్రవ్య వినిమయ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం

అనంతరం సభను నేటికి వాయిదా వేసిన స్పీకర్

**హైదరాబాద్, నినాదం:** తెలంగాణ అసెంబ్లీ ద్రవ్యవినిమియ బిల్లుకు ఆమోదం తెలిపింది. వాదాపవాదాలు, చర్చలు, ఉప చర్చల అనంతరం సభ బిల్లను ఆమోదించింది. తొలుత బిల్లను డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క ప్రవేశ పెట్టగా, కెటిఆర్ దీనిపై చర్చ ప్రారంభించారు. తదనంతరం చర్చ పక్కదోవ పట్టి ఉపచర్చలకు దారితీసింది. ఓ దశలో సభలో గందరగోళం ఏర్పడిరది. బిఆర్ఎస్ సభ్యులు వెల్‌లో ఆందోళనకు దిగారు.

## జనరల్, హెల్త్ ఇన్సూరెన్స్‌లపై
# 18శాతం జిఎస్టీయా?

- ఇది వ్యక్తి కష్టం, ఆరోగ్యాలపై పన్ను విధించడమే
- జిఎస్టీ వాతలపై గళం విప్పిన గడ్కరీ
- వెంటనే దృష్టి సారించాలంటూ నిర్మలా సీతారామన్‌కు లేఖ



జిఎస్టీ వాతలపై ఇంతకాలం విపక్షాలు ప్రస్తావిస్తూ రాగా..తొలి సారిగా అధికార పక్షంలోనూ చర్చ మొదలయ్యింది. ఈ విషయంలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ తొలిసారి పెదవి విప్పారు. ఇవేమి వాతలంటూ ఆర్థికమంత్రి దృష్టికి తెచ్చే ప్రయత్నం చేశారు.

**న్యూఢిల్లీ,జూలై31(నినాదం):** పేద, మధ్య తరగతి ప్రజలు చెల్లిస్తున్న జీవిత, వైద్య బీమా ప్రీమియంలపై 18 శాతం వస్తు సేవల పన్ను జిఎస్టీని ఉపసంహరించుకోవాలని కోరుతూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ లేఖ రాశారు. లైఫ్, మెడికల్ ఇన్సూరెన్స్ ప్రీమియంలపై 18 శాతం జిఎస్‌టిని తగ్గించాలని ఆ లేఖలో కోరారు. ఆరోగ్య, జీవిత బీమా పాలసీలపై పన్ను విధించడం అంటే.. ఒక వ్యక్తి కష్టం, అనారోగ్యం పై పన్ను విధించినట్లేనని తెలిపారు. తరువాయి2లో..

## బతుకమ్మ చీరల పేరుతో
# మోసం



### సూరత్ చీరల్లో కమిషన్

### నిఖిత్ జరీన్‌కు ఉద్యోగం అంటూ మోసం చేశారు

### కేటీఆర్ వంద పర్సెంట్ ఆర్టిఫీషియల్ | సున్నా పర్సెంట్ ఇంటిలిజెన్స్

- సమగ్ర ప్రణాళికతో హైదరాబాద్ అభివృద్ధి
- స్కిల్ వర్సిటీ.. స్పోర్ట్స్ వర్సిటీల ఏర్పాటు
- యువతను తీర్చిదిద్దేలా ప్రణాళికలు
- ముచ్చర్లను మరో నగరంగా అభివృద్ధి
- ఫార్మా విలేజీలను తీర్చిదిద్దుతాం
- చీల్చి చెండాడుతానంటే బుల్లెట్ ప్రూఫ్ జాకెట్‌తో వచ్చా
- అసెంబ్లీలో కెటిఆర్ వ్యాఖ్యలపై రేవంత్ ఘాటు సమాధానం

తెలంగాణ అసెంబ్లీలో ద్రవ్యవినిమయ బిల్లుపై వాడీ వేడీ చర్చ జరిగింది. అధికార, ప్రతిపక్ష నేతల మధ్య మాటలు తారాస్థాయికి చేరుకున్నాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సెటైర్లు కురిపించారు. అలాగే రాష్ట్ర బడ్జెట్ పై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపైనా సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ బడ్జె అన్ని వర్గాలను మోసం చేసిందని... అందరినీ వెన్నుపోటు పొడిచిందని.. ఈ ప్రభుత్వాన్ని చీల్చిచెండాడుతా అంటూ కేసీఆర్ హెచ్చరించిన విషయం తెలిసిందే. దీనిపై సిఎం రేవంత్ అసెంబ్లీలో ప్రస్తావించారు.

**హైదరాబాద్, జూలై31(నినాదం):** కేటీఆర్‌కు అనుకోకుండా పదవి వచ్చిందని ముఖ్యమంత్రి అన్నారు. సభను తప్పుదోవ పట్టించటానికి కేటీఆర్‌కు ఇచ్చిన సమయాన్ని వినియోగించు కోవడానికి చూస్తున్నారని మండిపడ్డారు. సూచనల రూపంలో మోసాన్ని ప్రజల మెదళ్లలో కుక్కే ప్రయత్నం కేటీఆర్ చేస్తున్నారని మండిపడ్డారు. పదేళ్ల మీ పాలనలో మీ అనుభవాలు మీకు ఉన్నాయి.. ప్రజలకు అనుభవాలు ఉన్నాయి. మీ పాలన అనుభవాలతో ప్రజలు మాకు అధికారం ఇచ్చారు అని అన్నారు. పది నెలలు నిండని ప్రభుత్వంపై వందల ఆరోపణలు చేస్తున్నారన్నారు. తరువాయి2లో..

### మీ పాత్ర పోషించండి

ఎన్నికలై పోయాయి, ప్రతిపక్షంగా మీ పాత్ర పోషించండి. కేసీఆర్ చీల్చి చెండాడుతా అంటే.. బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ వేసుకుని వచ్చా అంటూ సీఎం సెటైర్ విసిరారు. అలాగే... కేటీఆర్‌కు ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్‌లకు పోలిక ఉందని.. కేటీఆర్ వంద పర్సెంట్ ఆర్టిఫీషియల్, సున్నా పర్సెంట్ ఇంటిలిజెన్స్ అంటూ ఎద్దేవా చేశారు. కేటీఆర్‌కు ఓపిక, సహనం ఉండాలని సలహా ఇచ్చారు.



## వయనాడ్ విపత్తులో
# 163కు చేరిన మృతులు

### కొనసాగుతున్న సహాయక చర్యలు | ఆనవాళ్లు లేకుండా పోయిన పలు గ్రామాలు

### కేరళకు ముందస్తు హెచ్చరికలు అబద్ధం

అమిత్ షా వ్యాఖ్యలపై కేరళ సీఎం పినరయి విజయన్



2లో

**తిరువనంతపురం, జూలై31(నినాదం):** వయనాడ్ ప్రకృతి విపత్తులో కొందరు సురక్షితంగా బయటపడి మంగళవారం వేకువజామున జరిగిన విధ్వంసాన్ని గుర్తు చేసుకొని వణికిపోతున్నారు. కేరళలోని వయనాడ్‌లో కొండ చరియలు విరిగి పడిన ఘటనలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఇప్పటి వరకు 163 మంది చనిపోయినట్లు కేరళ వైద్యారోగ్య శాఖ బుధవారం ఉదయం తెలిపింది. మరో 91 మంది గల్లంతైనట్లు అధికారులు వెల్లడిరచారు. ఈ ప్రమాదంలో గాయపడిన సుమారు 191 మంది ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వయనాడ్‌లో విపత్తు నిర్వహణ బృందాలు, సైనికులు సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. తరువాయి2లో..

### వయనాడ్ విపత్తుపై ముందస్తు హెచ్చరిక

రాజ్యసభలో అమిత్ షా ప్రకటన



2లో

## కవిత కస్టడీ 13 వరకు పొడిగింపు



**న్యూఢిల్లీ, నినాదం:** ఎక్సైజ్ కుంభకోణానికి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో సీఎం అరవింద్ కేజ్రీవాల్, మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా జుడిషియల్ కస్టడీని ఆగస్టు 13 వరకు ఢిల్లీ కోర్టు పొడిగించింది. బిఆర్ఎస్ ఎంఎల్‌సి కె కవిత కస్టడీని కూడా ప్రత్యేక న్యాయమూర్తి కావేరీ బవేజా ఆగస్టు 13 వరకు పొడిగిస్తూ బుధవారం ఆదేశాలు జారీచేశారు. ఇదే కుంభకోణానికి సంబంధించి సిబిఐ నమోదు చేసిన అవినీతి కేసులో సిసోడియా, కవితల జుడిషియల్ కస్టడీని ఆగస్టు 9 వరకు కోర్టు పొడిగించింది. ఇదివరకు విధించిన జుడిషియల్ కస్టడీ గడువు ముగియడంతో నిందితులను బుధవారం కోర్టులో హాజరుపరిచారు.

### యూపిపిఎస్సీ చైర్‌పర్సన్‌గా ప్రీతి సూదాన్

నేడు బాధ్యతలు స్వీకరించనున్నట్లు వెల్లడి

**న్యూఢిల్లీ:** యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నూతన చైర్‌పర్సన్‌గా ప్రీతి సుదాన్ నియమితులయ్యారు. 2025, ఏప్రిల్ 29వ తేదీ వరకు లేదా తదుపరి ఆదేశాలు వచ్చే వరకు ఆమె ఈ పదవిలో కొనసాగనున్నారు. 2లో



### గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ ప్రమాణం

ప్రమాణం చేయించిన చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే

వివరాలు 2లో..

## హైదరాబాద్‌కు భారీ వర్ష ముప్పు

ఆగస్ట్ మాసాంతంలో అతి వర్షాలు

ఐఎండీ అధికారుల హెచ్చరిక

**హైదరాబాద్,జూలై31(నినాదం):** భాగ్యనగరానికి వరదల ముప్పు పొంచి ఉందని వాతావరణ శాఖ అధికారులు అంటున్నారు. జులైలో భారీ వర్షాలతో అల్లాడిన హైదరాబాద్ వాసులకు మరో గండం పొంచి ఉందని హెచ్చరిస్తున్నారు. ఆగస్టు నెలలో సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదవుతుందని ఐఎండీ అధికారులు బుధవారం తెలిపారు. ముఖ్యంగా ఆగస్టు చివరిలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వారు అంచనా వేస్తున్నారు. ఆగస్టు 15 నుంచి 30 మధ్య కాలంలో రికార్డు స్థాయిలో వర్షపాతం నమోదవుతుందని అంచనా వేశారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలతో వాగులు, వంకలు పొంగిపొర్లు తున్నాయి. తరువాయి2లో..

### అత్యాచారం కేసులో దోషికి మరణశిక్ష

**హైదరాబాద్:** నగరంలోని నార్సింగిలో నాలుగు న్నరేళ్ల బాలికపై అత్యాచారం, హత్య కేసులో దోషికి హైకోర్టు మరణ దండన విధించింది. 2018లో నార్సింగిలో చిన్నారిపై సెంట్రింగ్ కార్మికుడు దినేశ్ కుమార్ కిరాతకానికి ఒడిగట్టిన ఘటన అప్పట్లో తీవ్ర సంచలనం రేపింది. ఈ కేసులో నిందితుడికి రంగారెడ్డి కోర్టు 2021లో ఉరిశిక్ష విధించగా.. ఆ తీర్పును అతడు హైకోర్టులో సవాల్ చేశాడు. అతడి పిటిషన్‌పై విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం.. కింది కోర్టు ఇచ్చిన తీర్పు సరైందేనని సమర్థించింది.

# బతుకమ్మ చీరల పేరుతో మోసం

**మొదటిపేజీ తరువాయి**

బతుకమ్మ చీరలు సిరిసిల్ల చేనేత కార్మికులు తయారు చేశారా? సూరత్ నుంచి తెచ్చారా? అని ప్రశ్నించారు. బతుకమ్మ చీరల పథకంలో అవినీతి జరిగిందన్నారు. నేత కార్మికులకు పని కల్పించామంటూ అబద్ధాలు చెప్పారని తెలిపారు. బతుకమ్మ చీరల డబ్బులు బకాయి పెడితే తాము చెల్లించామన్నారు. బతుకమ్మ చీరల కాంట్రాక్ట్ బినామీలకు అప్పగించారని.. సూరత్ నుంచి కిలోల చొప్పున చీరలు తెచ్చి కమీషన్ కొట్టేశారని ఆరోపించారు. ఎయిర్ పోర్టుకు ఎంఎంటీఎస్ సౌకర్యం కల్పిస్తామని కేంద్రం చెబితే వద్దని కేసీఆర్, కేటీఆర్ తిరస్కరించారన్నారు. ఎంఎంటీఎస్‌ను విమానాశ్రయం వరకు వేస్తామంటే అనుమతి ఎందుకివ్వలేదని ప్రశ్నించారు. దీనివెనుక ఆర్థిక కుట్ర ఏంటో అందరికి తెలియాలన్నారు. తామెప్పుడు పాతబస్తీని ఇస్తాంబుల్ చేస్తామని చెప్పలేదని... హుస్సేన్‌సాగర్ నీళ్లను కొబ్బరినీళ్లలాగా మార్చుతామనలేదని అన్నారు. యంగ్ ఇండియా స్కిల్ యునివర్సిటీ రేపు ప్రారంభిస్తామన్నారు. టూరిజం హబ్ క్రియేట్ చేస్తామంటున్నామని... ప్రపంచస్థాయి వైద్యం హైదరాబాద్ నగరంలో అందుబాటులోకి వచ్చేలా ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఏషియన్ గేమ్స్ నిర్వహించిన హైదరాబాద్‌లో అన్ని స్టేడియంలు,ఆట స్థలాలు తాగుబోతులకు అడ్డాలుగా మారుతున్నాయన్నారు. ఒలింపిక్స్‌లో కాంస్యం వస్తేనే వందకోట్ల మంది సంబరపడే పరిస్థితి ఉందన్నారు. నిఖత్ జరీన్‌కు ఉద్యోగం ఇస్తామని చెప్పి గత బీఆర్ఎస్ సర్కార్ ఇవ్వలేదని మండిపడ్డారు. మహమ్మద్ సిరాజ్‌కు గ్రూప్1 ఉద్యోగం ఇస్తున్నామని తెలిపారు. ఫార్మాసిటీ అని వాళ్లన్నారని.. తాము ఫార్మా విలేజ్‌లు అంటున్నామని తెలిపారు. వేలఎకరాల్లో ఫార్మా కంపెనీలు పెడితే ఆ ప్రాంతమంతా కలుషితం అవుతుందని అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను వ్యవసాయానికి అనుసంధానం చేసే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. సికింద్రాబాద్, హైదారాబాద్, సైబరాబాద్‌లతో పాటు నాలుగవ సిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ముచ్చర్లలో గొప్ప నగరం సృష్టిస్తున్నామని వెల్లడిరచారు. ముచ్చర్లలో నాలుగవ సిటీ ఏర్పాటు చేస్తామని తెలిపారు. మన భవిష్యత్ నగరంగా ముచ్చర్ల కాబోతుందన్నారు. మెట్రో సౌకర్యం కూడా కల్పిస్తాం పెట్టుబడులు ఎవరు పెట్టాలన్నా ముచ్చర్లకి రావాలని కోరారు. పది సంవత్సరాల్లో తెచ్చిన ఒక్క పాలసీ ఏమైనా ఉందా? అంటూ ప్రశ్నించారు. అగ్రికల్చర్, ఇండస్ట్రీ, ఐటీ, ఎక్సైజ్ పాలసీలు తీసుకొస్తామని సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.



## హైదరాబాద్‌కు భారీ వర్ష ముప్పు

భారీ వర్షాల కారణంగా అసిఫాబాద్‌లో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. ఇప్పటివరకు హైదరాబాద్‌లో 282.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. అంటే సాధారణం (280.7 మిల్లీమీటర్ల) కంటే స్వల్పంగా ఎక్కువ వర్షపాతం నమోదైందన్నమాట. తెలంగాణ స్టేట్ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ డేటా ప్రకారం జూన్ మొదటి రెండు వారాల్లో భారీ వర్షాలు కురిశాయి. జూన్ చివరి వారంలో అధిక వర్షపాతం నమోదైంది. జులైలో సాధారణం నుంచి మోస్తరు వర్షాలు కురిశాయి. జులై చివరివారంలో లోటు వర్షపాతం నమోదైంది. ఇక తెలంగాణలో రానున్న 2 రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఉత్తర బంగాళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడన ప్రభావంతో రాష్ట్రంలో మరో రెండ్రోజుల పాటు వర్షాలు కురుస్తాయని చెప్పారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. గడిచిన వారం పదిరోజులుగా రాష్ట్రంలో వర్షాలు కురుస్తూనే ఉన్నాయి.రాష్ట్రవ్యాప్తంగా జలాశయాలన్ని నిండు కుండలను తలపిస్తున్నాయి. ప్రాజెక్టుల్లోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ప్రాజెక్టులు నిండుతుండటంతో అధికారులు నీటిని దిగువకు వదులుతున్నారు. నిర్మల్, పెద్దపల్లి, కామారెడ్డి, కరీంనగర్, మంచిర్యాల, హన్మకొండ, జగిత్యాల, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, వరంగల్, భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపారు. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు.రంగారెడ్డి, మెదక్, సంగారెడ్డి, సూర్యాపేట, యాదాద్రి భువనగరి, మహబూబ్‌నగర్, నారాయణపేట, వికారాబాద్, నల్గొండ, నాగర్ కర్నూల్ జిల్లాలకు మోస్తరు వర్షసూచనను ప్రకటించారు. హైదరాబాద్‌లో రానున్న రెండ్రోజులపాటు వాతావరణం పొడిగా ఉంటుందని.. సాయంత్రం వేళల్లో చిరుజల్లులు కురుస్తాయని వివరించారు.

## గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ ప్రమాణం

**హైదరాబాద్:**

తెలంగాణ నూతన గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ ప్రమాణం చేశారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే.. ఆయనతో ప్రమాణం చేయించారు. రాజ్‌భవన్‌లో జరిగిన గవర్నర్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, సీఎస్ శాంతి కుమారి తదితరులు హాజరయ్యారు. ప్రమాణ స్వీకార అనంతరం సిఎం రేవంత్ రెడ్డి పుష్పగుచ్చం అందించి అభినందించారు. అనంతరం మంత్రులు, పలువురు నేతలు అభినందనలు తెలిపారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కూడా పుష్పగుచ్చం ఇచ్చి అభినందించారు. తరవాత గవర్నర్‌తో సిఎం, మంత్రులు గ్రూప్ ఫోటో దిగారు. ఆ తదుపరి హై టీలో విఐపిలు పాల్గొన్నారు. 1957 ఆగస్టు 15న జన్మించిన జిష్ణుదేవ్ వర్మ.. త్రిపుర రెండో ఉప ముఖ్యమంత్రిగా 2018 నుంచి 2023 వరకు పని చేశారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడిగానూ సేవలందించారు. ఆయన త్రిపుర రాజ కుటుంబానికి చెందిన వ్యక్తి. రామ జన్మభూమి ఉద్యమ సమయంలో 1990లో భాజపాలో చేరారు. తెలంగాణ భాజపా నేత ఇంద్రసేనారెడ్డి త్రిపుర గవర్నర్‌గా నియమితులుకాగా, ఆ రాష్టానికి చెందిన నాయకుడు తెలంగాణ గవర్నర్‌గా రావడం విశేషం.



## హమాస్‌కు భారీ ఎదురుదెబ్బ

### సంస్థ చీఫ్ ఇస్మాయిల్ హనియా హత్య
### ఇరాన్‌లో గార్డుతో సహా హనియాను కాల్చిన దుండగులు

**టెహ్రాన్:**

గత కొన్ని నెలలుగా ఇజ్రాయెల్ తో పోరాటం చేస్తున్న హమాస్ కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఆ సంస్థ చీఫ్ ఇస్మాయిల్ హనియా (62) ఇరాన్‌లో హత్యకు గురయ్యాడు. ఈ విషయాన్ని ఇరాన్ ప్రభుత్వ మీడియా సంస్థ ప్రెస్ టీవీ బుధవారం ప్రకటించింది. ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్స్ కోర్‌ను ఉటంకిస్తూ ఈ కథనం ప్రసారం చేసింది. మరోవైపు హమాస్ కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించింది. దీనిని ఇజ్రాయెల్ దాడిగా అభివర్ణించింది. టెహ్రాన్‌లోని ఇంటి వద్ద జరిగిన దాడిలో హనియా, ఆయన బాడీగార్డ్ మృతి చెందినట్లు పేర్కొంది. ఆయన ఇరాన్ నూతన అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరై ఇంటికి వచ్చిన తర్వాత దాడి జరిగినట్లు చెబుతున్నారు. ఈ ఘటనపై దర్యాప్తు మొదలైంది. హనియా మరణంపై హమాస్ పొలిటికల్ బ్యూరో సభ్యుడు మూసా అబు మర్జుక్ ఓ ప్రకటన విడుదల చేశాడు. ఇది కుట్రపూరిత చర్య. దీనికి బదులు తప్పదు అంటూ ఇజ్రాయెల్‌పై ప్రతీకార హెచ్చరికలు చేశాడు. ఇజ్రాయెల్ వైమానిక దాడిలోనే తమ చీఫ్ మృతి చెందాడని హమాస్ ఆరోపించింది. అటు ఈ హత్య ఘటనను పాలస్తీనా అధ్యక్షుడు అబ్బాస్ తీవ్రంగా ఖండిరచారు. హనియా మృతి వార్తల కథనాలను అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్ తెలుసుకుంది. అయితే, వాటిపై స్పందించేందుకు మాత్రం శ్వేతసౌధం అధికార ప్రతినిధి నిరాకరించారు. మరోవైపు ఇజ్రాయెల్ మాత్రం ఈ ఘటనపై ఎటువంటి ప్రకటన చేయాలేదు. హనియా 1963లో గాజా సిటీకి సమీపంలోని ఓ శరణార్థి శిబిరంలో జన్మించాడు. 1980ల చివర్లో తొలి ఇంతిఫాదా సమయంలో హమాస్‌లో చేరాడు. 1990లో తొలిసారిగా హనియా పేరు వెలుగులోకి వచ్చింది. హమాస్ వ్యవస్థాపకుడు అహ్మద్ యాసిన్‌కు ఇతడు అత్యంత సన్నిహితుడు. రాజకీయపరమైన సలహాలిస్తూ ఆయనకు కుడి భుజంగా మారాడు. అంచెలంచెలుగా ఎదుగుతూ సంస్థలో అనేక ర్యాంక్‌లు చేపట్టాడు. 2004లో ఇజ్రాయెల్ దాడుల్లో అహ్మద్ యాసిన్ హతమైన తర్వాత.. హమాస్‌లో కీలక పాత్ర పోషించాడు. 2006లో పాలస్తీనా స్టేట్ ప్రధానిగా ఎంపికై గాజా పట్టీని పాలించాడు. అయితే, 2007 జూన్‌లో పాలస్తీనా నేషనల్ అథారిటీ అధ్యక్షుడు మహమూద్ అబ్బాస్ అతడిని పదవి నుంచి తొలగించారు. నాటి నుంచి గాజాలో ఫతా`హమాస్ యుద్ధం జరుగుతోంది. దీంతో అబ్బాస్ ఆదేశాలను పక్కనపెట్టి గాజాలో ప్రధాని బాధ్యతల్లో కొనసాగాడు. 2017 హమాచ్ చీఫ్‌గా ఎన్నికయ్యాడు. ఆ తర్వాత అమెరికా అతడిని ప్రపంచ ఉగ్రవాదుల జాబితాలో చేర్చింది. 2019లో గాజా పట్టిని వీడి అప్పటి నుంచి ఖతర్‌లో నివాసం ఉంటున్నాడు. ఈ ఏడాది ఏప్రిల్‌లో ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో హనియా ముగ్గురు కుమారులు, నలుగురు మనవళ్లు, మనవరాళ్లు మరణించినట్లు అప్పట్లో హమాస్ ప్రకటించింది. కుటుంబసభ్యులను కోల్పోయినా ఇజ్రాయెల్‌పై పోరాటం ఆగద్దొని అప్పట్లో హనియా చెప్పినట్లు తెలిసింది. బందీల విడుదల, గాజాలో కాల్పుల విరమణ ఒప్పందాల్లో ఇతడు కీలకంగా వ్యవహరించాడు.

## యూపిపిఎస్సీ ఛైర్‌పర్సన్‌గా ప్రీతి సూదాన్

**న్యూఢిల్లీ:**

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నూతన ఛైర్‌పర్సన్‌గా ప్రీతి సుదాన్ నియమితులయ్యారు. 2025, ఏప్రిల్ 29వ తేదీ వరకు లేకుంటే.. తదుపరి ఆదేశాలు వెలువడే వరకు ఆమె ఈ పదవిలో కొనసాగనున్నారు. ప్రస్తుతం యూపీఎస్సీ సభ్యురాలిగా ఆమె కొనసాగుతున్నారు. ఆగస్ట్ 1వ తేదీన గురువారం ఆమె యూపీఎస్సీ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు. అయితే ఇప్పటి వరకు యూపీఎస్సీ ఛైర్మన్‌గా ఉన్న మనోజ్ సోని.. వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. దీంతో కొత్త యూపీఎస్సీ ఛైర్మన్ నియామకం అనివార్యమైంది. ఇటీవల వరకు యూపీఎస్సీ ఛైర్మన్‌గా గుజరాత్‌కు చెందిన మనోజ్ సోని ఉన్నారు. 2029 ఏడాది చివర వరకు ఆయన ఆ పదవిలో కొనసాగవలసి ఉంది. కానీ వ్యక్తిగత కారణాలతో ఆయన ఆ పదవికి రాజీనామా చేశారు. మరోవైపు ఆ కొద్ది రోజుల ముందే.. మహారాష్ట్రలోని పుణె ట్రైయినీ కలెక్టర్ పూజా ఖేద్కర్ వ్యవహార శైలి వివాదాస్పదంగా మారింది. దానితో పాటు ఆమె దివ్యాంగుల కోటాలో ఐఏఎస్ పదవికి ఎంపికయ్యారంటూ ఆరోపణలు వెల్లువెత్తాయి. సరిగ్గా అలాంటి వేళ యూపీఎస్సీ ఛైర్మన్ పదవికి మనోజ్ సోని రాజీనామా చేశారు. దీంతో ఆయన రాజీనామా రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే పూజా ఖేద్కర్ అంశానికి మనోజ్ సోని రాజీనామాకు ఎటువంటి సంబంధం లేదని ఇప్పటికే కేంద్రం స్పష్టత ఇచ్చింది. అదీకాక మనోజ్ సోని.. ప్రధాని మోదీకి అత్యంత సన్నిహితుడనే ఓ ప్రచారం సైతం సాగుతుంది. 1983, బ్యాచ్ ఐఏఎస్ అధికారి.. ప్రీతి సుదాన్. ఇక ప్రీతి సుదాన్ భర్త రణదీప్ సుదాన్ సైతం ఐఏఎస్ అధికారే. వీరిద్దరు ఆంధ్రప్రదేశ్ కేడర్ ఐఏఎస్‌లు. ఉమ్మడి ఏపీలోని వివిధ జిల్లాలకు వీరిద్దరు కలెక్టర్లుగా పని చేసిన విషయం విదితమే.

# వయనాడ్ విపత్తులో 163కు చేరిన మృతులు

**మొదటిపేజీ తరువాయి**


కేరళలోని వయనాడ్ జిల్లా మెప్పడి, మండక్కై, చూరాల్‌మల, అట్టామల, నూల్‌పుజా గ్రామాల్లో సోమ, మంగళవారాల్లో భారీ వర్షాలు బీభత్సం సృష్టించాయి. కొండ చరియలు విరిగిపడి గ్రామాల ఆనవాళ్లు లేకుండా పోయాయి. వందల ఇళ్లు నేలమట్టమయ్యాయి. వందల మంది బురద మట్టిలో కూరుకుపోయారు. మరోవైపు ఈ గ్రామాల్లోని టీ, కాఫీ తోటల్లో పనిచేసే 600 మంది వలస కూలీల ఆచూకీ దొరకడం లేదని సమాచారం. సోమవారం అర్ధరాత్రి సమయంలో గ్రామస్థులంతా నిద్రలో ఉండగా ఒక్కసారిగా కొండ చరియలు విరిగిపడ్డాయి. దీంతో కొండ ప్రాంతం విధ్వంసమైంది. ఇళ్లన్నీ నేలమట్టమయ్యాయి. బురద మట్టిలో కూరుకుపోయిన గ్రామస్థులు ఆ మట్టిలోనే కలిసిపోయారు. తొలుత మండక్కై ప్రాంతంలో కొండచరియలు విరిగిపడ్డాయి. సమాచారమందుకున్న సహాయక సిబ్బంది వెంటనే అక్కడకు వెళ్లి సహాయక చర్యలు చేపట్టారు. కొంత మంది బాధితులను సమీపంలోని చూరాల్‌మలలోని వెల్లారిమల పాఠశాలవద్ద ఏర్పాటు చేసిన సహాయక శిబిరానికి పంపించారు. మంగళవారం తెల్లవారు జామున 4.10 గంటలకు ఈ పాఠశాల సమీపంలో మరోసారి కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో శిబిరం సహా చుట్టుపక్కల ఇళ్లు, దుకాణాలు బురదలో కూరుకుపోయాయి. అనేక వాహనాలు అందులో ఇరుక్కుపోయాయి. చూరాల్‌మల గ్రామంలోని కొంత భాగం తుడిచి పెట్టుకుపోయింది. మండక్కైలో మంగళవారం మధ్యాహ్నం మరోసారి కొండేచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలపై సుదర్శన్ అనే డ్రైవర్ తన



అనుభవాలను వివరించారు. మంగళవారం తెల్లవారుజామున 1.30 గంటలకు మెలకువ వచ్చింది. ఎప్పుడూ వినని నీటి ప్రవాహన శబ్దాలు వినిపించాయి. వెంటనే లేచాను. కరెంటు లేదు. చుట్టూ చీకటి అలుముకుంది. ఇన్వర్టర్ కూడా పని చేయడం లేదు. ఇంట్లో ఉన్న పరిస్థితి చూస్తే అది నీటిలో కొట్టుకు పోయిందని అర్థమైంది. ఇంటి బయట ఉండాల్సిన నా జీపు తలుపులు పగలగొట్టుకొని ఇంట్లోకి వచ్చేసింది. ఇంట్లో ఉన్న చాలా వస్తువులు పూర్తిగా నీట మునిగిపోయి ఉన్నాయి. రెండు అడుగులు కూడా వేయడానికి లేని పరిస్థితి ఉంది. ఏదోలా బయటకు వచ్చి చూస్తే మొత్తం మట్టి దిబ్బలే కనిపించాయని అన్నారు. వాయనాడ్‌లోని చూరల్‌మలలో ఉంటున్న సుదర్శన్ డ్రైవర్‌గా వర్క్ చేస్తున్నాడు. కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల గురించి పొరుగు వారితో మాట్లాడుతూ ఏం జరుగుతుందో అని భయపడ్డారు. అనుకున్నట్టే ఆ రాత్రి భయానక వాతావరణం వాళ్లకు అనుభవంలోకి వచ్చింది. మొదట ముండక్కై పట్టణాన్ని కొండచరియలు ముంచేశాయి. తర్వాత చూరల్‌మల గ్రామాన్ని కమ్మేశాయి. సుదర్శన్ భయపడిరది వాళ్ల అమ్మ భవానీ కోసం. ఆమె క్యాన్సర్ రోగి. తన ఇంట్లో మరికాసేపు ఉంటే కచ్చితంగా తాామూ ముగనిగిపోతామని గ్రహించి సుదర్శన తన తల్లిని తీసుకొని అతి కష్టమ్మీద టెర్రస్‌పైకి వెళ్లాడు. 'ఆ క్షణంలో మా అమ్మను రక్షించుకోవాలనే ఆలోచన ఒక్కటే నా బుర్రలో తిరుగుతోంది. ఎక్కడి వెళ్లాలో కూడా తెలియలేదు. మేడపై నుంచి ఆ భయానక దృశ్యాలు చూస్తూ వణికిపోయారు సుదర్శన్, వాళ్ల అమ్మ. సాయం చేసేందుకు కూడా వాళ్లకు ఎవరూ కనిపించలేదు. సాయం కోసం ఎదురు చూడటం.. వరద వస్తే కొట్టుకుపోవడంతో తప్ప వేరే దారి వాళ్లకు లేదు. 'చూరల్‌మల నది మా ఇంటి వెనుక 400 మీటర్ల దూరంలో ప్రవహిస్తుంది. మా ఇంటి చుట్టూ నదీ ప్రవాహమే కనిపించింద. ఇరుగు పొరుగు ఇళ్లు నీటిలో కొట్టుకు పోతున్నాయి. అప్పుడు మా అమ్మతో ఒకటే చెప్పాను. 'ఈ ప్రపంచంలో మనకు నూకలు చెల్లాయని... తర్వాత మన ఇల్లే కొట్టుకుపోవచ్చని అన్నాను.'అని సుదర్శన గుర్తు చేసుకున్నాడు. చుట్టుపక్కల ఇళ్లు కొట్టుకుపోతున్నా.. సుదర్శన ఇల్లు మాత్రం ప్రకృతి విధ్వంసాన్ని తట్టుకొని నిలబడిరది. మొత్తం మూడుసార్లు కొండచరియలు విరిగిపడినా వాళ్లు సురక్షితంగా బయటపడ్డారు. వారికి సమీపంలో ఉంటే ఓ కుటుంబంలోని 11 మంది సభ్యులు కనిపించకుండా పోయారు. తను ప్రమాదంలో ఉంటున్న సుదర్శన కొందరిని రక్షించగలిగాడు. సాయం చేయాలని కేకలు వేసిన వారి ఇంటిపైకి నిచ్చెనతో వెళ్లి వారిని తన ఇంటి డాబాపైకి తీసుకొచ్చాడు. ఇలా 20 మందిని రక్షించాడు. సుదర్శన ఇంటితోపాటు జీవనోపాధి అయిన జీపు కూడా పోయింది. ఇప్పుడు లైఫ్‌ను మొదటి నుంచి స్టార్ట్ చేయాలని సుదర్శన్ అంటున్నాడు.

## గందరగోళం మధ్యనే బిల్లు పాస్

ఈ క్రమంలో సభ ఆర్డర్‌లో తేవడానికి స్పీకర్ చేసిన యత్నాలు ఫలించలేదు. ఈ క్రమంలో భట్టి బిల్లును ఆమోదించాల్సిందిగా కోరాగా సభ ఆమోదించిన తరవాత శాసనసభ గురువారం నాటికి వాయిదా పడిరది. ద్రవ్య వినిమయ బిల్లుకు ఆమోదం తెలిపిన అనంతరం గురువారం ఉదయం 10 గంటలకు తిరిగి సమావేశం అయ్యేందుకు సభను వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రకటించారు. బుధవారం ఉదయం 10 గంటలకు సభ ప్రారంభం కాగా, ద్రవ్య వినిమయ బిల్లుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ చర్చ ప్రారంభించారు. గత ప్రభుత్వం చేసిన మంచి పనులను మరోసారి గుర్తు చేస్తూ, ఈ ప్రభుత్వం చేస్తున్న తప్పిదాలను ఎత్తిచూపుతూ కేటీఆర్ ప్రసంగం కొనసాగింది. ఇక కేటీఆర్ ప్రసంగానికి అధికార పార్టీకి చెందిన సభ్యులు పలువురు ఘాటుగా సమాదానం ఇచ్చారు. ఇక సభలోకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని ఉద్దేశించి గతంలో ఆమె చేసిన వ్యాఖ్యలకు సమాధానం ఇచ్చే ప్రయత్నం చేశారు. దీంతో సభలో గందరగోళ వాతావరణం నెలకొంది. తనను ఎందుకు టార్గె ట్ చేస్తున్నారంటూ సబిత సీఎం రేవంత్‌ను నిలదీశారు. ఇక సీఎం మాటలకు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు కూడా వంతపాడారు. గందరగోళ పరిస్థితుల నడుమ సభను పది నిమిషాల పాటు వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. మళ్లీ తిరిగి సభ మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో ప్రారంభమైంది. సబితా ఇంద్రారెడ్డికి మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని బీఆర్ఎస్ సభ్యులు పట్టుపట్టారు. స్పీకర్ వినిపించుకోకుండా అధికార సభ్యుడు గడ్డం వివేక్‌కు అవకాశం ఇచ్చారు. బీఆర్ఎస్ సభ్యులు స్పీకర్ పోడియంలోకి వెళ్లి నిరసన వ్యక్తం చేశారు. సబితకు మైక్ ఇచ్చేందుకు సుముఖంగా లేని ప్రభుత్వం.. చివరకు బీజేపీ, ఎంఐఎం, సీపీఐ సభ్యులకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వకుండా ద్రవ్య వినిమయ బిల్లును ఆమోదించుకుంది. అనంతరం సభను గురువారానికి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు.



### జనరల్, హెల్త్ ఇన్సూరెన్స్‌లపై
## 18శాతం జిఎస్టీయా?

అదే విధంగా వైద్య బీమా ప్రీమియం రంగంపై 18 శాతం జిఎస్‌టి తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపే అవకాశం ఉందన్నారు. జీవిత, వైద్య బీమా ప్రీమియంపై జీఎస్టీ చెల్లించడం సీనియర్ సిటిజన్లకు పెద్ద సవాలుతో కూడుకున్నదని తెలిపారు. ఈ అంశంపై పునరాలోచించుకోవాలని విజ్ఞప్తి చేశారు. బీమా పరిశ్రమకు సంబంధించిన సమస్యలపై నాగ్‌పూర్ డివిజనల్ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ తనకు మెమోరాండం సమర్పించిందని లేఖలో పేర్కొన్నారు. కాగా... ఆరోగ్య బీమా ప్రీమియంలపై జీఎస్టీని పునపరిశీలించాలని నిర్మలా సీతారామన్‌కు గతంలో పలు మార్లు అభ్యర్థనలు వచ్చాయి. వ్యక్తిగత ఆరోగ్య పాలసీలపై జీఎస్టీని 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించాలని ఈ ఏడాది జూన్‌లో కాన్ఫెడరేషన్ ఆఫ్ జనరల్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. సామాజిక భద్రతకు కొలమానంగా ఈ పాలసీలను కొనుగోలు చేసేలా ప్రజలను ప్రోత్సహించడంలో మీరు చేసే తగ్గింపు సహాయపడుతుందని నాన్`లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్ల సంఘం తెలిపింది. పెరిగిన పన్నుల రీత్యా గత 5 సంవత్సరాలలో ఆరోగ్య బీమా ప్రీమియం దాదాపు రెండిరతలు పెరిగిందని.. దీంతో పాలసీలు తీసుకునేవారి సంఖ్య గణనీయంగా పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేసింది. కొంతమంది ఆరోగ్య బీమా పాలసీలు తీసుకున్నా మళ్లీ రెన్యువల్ చేసుకోవడం లేదని.. రెన్యువల్ చేసుకున్న వారు 65 నుంచి 75 శాతం వరకే ఉంటుందని పేర్కొంది. బీమా ప్రీమియంలను తరచుగా పెంచడం, ఎక్కువ జీఎస్టీ రేటు కారణంగా చాలా మంది పాలసీదారులు ప్రీమియం చెల్లించలేకపోతున్నారని సంఘం పేర్కొంది.

## కేరళకు ముందస్తు హెచ్చరికలు అబద్ధం

**తిరువనంతపురం:**

భారీ వర్షాలు, వరదలతో అతలాకుతలం అయిన కేరళ రాష్ట్రం వయనాడ్‌కు భారత వాతావరణ శాఖ ముందుగానే రెడ్ అలర్ట్ జారీ చేసిందన్న కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వ్యాఖ్యలను కేరళ సీఎం పినరయి విజయన్ ఖండిరచారు. ఈ విషయంలో తమకు ఎలాంటి ముందస్తు అప్రమత్తత సంకేతాలు జారీ చేయలేదని పేర్కొన్నారు. 'విపత్తుకు ముందు కేంద్రం వయనాడ్‌కు రెడ్ అలర్ట్ ప్రకటించిందనేది అవాస్తవం. అధికారులు హెచ్చరికలు జారీ చేయడానికి ముందే కొండచరియలు విరిగిపడ్డాయి. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు తప్పును ఒకరిపై ఒకరు నెట్టేసుకోవడానికి ఇది సమయం కాదు. కష్టా?లో ఉన్న ప్రజలకు భరోసానివ్వాల్సిన సమయమిది. మృతుల కుటుంబాలకు అండగా నిలవాలి. ఇందుకోసం కేంద్రం మాకు సంపూర్ణంగా సహకరించాలి. కొండచరియలు విరిగిపడటానికి ముందు భారత వాతావరణ శాఖ(ఎఓఆ) వయనాడ్‌కు ఆరెంజ్ అలర్ట్ మాత్రమే జారీ చేసింది. ఈ ప్రాంతంలో 500 మి.మీ.ల వర్షపాతం నమోదవుతుందని చెప్పింది. కానీ సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదైంది. ఐఎండీ అంచనాలకు మించి వర్షాలు పడ్డాయి' అని పినరయి పేర్కొన్నారు. కేరళ విలయంపై రాష్ట్ర ప్రభుత్వాన్ని ముందుగానే హెచ్చరించామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. బుధవారం రాజ్యసభలో ఆయన మాట్లాడుతూ.. జులై 23నే వయనాడ్ ప్రకృతి వైపరీత్యంపై సీఎం పినరయ్ విజయన్‌కి కేంద్ర బలగాలు హెచ్చరించాయని వెల్లడిరచారు. అయితే కేరళ ప్రభుత్వం ముందస్తు హెచ్చరికలను పట్టించుకోలేదని, జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం బెటాలియన్‌ల రాకతో కూడా అప్రమత్తం కాలేదని విమర్శించారు. కొండచరియలు విరిగిపడే ఏడు రోజుల ముందే జులై 30న రాష్టానికి ముందస్తు హెచ్చరికలు జారీ చేశామని, జులై 24న మరో హెచ్చరిక పంపినట్లు షా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యంతోనే భారీగా ప్రాణ నష్టం జరిగిందని ఆయన ఆరోపించారు. ఈ ఆరోపణలపై సీఎం పినరయి విజయన్ పైవిధంగా వ్యాఖ్యానించారు. వయనాడ్ జిల్లాలో కొండచరియలు విరిగిపడిన ఘటనలో ఇప్పటివరకు దాదాపు 158 మంది ప్రాణాలు కోల్పోయారు. 200 మందికి పైగా గాయపడ్డారు. సహాయక చర్యలు కొనసాగుతున్నందునా ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. ఇప్పటివరకు 144 మృతదేహాలను వెలికితీసినట్లు హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ బుధవారం రాజ్యసభలో ప్రకటించారు. భద్రతా బలగాలు 5 వేల 500 మందిని రక్షించాయి. 8 వేల మందికిపైగా బాధితులను 82 శిబిరాలకు తరలించామని ఎన్డీఆర్ఎఫ్ తెలిపింది. సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయని బాధితులకు పునరావాసం కల్పించి, ఆహారం సరఫరా చేస్తున్నట్లు వెల్లడిరచింది.

## వయనాడ్ విపత్తుపై ముందస్తు హెచ్చరిక

న్యూఢిల్లీ:

కేరళ విలయంపై రాష్ట్ర ప్రభుత్వాన్ని ముందుగానే హెచ్చరించామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. బుధవారం రాజ్యసభలో ఆయన మాట్లాడుతూ.. జులై 23నే వయనాడ్ ప్రకృతి వైపరీత్యంపై సీఎం పినరయ్ విజయన్‌కి కేంద్ర బలగాలు హెచ్చరించాయని వెల్లడిరచారు. అయితే కేరళ ప్రభుత్వం ముందస్తు హెచ్చరికలను పట్టించుకోలేదని, జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం బెటాలియన్‌ల రాకతో కూడా అప్రమత్తం కాలేదని విమర్శించారు.కేరళలో కొండచరియలు విరిగిపడిన ఘటనలో మృతుల సంఖ్య 185కి చేరగా, ఇంకా 225 మంది ఆచూకీ లభించలేదు. ఈ విషాద ఘటన తరుణంలో మోదీ ప్రభుత్వం కేరళ సర్కార్‌తోపాటు రాష్ట్ర ప్రజలకు అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. కేంద్రం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలు అందజేస్తామని పేర్కొన్నారు. కొండచరియలు విరిగిపడే ఏడు రోజుల ముందే జులై 30న ముందస్తు హెచ్చరికలు జారీ చేశామని, జులై 24న మరో హెచ్చరిక పంపినట్లు షా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యంతోనే భారీగా ప్రాణ నష్టం జరిగిందని ఆయన ఆరోపించారు. అప్పటికే 9 ఎన్డీఆర్ఎఫ్ బృందాలను కేరళకు పంపినట్లు వివరించారు. అయితే కేంద్రం ముందస్తు హెచ్చరికలతో ఒడిశా, గుజరాత్ సహా పలు రాష్ట్రాలు అప్రమత్తం అయ్యాయని, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్న వెంటనే కేరళ ప్రభుత్వం అప్రమత్తమై చర్యలు తీసుకుంటే ప్రాణ నష్టం తగ్గేదని తెలిపారు. అయితే ఇప్పటివరకు 185 మృతదేహాలను వెలికితీసినట్టు కేంద్ర హోం వ్యవహారాల సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ చెప్పారు.

## అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల ముందస్తు అరెస్ట్




**సుల్తానాబాద్, జూలై 31 (నినాదం న్యూస్):** అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ప్రభు త్వం దృష్టికి కార్మికుల సమస్యలు వినిపించడా కీ హైదరాబాద్ వెళ్తున్న ఏఐటీయూసీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శికదారి సునీల్ మండల అధ్యక్షురాలు లావణ్య సివిల్ సప్లై,పెద్దపల్లి జిల్లా మండల్ లెవెల్ ఈ పంచాయతీ కంప్యూటర్ ఆ పరేటర్స్ అసోసి యేషన్, వైస్ ప్రెసిడెంట్ సుంక. శ్రీకాంత్, నాయకులను పోలీస్ లు ముందస్తు అ రెస్టును తీవ్రం గా ఖండించారు. ఈసందర్భంగా కడారి సునీల్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు నిజం నవాబు ల్లగా నైజం పరిపాలన కొనసాగి స్తే వారి అడుగు జడల్లో నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగడం మార్పుకు నాంది ఇదేనా అని సూ టిగా ప్రశ్నించారు.ప్రభుత్వం దృష్టికి సమస్యలు తీసు కురావడం నేరమా అని ప్రశ్నించారు.అధి కారం లేనప్పుడు అరెస్టులపై నిర్బంధాలపై గగ్గో లు పెట్టిన కాంగ్రెస్ అధికారం రాగానే ఏడు నెల ల్లోనే అక్రమ అరెస్టులకు నిర్బంధాలకు నిర్వచ నం గా మారడం కాంగ్రెస్ అంటేనే నైజాం అని, నిరూపించుకోవడం నిజమైందన్నారు. అక్రమ అరెస్టులు నిర్బంధాలు ఉద్యమకారులకు కొత్త కాదని. కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు అరెస్టు అయిన వారిలో జిల్లా సెక్రెటరీ కడారి సునీల్,ఈ పంచా యతీ ఆపరేటర్ ఎస్ శ్రీకాంత్,మిడ్ డే మీల్ నా యకులు జి లీలావతి, టి లావణ్య, గౌరమ్మ ,ఎస్ రజిత తదితరులు పాలుగోన్నారు.

## అందరికీ స్వేచ్ఛ ఉంది... స్వేచ్ఛని దుర్వినియోగం చేయొద్దు



**మునగాల,జులై 31 (నినాదం న్యూస్):** మునగాల మండల పరిధిలోని నారాయణ గూడెం ఎస్సీ కమిటీ హాల్ లో బుధవారం పౌర హక్కుల గురించి స్థానిక తహసిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ మాట్లాడుతూ..సమాజంలో ప్రతి ఒక్కరూ హాయిగా, నిర్మాణాయుతంగా, అభివృద్ధికరంగా జీవించడానికి రాజ్యాంగంలో కొన్ని హక్కులను పొందుపరచడం జరిగింది. ఆ హక్కులు దేశంలో ప్రతి ఒక్కరికి వర్తిస్తాయి. ఇంకొకరి జీవితానికి అడ్డుకాకుండా..ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా, హాయిగా జీవించే సమాజాన్ని నిర్వహించడానికి పౌర హక్కులు ప్రవేశపెట్టబడ్డాయని... సంఘాలు ఏర్పాటు చేసుకునే హక్కు...దేశంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక అవసరాల నిమిత్తం అనేక రకాలైన సంఘాలు అవసరం. అలా సంఘాలను, అసోసియేషన్లను, ఆర్గనైజేషన్లను ఏర్పాటు చేసుకునే హక్కు ఉంది. కానీ సమాజ ప్రయోజనాలకు హానికరం అని భావించే సంఘాల ఏర్పాటుకు ఏ రాష్ట్రం అనుమతించదు.ఇవన్నీ భారత పౌరులకు ఉన్న ప్రాథమిక, అవసరమైన హక్కులు. ప్రతి వ్యక్తి సరైన మార్గంలో వ్యవహరించడానికి నైతికంగా బాధ్యతాయుతంగా ప్రవర్తించడానికి ఇవన్నీ అవసరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ అజయ్ కుమార్, నారాయణగూడెం గ్రామ పంచాయతీ కార్యదర్శి రజిత, మునగాల పోలీస్ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, టీచర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఓపెన్ డిగ్రీ కళాశాలలో దరఖాస్తులకు ఆహ్వానం




**చేవెళ్ల జులై 31( నినాదం న్యూస్):** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో 2024-2025 విద్యా సంవత్సరంలో మొదటి సంవత్సరం ప్రవేశాల కొరకు, దరఖాస్తు చేసుకోవాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ చేవెళ్ల కోఆర్డినేటర్ షేక్ మహబూబ్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇంటర్ పాసైన అభ్యర్థులు మరియు సమాన అర్హత కలిగిన అభ్యర్థులు , దరఖాస్తు చేసుకోగలరని అన్నారు. ఈ యొక్క సదా అవకాశాన్ని చేసుకోవాలని తెలిపారు. ఈ ఈ యొక్క దరఖాస్తుల ముగింపు గడువు 18- 08- 2024,తేదీ వరకు ఉంటుందని అన్నారు. పూర్తి వివరాల కోసం నెంబర్ ను 9908640914 సంప్రదించాలని కోరారు.

# విద్యార్థుల మరణాలను అరికట్టాలి!

**విద్యార్థి మృతికి కారణమైన వారి పై చర్యలు తీసుకోవాలి! - ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్కు వినతి పత్రం!**



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జులై 31(నినాదం న్యూస్):** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిజన గురుకుల బాలికల డిగ్రీ కళాశాలలో,డిగ్రీ చదువుతున్న అమ్మాయి కోమ్రంలక్ష్మి కళాశాల సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా రెండు రోజుల క్రితం జ్వరంతో మృతి చెందడం జరిగిందనిబుధవారం రోజున జిల్లా కలెక్టర్ గారి దృష్టికి ప్రజా సంఘాల నాయకులు తీసుకెళ్ళారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిగ్రీ రెండవ సంవత్సరం చదువుతున్న కూమ్రంలక్ష్మి గత పది రోజులుగా జ్వరంతో భాద పడుతుంటే అక్కడ పని చేస్తున్న సిబ్బంది పారాసెట్ మాల్ టాబ్లెట్స్ ఇచ్చి సరిపెట్టరే తప్ప విద్యార్థికి మెరుగైన వైద్యం అందించలేదని విద్యార్థి తల్లి తండ్రులు వెళ్లి ఆసుపత్రికి చూపిస్తాం మా విద్యార్థిని ఇంటికి పంపాలి అని అడిగిన, వారు పట్టించుకోలేదని తీరా విద్యార్థి ఆరోగ్యం విషమించి సమయానికి విద్యార్థినీ వారి తల్లి తండ్రులకు వెంట పంపించారు.వారు ఆసుపత్రికి వెళ్లి చూపించి, ఇంటికి తీసుకెళితే విద్యార్థి ఆరోగ్యం క్షీణించి రాత్రి మృతి చెందడం జరిగిందని,విద్యార్థి మృతికి ప్రిన్సిపల్,ఏ ఎన్. ఎం,వార్డెన్ నిర్లక్షమేనని వారి పై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అంతే కాకుండా విద్యార్థి కుటుంబానికి 20 లక్షల ఎక్సగ్రేసిన చెల్లించాలని కోటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. జిల్లాలో వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులకు మెను ప్రకారం భోజనం పెట్టడం లేదని అంతే కాకుండా వసతి గృహాలలో, కస్తూరిభా గురుకులాల్లో గిరిజన గురుకులాల్లో మెడికల్ క్యంపులని నిర్వహించాలని విద్యార్థి యువజన ప్రజా సంఘాలు,తల్లిదండ్రులతో జిల్లా అధికారులతో జాయింట్ యాక్షన్ కమిటీ చేసి విద్యార్థుల సమస్యలు తెలుసుకునే విధంగా చోరువ తీసుకోవాలని కలెక్టరు దృష్టి తెలికెళ్ళారు, కలెక్టర్ స్పందించి విద్యార్థి కుటుంబానికి న్యాయం చేస్తామని గురుకులాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించేలా కృషి చేస్తామని అన్నారు, "లిఈ వినతి పత్రం ఇచ్చిన వారిలో డివైఎఫ్ఐ జిల్లా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గెడం.టీకనంద్.గోడీసెల.కార్తీక్.టి. ఏ. జీ. ఎస్.జిల్లా అధ్యక్షురాలు. కోరంగేమాలశ్రీ. కేవిపిఎస్ జిల్లా కార్యదర్శి.దుర్గం దినకర్ సిఐటీయూ జిల్లా అధ్యక్షులు రాజేందర్. డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రావణి పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టాన్ని విస్మరిస్తున్న అధికారులు

**మంచిర్యాల టౌన్ జూలై 31 (నినాదం న్యూస్) :** మంచిర్యాల పట్టణం ప్రాంతంలో గల జనరల్ ఆసుపత్రిలో ఒక సామాజిక కార్యకర్త సమాచార హక్కు చట్టం ద్వారా ఆసుపత్రిలో వివిధ సమస్యల విషయాలపై సమాచారం కోరినారు. 2005 సంవత్సరం ఎంతో ప్రతిష్టాత్మకంగా సామాన్య ప్రజలకు ప్రతి విషయంపై సమాచారం అందించే విధంగా ఆనాటి కేంద్ర ప్రభుత్వం సమాచార హక్కు చట్టాన్ని తీసుకురావడం జరిగింది. 10వ తారీఖు 11 నెల 2022 రోజున సమాచార హక్కు చట్టం దరఖాస్తు సామాజిక కార్యకర్త జనరల్ ఆసుపత్రిలో ఇచ్చినారు. పలుమార్లు కార్యాలయం వెళ్లి సమాచార హక్కు చట్టం కోసం నియమించబడిన అధికారిని అడగ్గా ఉన్నతాధికారులు సమాచారం చెప్పడం లేదని ఆ సెక్షన్ అధికారి చెప్పడం గమనార్హం. దాదాపు 8 నెలల కాలం గడిచిన సామాజిక కార్యకర్త అడిగిన సమాచారం ఇవ్వకపోవడం సిగ్గుచేటు. ఇప్పటికైనా సంబంధిత శాఖ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సంబంధిత జనరల్ ఆసుపత్రి అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.


**టాటా క్యాపిటల్ లిమిటెడ్**
TATA రిజిస్టర్డ్ ఆఫీస్: 11వ అంతస్తు, పెనిన్సులా బిజినెస్ పార్క్, లోయర్ పారెల్, ముంబయి-400013.

**స్వాధీనతా ప్రకటన**

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(1)తో చదువబడుతూ అనుబంధం-4 ప్రకారం)

కంపెనీల చట్టం, 2013 లోని వర్తించు నిబంధనలు మరియు సెక్షన్ 66 తో చదువబడుతూ సెక్షన్లు 230 నుండి 232 వరకు గల నిబంధనల క్రింద టాటా క్యాపిటల్ లిమిటెడ్ ("TCL") బదిలీదారుగా మరియు టాటా క్యాపిటల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ("TCFSL") బదిలీ చేసినవారిగా, వారి మధ్య జరిగిన ఒప్పంద పథకం ప్రకారం నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, ముంబయి వారు జారీచేసిన ఉత్తర్వులు తేది: 24 నవంబర్, 2023 ప్రకారం టాటా క్యాపిటల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ (ఇకముందు TCFSLగా రెఫర్ చేయబడును-బదిలీ చేసినవారు) ద్వారా టాటా క్యాపిటల్ లిమిటెడ్ (ఇకముందు TCLగా రెఫర్ చేయబడును-బదిలీ అయినవారు), (సదరు పథకము) వారి రిజిస్టర్డ్ కార్యాలయం, 11వ అంతస్తు, టవర్-ఎ, పెనిన్సులా బిజినెస్ పార్క్, గణపత్‌రావు కదం మార్గ్, లోయర్ పారెల్, ముంబయి-400013 వారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(4) క్రింద (ఇకమీదట చట్టంగా రిఫర్ చేయబడును) ఈ నోటీసును జారీచేసియున్నారు.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుయూ **టాటా క్యాపిటల్ లిమిటెడ్** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు **తేది: 08 ఏప్రిల్, 2024తో జారీ చేసిన డిమాండ్ నోటీసు** ప్రకారం **1) మెస్సర్స్ విజయలక్ష్మీ కిరాణా అండ్ జనరల్ స్టోర్స్** ప్రతినిధిగా ప్రొప్రైటర్ **శ్రీ మదన్ రాంచందర్,** నెం. 1-14, హనుమాన్ గుడి దగ్గర, గుర్రంగూడ, రంగారెడ్డి, హైదరాబాద్, తెలంగాణ, పిన్-501510, **2) శ్రీ మదన్ రాంచందర్, తండ్రి: నర్సింహా మదన్,** ఫ్లాట్ నెం. 18/బి, సెల్ఫ్ ఫినాస్ కాలనీ, వనస్థలీపురం, హయత్‌నగర్, రంగారెడ్డి, పిన్-500070, హైదరాబాద్ మరియు **చిరునామా:** మెస్సర్స్ విజయలక్ష్మీ కిరాణా అండ్ జనరల్ స్టోర్స్, నెం. 1-14, హనుమాన్ టెంపుల్ దగ్గర, గుర్రంగూడ, రంగారెడ్డి, హైదరాబాద్, తెలంగాణ, పిన్-501510, **3) శ్రీ మదన్ నర్సింహా, తండ్రి: రామయ్య మదన్,** ఫ్లాట్ నెం. 18/బి, సెల్ఫ్ ఫినాస్ కాలనీ, వనస్థలీపురం, హయత్‌నగర్, రంగారెడ్డి, పిన్-500070, హైదరాబాద్ మరియు **4) శ్రీమతి కదమంచి ప్రియాంక, భర్త: మదన్ రాంచందర్,** ఫ్లాట్ నెం. 18/బి, సెల్ఫ్ ఫినాస్ కాలనీ, వనస్థలీపురం, హయత్‌నగర్, రంగారెడ్డి, పిన్-500070, హైదరాబాద్ వారిని **రుణ ఖాతా నెం. TCFLA0453000012437820** కు సంబంధించి నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ. 66,50,764/- (రూపాయలు అరవై ఆరు లక్షల యాభై వేల ఏడు వందల అరవై నాలుగు మాత్రమే),** వడ్డీ, తదుపరి వడ్డీ, చార్జీలు, ధరలు మొ॥గు॥ వాటితో కలుపుకొని నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.

సదరు రుణగ్రహీతలు బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టము యొక్క సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింది సంతకముదారు క్రింద తెలిపిన ఆస్తిని **30 జులై, 2024**న స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకించి రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **టాటా క్యాపిటల్ లిమిటెడ్** వారి **రుణ ఖాతా నెం. TCFLA0453000012437820** లోని బకాయి మొత్తం **తేది: 24 జులై, 2004** నాటికి **రూ. 64,77,794/- (రూపాయలు అరవై నాలుగు లక్షల డెబ్బై ఏడు వేల ఏడు వందల తొంభై నాలుగు మాత్రమే)** మరియు చెల్లింపు తేది వరకు తదుపరి వడ్డీ, ఛార్జీలు, ధరలు మొ॥గు॥ వాటి క్రింద వర్తించును.

(సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యత కొరకు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)ని గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది).

**ఆస్తి యొక్క షెడ్యూల్:** రంగారెడ్డి జిల్లా, హయత్‌నగర్ మం॥, సాహెబ్‌నగర్ కలాన్ గ్రా॥ వద్ద సర్వే నెంలు: 201/3 మరియు 4లో 202 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 18-బి యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** రోడ్డు, **తూర్పు:** ప్లాట్ నెం. 19, **దక్షిణం:** ప్లాట్ నెం. 18-ఎ మరియు **పడమర:** ప్లాట్ నెం. 17బి.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 01.08.2024
సం/- శ్రీ పి మాధవ్ (అధీకృత అధికారి)
టాటా క్యాపిటల్ లిమిటెడ్



**U GRO CAPITAL LIMITED**
4th Floor, Tower 3, Equinox Business Park, LBS Road, Kurla, Mumbai 400070

**స్థిరాస్తుల అమ్మకము కొరకు అమ్మకపు ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 మరియు 9 నిబంధనలతో చదువబడుతూ స్థిరాస్తి(ల) (సెక్యూర్డ్ ఆస్తి(ల)) అమ్మకము కొరకు 15 రోజుల ఇ-వేలం అమ్మకపు ప్రకటన

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా క్రింద తెలిపిన స్థిరాస్తిని సెక్యూర్డ్ క్రెడిటార్, **U GRO Capital Limited** వారికి తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన వాటిని (సెక్యూర్డ్ క్రెడిటార్‌గా) వారి అధీకృత అధికారి స్వాధీనం చేసుకొని, **U GRO Capital Limited** యొక్క సెక్యూర్డ్ క్రెడిటార్‌కు రావలసిన బకాయి మొత్తము మరియు వసూలు అయ్యే తేదీ వరకు దానిపై తదుపరి వడ్డీ మరియు ఇతర వ్యయములతో దిగువ తెలిపిన రుణగ్రహీత(ల) మరియు హామీదారు(ల) నుండి రాబట్టుకునేందుకు **"ఎక్కడ ఎలా ఉందో, ఏది ఎలా ఉందో మరియు ఏదైతే ఎలా ఉందో అది అలానే"** ప్రాతిపదికన అమ్మబడును. రిజర్వు, ధరావత్తు (ఇఎండి) మరియు ధరావత్తు డిపాజిట్ చేయుటకు ఆఖరి తేదీ కూడా దిగువ తెలుపబడినవి.

| రుణగ్రహీత(లు)/హామీదారు(లు) వివరములు | డిమాండ్ నోటీసు వివరములు | వేలం వివరములు | |
|---|---|---|---|
| 1. ఎస్‌పిఆర్ ఇంజనీరింగ్<br>2. శివప్రసాద్ రెడ్డి కొండ<br>3. సరోజ కొండ<br>రుణ ఖాతా నెం.<br>HCFSIDSEC00001004612 &<br>500001SEC0024269 | డిమాండ్ నోటీసు తేది:<br>13.06.2023<br>తేది: 12.06.2023 నాటికి రావలసిన బకాయి మొత్తం<br>రూ. 1,19,29,549/- | రిజర్వు ధర | రూ. 2,74,10,400/- |
| | | ధరావత్తు | రూ. 24,74,040/- |
| | | ధరావత్తు డిపాజిట్‌కు ఆఖరి తేది: | 17.08.2024 |
| | | వేలం తేది: | 20.08.2024 |
| | | వేలం సమయం: | ఉ. 11.00 గం॥ నుండి మ. 01.00 గం॥ వరకు |
| | | పెంపుదల విలువ: | రూ. 1,00,000/- |

సెక్యూర్డ్ ఆస్తి(ల) వివరణ: రంగారెడ్డి జిల్లా-500072, బాలానగర్ మం॥, జిహెచ్‌ఎంసి కూకట్‌పల్లి సర్కిల్ క్రింద, కూకట్‌పల్లి గ్రా॥, కెపిహెచ్‌బి కాలనీ, ఫేజ్-4 వద్ద సర్వే నెం. 1009లోని ప్లాట్ నెం. 20/10లో నిర్మించబడిన **SP's** శ్రీరామ్ కార్నర్ నందు మొదటి అంతస్తులోని మొత్తం బిల్టప్ ఏరియా 2288 చ॥అ॥లు (కామన్ ఏరియాతో) మరియు 100 చ॥అ॥ల కార్ పార్కింగ్ ఏరియాతో పాటు 46.00 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటా (మొత్తం విస్తీర్ణం 250.00 చ॥గ॥ల నుండి) కలిగిన యావదాస్తి.

అమ్మకము యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు **U GRO Capital Limited**/సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ అనగా **www.ugrocapital.com**లో ఏర్పాటు చేసిన లింక్‌ను రెఫర్ చేయవలెను లేదా దిగువ సంతకముదారును authorised.officer@ugrocapital.com వద్ద సంప్రదించగలరు.

తేది: 01.08.2024, ప్రదేశం: రంగారెడ్డి, సం/- కాశీభొట్ల కుటుంబ రాంప్రసాద్ (అధీకృత అధికారి), U GRO Capital Limited తరపున


## బిసి రిజర్వేషన్ చేసిన తరువాత స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలి

- ఎందుకు కామారెడ్డి డిక్లరేషన్ అమలు చెయ్యరు
- అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ బిసిలకు చేసింది ఏమిటో చెప్పాలి
- బిసిలను మోసం చేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం
- గుంజపడుగు హరిప్రసాద్ : బిసి యునైటెడ్ పోరం రాష్ట్ర నాయకులు



**కరీంనగర్, జులై 31(నినాదం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఇచ్చిన హామీలలో అతి ముఖ్యమైనది కుల గణన మరియు బీసీ 42% రిజర్వేషన్ పెంపు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలను అయోమయంలోకి గురిచేసి గత చరిత్రనే పునరావృత్తం చెయ్యాలని చూస్తున్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చినప్పటి నుండి బీసీలను ఓట్లు వేసే యంత్రాలుగా మాత్రమే కాంగ్రెస్ పార్టీ చూస్తుంది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షుని హోదాలో కామారెడ్డిలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ద్వారా బీసీ డిక్లరేషన్ ప్రకటించారు.అధికారంలోకి వచ్చిన తరువాత కాంగ్రెస్ పార్టీ బీసీలను పూర్తిగా విస్మరించి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి బీసీలను మోసం చేయాలి అనే ప్రయత్నం చేస్తుంది. ఇప్పుడు ఆగమేఘాల మీద కుల గణన చేయకుండా బిసి రిజర్వేషన్ నలభై రెండు శాతం పెంచకుండా ఎన్నికలు నిర్వహించడం ద్వారా బీసీలకు తీవ్రమైన అన్యాయం జరగబోతుంది. కులగణన చేపడతామని అసెంబ్లీలో తీర్మానం చేసి నేటికి దాని ఊసే ఎత్తడం లేదు.మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో కూడ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీల రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు పోతాం తద్వారా బిసి నాయకు లకు పెద్ద ఎత్తున అవకాశం వస్తాయి అని చెప్పి నేడు మాత్రం బిసి లను నట్టెట్ట ముంచే ప్రయత్నం ముఖ్యమంత్రి చేస్తున్నారు.వారి జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ కూడ మా ప్రభుత్వం వస్తే తెలంగాణ లో సంపూర్ణ కుల గణన చేసి కులాల ఆధారంగా రిజర్వేషన్లను కల్పించి వారిని అభివృద్ధి పథంలోకి తీసుకు వస్తాం అని రాహుల్ గాంధీ చెప్పినారు.కానీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ బీసీలను గాలికి వదిలేశారు.ఏం ఆగం వచ్చిందని ఇంత హుటాహుటిన పంచాయతీ ఎన్నికలకు ఈ ప్రభుత్వం పోతుంది బీసీలను మోసం చేయాలని లక్ష్యం తప్ప వారికి ఉన్న ఒత్తిడి ఏంటో స్పష్టం చేయాలి. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు గడుస్తున్నా నేటికీ బీసీలకు ఏఒక్క కార్యక్రమం కూడ చేయలేదు.కులగనడం అటకెక్కిం చింది, రిజర్వేషన్లు మాయం చేసింది, ఎం బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఇస్తామని హామీ ఇచ్చి గాలికి వదిలేసింది. బీసీలకు ఇచ్చిన అనేక హామీలను ఈ ప్రభుత్వం తుంగలో తొక్కుతుంది. ఇప్పటికైనా బీసీ నాయకుల్లారా, బీసీ మేధావులారా, బీసీ విద్యార్థులారా మనం ఐక్య ఉద్యమం చేయవలసిన అవసరం ఉంది. ఈ ప్రభుత్వం చేసే కుట్రలను ఎదిరించి బీసీ సమాజాన్ని ఏకం చేయవలసిన అవసరం ఉంది. స్థానిక సంస్థల రిజర్వేషన్లు తగ్గడానికి కారణమైన జానారెడ్డిని మళ్లీ స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకుడిగా ప్రభుత్వం భాధ్యతలు అప్పగించింది. వారికి భాధ్యతలు ఇవ్వడం అంటే మళ్ళీ బీసీల గొంతు కోయడమే అని అర్థం అవుతుంది.ఈ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ తగ్గడానికి కారణమైందే ఆనాటి పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఉన్న జానా రెడ్డే. దానికి కుట్ర పన్నిందే జాన రెడ్డి మళ్ళీ జానారెడ్డి చేతిలో బీసీలకు సంబంధించిన రిజర్వేషన్ విషయం కానీ కులగణన కానీ వారి చేతిలో పెడితే మళ్లీ బీసీలు మోసపోవడానికి సిద్ధంగా లేరు.ఇప్పటికైనా బీసీ సమజమా మేల్కొని ఈ ప్రభుత్వం పైన ఐక్య పోరాటం చేస్తేనే బీసీలకు రావలసిన రిజర్వేషన్ సాధించుకోగలం. ప్రభుత్వం అతి ఉత్సాహంగా స్థానిక సంస్థల ఎన్నికలకు పోయి బీసీలను మోసం చేయాలని కుట్ర చేస్తే ఈ బీసీ సమాజం చేతిలో ప్రభుత్వం మాడి మసి అయిపోయింది అని బిసి యునైటెడ్ పోరం రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.

## విద్యార్థులే వ్యాధుల నిర్మూలన ప్రచారకర్తలు

**మర్కజీ హైస్కూల్‌లో విద్యార్థులకు డెంగీ మలేరియా వ్యాధుల నిర్మూలనపై అవగాహన**



**వరంగల్ జిల్లా ప్రతినిధి జూలై 31 (నినాదం న్యూస్):** జీడబ్ల్యుఎంసి హన్మకొండ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహణ. విద్యార్థులే వ్యాధుల నిర్మూలన ప్రచారకర్తలని వరంగల్ మహానగర పాలక సంస్థ బయాలజిస్ట్ మాధవరెడ్డి అభిప్రాయపడ్డారు. బుధవారం బల్దియా పరిధి హనుమకొండలోని మర్కజీ హైస్కూల్ లో విద్యార్థిని, విద్యార్థులకు డెంగీ, మలేరియా వ్యాధుల నిర్మూలన అవగాహన కోసం జీ డబ్ల్యూ ఎం సి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి బయాలజిస్ట్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కలిగించాలని, బల్దియా కమీషనర్ ఆదేశాల మేరకు ఇట్టి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, దోమలు, ఈగలు వంటి చిన్న ప్రాణులే మనుషులకు పెద్ద నష్టాన్ని కలుగజేస్తాయని, ప్రస్తుత వర్షాకాలం నేపథ్యంలో అప్రమత్తంగా ఉండా ల్సిన అవసరం ఉందని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడంలో పిల్లలు ప్రధాన పాత్ర పోషిస్తారని వారి ఇండ్లలో అవగాహన కలిగించడం ద్వారా వ్యాధులు రాకుండా అరికట్టవచ్చని, ఇళ్లలో వాడి పాడేసిన కొబ్బరి బొండాలు, పూల కుండిలు, కూలర్లు, టైర్ల లలో నీరు నిల్వ ఉండడం వల్ల దోమ లార్వాలను అభివృద్ధి చెందుతాయని, ప్రతి రెండు రోజులకు ఒకసారి నిల్వ ఉన్న నీటిని తొలగించాలని, ఈగల ద్వారా టైఫాయిడ్, నీళ్ళ విరేచనాలు, జిగట విరేచనాలు, వంటి వ్యాధులు వ్యాప్తి చెందుతాయని, అందువల్ల వ్యక్తిగత పరిశుభ్రత అవసరమని, ప్రస్తుత సమయంలో కుక్కలు తీవ్ర ఉద్రేక స్థితిలో ఉంటాయని వాటిని తదేకంగా చూడటం నిద్రిస్తున్న కుక్కలపై రాళ్లు విసరడం చేయకూడదని ఒకవేళ కుక్క కరిస్తే అట్టి ప్రాంతంలో సబ్బు నీటితో కడగడం వల్ల 80-90 % రాబిస్ వైరస్ ను నిరోధించవచ్చని కోతులకు సంబందించిన సమాచారం అందజేస్తే కార్పొరేషన్ ద్వారా పట్టుకొని అటవీ ప్రాంతాలకు తరలిస్తారని బయాలజిస్ట్ తెలిపారు.మెటర్నిటీ వైద్యురాలు డాక్టర్ గీత డెంగీ సంబంధిత లక్షణాలు ఉంటే తెలియజేస్తే సకాలంలో వైద్యం అందించడం ద్వారా ప్రాణాలు కాపాడ వచ్చునని తెలిపారు.అనంతరం డెంగీ, మలేరియా, నిర్మూలించాలని కోరుతూ బ్యానర్ లు, ప్లకార్డులు ప్రదర్శిస్తూ విద్యార్థిని, విద్యార్థులు, మలేరియా, శానిటేషన్ సిబ్బంది, అధికారులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో హనుమకొండ జిల్లా మాస్ మీడియా అధికారి అశోక్ రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ అనిల్, హెల్త్ ఇన్స్పెక్టర్ బలభద్ర రవి, ప్రధానోపాధ్యాయులు జీవి రామారావు, ఏ ఎన్ ఓ డాక్టర్ వాసు, హెల్త్ అసిస్టెంట్ చీకటి ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు అన్యాయం చేస్తే ప్రత్యేక పార్టీ తప్పదు

- కులగనన చేయకుండా స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే బీసీల తడాఖాను కాంగ్రెస్ ప్రభుత్వానికి రుచి చూపిస్తాం
- సమగ్ర కులగణన సాధన ముగింపు బహిరంగ సభలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరిక

**కరీంనగర్, జులై 31(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన జనాభాలో అత్యధిక శాతం ఉన్న బీసీలకు అన్యాయమే తలపెడుతున్నాయని, ఎన్నికలకు ముందు ఒక మాట ఎన్నికల తర్వాత అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంకొక మాట మాట్లాడుతూ బీసీలను తరతరాలుగా మోసం చేస్తూనే ఉన్నాయని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు, బీసీలపై ఇలాగే మోసం చేస్తూ, వివక్షత చూయిస్తూ, అనిచివేస్తే బీసీలందరిని ఏకతాటిపైకి తీసుకొచ్చి రాష్ట్రంలో బీసీల కోసం ఒక రాజకీయ వేదికను తీసుకొస్తామని ఆయన వెల్లందించారు.బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీ నుండి "సమగ్ర కులగనన సాధన యాత్ర" పేరుతో కామారెడ్డి నుండి కరీంనగర్ వరకు సమగ్ర కుల గణన సాధన యాత్ర చేపట్టారు, పది జిల్లాలు, 17 రోజులపాటు కొనసాగిన యాత్ర ఈరోజు కరీంనగర్ జిల్లాకు చేరుకుంది. స్థానిక తెలంగాణ చౌక్ వద్ద సమగ్ర కుల గణన సాధన యాత్రకు వందలాదిమంది బీసీ శ్రేణులు డప్పు చెప్పులు, డోలు వాయిద్యాలు, బోనాల తో స్వాగతం పలికారు తెలంగాణ చౌక్ నుండి ర్యాలీగా బయలుదేరి రెవిన్యూ గార్డెన్ వరకు చేరుకొని కులగనన సాధన యాత్ర ముగింపు సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ,తాము అధికారంలోకి వస్తే ఆరు నెలల్లోనే సమగ్ర గులగనను చేపట్టి స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో ప్రకటించిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఆరు నెలల గడిచిన సమగ్ర కులగనునకు ఇంతవరకు చర్యలు తీసుకోకపోవడం బీసీలను మోసం చేయడమే అన్నారు, సమగ్ర కులగనన చేసి బీసీ రిజర్వేషన్లను పెంచిన తర్వాతే గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.అగ్రకులాలకు సీఎం పీటమిచ్చి, దళితులకు ఉపముఖ్యమంత్రి పదవి ఇచ్చి, బీసీలను విస్మరించడమేమిటని, సామాజిక న్యాయం అంటే ఇదేనా అని ఆయన ఫైర్ అయ్యారు. పిసిసి అధ్యక్షుడిగా బీసీలకు అవకాశం ఇవ్వకపోతే కాంగ్రెస్ పార్టీకి బీసీలు దూరంగావలసి ఉంటుందని ఆయన హెచ్చరించారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవిలు మాట్లాడుతూ, బీసీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రభుత్వాలు విస్మరించడం మంచిది కాదని, బీసీలను నిర్లక్ష్యం చేస్తే అంతిమంగా తిరుగుబాటు మొదలవుతుందని ఆయన అన్నారు. అనంతరం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుని కరీంనగర్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం భారీ గజమాలతో సత్కరించారు. మీసాల గణేష్ బృందం కళాకారుల ఆటపాటలతో సభ హోరెత్తింది ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, కుదారపు గణేశ్ చారి, రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ, బాలగోని బాల్రాజ్ గౌడ్, శేఖర్ సగర రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్, విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు టి.విక్రమ్ గౌడ్, జాతీయ యువజన సంఘం అధ్యక్షుడు శ్యామ్ కనకాల, రాష్ట్ర మహిళా సంఘం అధ్యక్షురాలు మనిమంజరి, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎన్నం ప్రకాష్,జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్, విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నారోజూ రాకేష్ చారి, యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు సంజీవ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గీకురు రవీందర్,వరాల జ్యోతి, జిఎస్ ఆనంద్, మాచర్ల అంజయ్య, రంగు సంపత్, గంగిపెల్లి అరుణ, గాజుల నాగరాజు, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.



## సామాజిక అంశాలపై జిల్లా పోలీస్ కళాబృందం ద్వారా అవగాహన!



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జులై 31(నినాదం న్యూస్)** జిల్లా ఎస్పీ శ్రీ డివి శ్రీనివాస్ రావ్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ రావు గారి పర్యవేక్షణలో రెబ్బెన పోలీస్ స్టేషన్ పరిధిలోని గంగపూర్ గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పోలీస్ కళాబృందం వారు నూతన చట్టాలు,రోడ్డు ప్రమాదాలు మరియు ట్రాఫిక్ నియమాలు, సైబర్ మోసాలు, షి టీమ్స్,గంజాయి నివారణ పై అవగాహన, సీసీ కెమెరాల యొక్క ఆవశ్యకత గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమం భాగంగా ఎస్. ఐ చంద్రశేఖర్ గారు మాట్లాడుతూ ఈ మధ్యకాలం లో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, ఎవరైనా మోసపోయినట్లైతే 1930 నంబర్ కి పిర్యాదు చేయాలని,పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. దీని వల్ల గ్రామంలో ఏ సంఘటన జరిగిన వెంటనే తెలుస్తోంది అని తెలిపారు, సిసి కెమెరాలు ఏర్పాటు సహకరించాలని , తల్లి తండ్రులు పిల్లలకి ఉన్నత చదువులు చదివించాలని అన్నారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని,ప్రభుత్వం ,పోలీస్ తరపున అన్ని విధాల సహాయహకారులు ఉంటాయని అన్నారు. వాహన దారులు తాగి డ్రైవింగ్ చేయవద్దని, లైసెన్స్ లేకుండ వాహనాలు నడపవద్దని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు. గ్రామాల్లో అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. మంత్రాలు అంటూ ముడనమ్మకాలు నమ్మవద్దని, గ్రామాల్లో ఏ సమ్యస వున్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలుపాలన్నారు,లేదా 100 నెంబర్ కు ఫోన్ చేస్తే నిమిషాల్లో పోలీసులు తమ వద్దకు వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ చంద్రశేఖర్ , పోలీసు సిబ్బంది, పోలీస్ కళా బృందం సభ్యులు రాంచందర్,రోహిత్, వెంకటేష్, చంద్రశేఖర్,రజిత, సంఘవి ,మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

# ప్రకృతి విధ్వంసానికి సాక్షి కేరళ !

ప్రకృతి విధ్వంసానికి పరాకాష్టగా కేరళ విలయాన్ని చూడాలి. అక్కడి కొండలు, గుట్టలను, భారీ వృక్షాలను నరుతూ పోతున్నారు. పెరుగుతున్న జనాభా కారణంగా కేరళ కూడా ఇలాంటి విధ్వంసానికి సాక్షిగా నిలిచింది. అందుకే అదే విషాదం.. దేవ భూమిగా పేరున్న అందాల కేరళలో విధ్వంసం జరిగింది. విలయం సృష్టించింది. ఇప్పటికే 13 మందికి పైగా మృత్యువాత పడ్డారు. ఓ గ్రామం నేలమట్టం అయ్యింది. నిజంగా ఇదో హెచ్చరికగా చూడాలి. దేశం యావత్తూ దీనినుంచి గుణపాఠ చేర్చుకోవాలి. ఇలాంటి విధ్వంసాలకు కారణాలు తెలుసుకోవాలి. ప్రకృతిని దెబ్బతీస్తే దాని దెబ్బ ఎలా ఉంటుందో గమనించాలి. ఏటా వచ్చే రుతుపవనాలు కేవలం వర్షాలను మాత్రమే కురిపించి ఆగిపోవడం లేదు. విధ్వంసాన్ని సృష్టిస్తున్నాయి. 2015 నుంచి 2022 మధ్య కాలంలో దేశ వ్యాప్తంగా కొండచరియలు విరిగిపడ్డ ఘటనలు 3 వేల 782 జరిగితే అందులో కేరళలోనే అత్యధికంగా జరిగాయన్నది పార్లమెంట్ సాక్షిగా 2022లో కేంద్ర మంత్రి జితేందర్ సింగ్ వెల్లడిరచిన వాస్తవం. తాజాగా మరోసారి వయనాడ్‌లో జిల్లాలో వర్షాలు, వరదలు సృష్టించిన బీభత్సం తో కేరళ తీవ్రంగా తల్లడిల్లిపోతోంది. అందాల టీ తోటలకు, పచ్చని ప్రకృతికి పేరున్న వయనాడ్ ఇప్పుడు వరదల ధాటికి భయానకంగా మారింది. ముఖ్యంగా వయనాడ్ జిల్లాలోని మెప్పాడి, చురామల, మందక్కాయి, అట్టమల, నులుప్పుజ పరిసర ప్రాంతాల్లో విరిగిపడ్డ కొండచరియలు వందలాది కుటుంబా లలో విషాదం నింపాయి. మృతుల సంఖ్య పెరుగుతూనే వస్తోంది. భారీ వర్షాలు కూడా కురుస్తూ ఉండటం స్థానిక నదులు ఉప్పొంగుతున్నాయి. నీటిలో కొట్టుకొస్తున్న మృత దేహాల్లో తమ వారున్నారేమో అన్న భయం, ఆందోళన స్థానికుల్లో స్పష్టంగా కనిపిస్తోంది. ఏటా జరుగుతున్న ఈ విధ్వంసానికి ఇప్పటికే కొన్ని కళ్లు అలవాటుప డిపోయినా? తమ కళ్ల ముందే తమ రక్తసంబంధీకులు, స్నేహితులు అన్యాయంగా ప్రాణాలు కోల్పోతుంటే వారి దుఃఖాన్ని ఆపడం ఎవ్వరి తరం కావడం లేదు. నిజానికి ఈ పరిస్థితి కేరళకు కొత్తేం కాదు. జులై, ఆగస్టు నెలలు వస్తే చాలు కేరళలో భారీ వర్షాలు, వరదలు, కొండచరియలు విరిగి పడటం కొన్నేళ్లుగా సర్వ సాధారణంగా మారుతూ వస్తోంది. కేరళకు పశ్చిమాన విస్తారమైన సముద్రతీరం ఉంటే? తూర్పున పర్వత ప్రాంతాలు ఎక్కువగా ఉంటాయి. దీంతో ప్రతి జులై నెలాఖరు, ఆగస్టు నెలల్లో విస్తారమైన వర్షాలు కురుస్తాయి. ఫలితంగా కొండల్లో ఉన్న సెలయేళ్లు, నదులు ఉధృతంగా ప్రవహిస్తూ కొన్ని సార్లు ఈ ప్రమాదాలకు కారణం అవుతున్నాయి. 2018లో వచ్చిన వరదలు కేరళలో విధ్వంసం సృష్టించాయి. సుమారు 600 మంది ప్రాణాలు కోల్పోగా ఏకంగా 31 వేల కోట్ల రూపాయలన ఆస్తి నష్టం సంభవించింది. ఈ ప్రకృతి విపత్తు 2015`2019 మధ్య కాలంలో ప్రపంచ వ్యాప్తంగా వాతావరణ మార్పుల కారణంగా సంభవించిన అత్యంత ఘోర విపత్తులలో ఒకటిగా ప్రపంచ వాతావరణ సంస్థ పేర్కొంది. 2019లోనూ సంభవించిన వరదల కారణంగా 121 మంది ప్రాణాలు కోల్పోగా సుమారు 2 లక్షల మంది బాధితులుగా మిగిలారు. అలాగే అదే ఏడాది కొండచరియలు విరిగిపడ్డ ఘటనల్లో 100 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. సుమారు 22 వేల మంది నిరాశ్రయులయ్యారు. 2020 ఆగస్టులో ఇడుక్కి, వయనాడ్, మలప్పురం, కొట్టాయం ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలు, విరిగిపడ్డ కొండచరియలు కారణంగా 66మంది ప్రాణాలు కోల్పోయారు. 2021లో 42 మంది, 2022లో 32 మంది ప్రాణాలు పోగొట్టుకున్నారు. తాజాగా వయనాడ్ జిల్లాలో జరిగిన ఘటనలో ప్రాణ, ఆస్తి నష్టం ఇంకా పూర్తి స్థాయిలో వెల్లడి కావాల్సి ఉంది.2024 జనవరిలో కేరళ యూనివర్శిటీ ఆఫ్ ఫిషరీస్ అండ్ ఓషన్ సైన్సెస్ .. మిచిగాన్ టెక్నాలాజికల్ యూనివర్శిటీ, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ట్రాపికల్ మెటియరాలజీలు సంయుక్తంగా చేసిన పరిశోధనలో కేరళకు సంబంధించి ప్రమాద ఘంటికలు మోగించే వాస్తవాలు వెల్లడయ్యాయి. రాష్ట్రం మొత్తం మీద 13 శాతం భూభాగంలో ల్యాండ్ స్లైడ్స్ విరుచుకుపడే ప్రమాదం ఉందని తేలింది. ప్రధానంగా ఇడుక్కి, పాలక్కడ్, మలప్పురం, పత్తణంతిట్ట, వయనాడ్ ప్రాంతాలు అత్యంత ప్రమాదకరమైన జోన్‌లో ఉన్నాయని ఆ పరిశోధన వెల్లడిరచింది. ఏఐ సాంకేతిక పరిజ్ఞానం సాయంతో రాష్ట్రంలో కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్నప్రాంతాల మ్యాప్‌ను కేరళ యూనివర్శిటీ ఆఫ్ ఫిషరీస్ సిద్ధం చేసింది. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా పరిశోధన ప్రకారం కేరళలో 43 శాతం భూభాగం భూపాతానికి గురయ్యే ప్రమాదం ఉందని తేలింది. ఇడుక్కిలో 74 శాతం, వయనాడ్‌లో 51 శాతం భూభాగం ముఖ్యంగా పర్వత ప్రాంతాల్లో ఈ ప్రమాదం మరింత ఎక్కువగా ఉందని ఆ సంస్థ వెల్లడిరచింది. 2019లో కొండచరియలు విరిగిపడ్డ ఘటనలో కేరళ వ్యాప్తంగా 80 సంభవించాయి. 2018లో ఏకంగా 341 ఘటనలు జరిగాయి. వాటిల్లో కేవలం ఇరుక్కి జిల్లాలోనే 143 ఘటనలు జరిగాయి. 2015 నుంచి 2022 మధ్య కాలంలో మొత్తంగా 3782 ఘటనలు సంభవించగా అందులో కేవలం దక్షిణాదిలోనే 2239 ప్రమాదాలు జరిగాయి. మిగిలిన ప్రాంతాల్లో చూస్తే అత్యధికంగా పశ్చిమ బెంగాల్లో అత్యధికంగా 376 ఘటనలు జరిగాయి. 2018 నుంచి 2021 మధ్య కాలంలో కేవలం ఒక్క కేరళ రాష్ట్రంలోనే సుమారు600 మంది ప్రాణాలు కోల్పోగా, వేలాది మంది నిరాశ్రయు లయ్యారు. కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. వర్షాలు పడటం నదులు పొంగడం మాకు అలవాటే. కానీ మంగళవారం వేకువ జామున విపరీతమైన నీటి ప్రవాహ శబ్దాలు వినిపిస్తున్నాయి. ఎప్పుడూ వినని శబ్దాలు. కేరళలో కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు వయనాడ్ అల్లాడిపోయింది. దీనికి తోడు కొండచరియలు విరిగిపడటంతో వందల మంది కొట్టుకుపోయారు. శిథిలాలు తవ్వి తీస్తున్న కొద్దీ శవాలు వెలుగుచూస్తూనే ఉన్నాయి.

# ప్రభుత్వానికి సినీ పరిశ్రమ సహకరించడం లేదా?

**గద్దర్ అవార్డులపై ఎందుకీ ఆలస్య స్పందన**

**గద్దర్ పేరు పెట్టడం ఇష్టం లేకనేనా?**

**సర్వత్రా ఇప్పుడు ఇదే చర్చ**

హైదరాబాద్:

సినీపరిశ్రమ తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పెద్దగా పట్టించుకో వడం లేదా అన్న అనుమానాలు వస్తున్నాయి. నంది అవార్డుల స్థానంలో గద్దర్ అవార్డులను ప్రకటించినా పెద్దగ ఆస్పందన రాలేదు. మరోమారు దీనిపై ప్రశ్నించడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఈ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి నేరుగానే చెప్పాను. నంది అవార్డులకు బదులుగా గద్దర్ అవార్డులు ఇస్తామని చెప్పినా పట్టించుకోవడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. సినీ పరిశ్రమ వైపు నుంచి ఎలాంటి ముందడుగు పడలేదని.. కనీసం సంప్రదించలేదని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే చిరంజీవి స్పందించి ప్రొడ్యూసర్స్ కౌన్సిల్, ఫిలిం చాంబర్ ను అప్రమత్తం చేశారు. నేడో రేపో ఇండస్టీ బృందం ప్రభుత్వ పెద్దల్ని కలవొచ్చు. కానీ అసలు సమస్య అది కాదని.. రేవంత్ సినీ ఇండస్టీ నుంచి మరింత సహకారం కోరుకుంటున్నారన్న వాదన వినిపిస్తోంది. సిఎంను కలసి మాట్లఅఆడుతామన నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ కూడా తెలిపారు. రేవంత్ రెడ్డి సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత కొంత మంది సినీ ప్రముఖులు కలిశారు. అవన్నీ వ్యక్తిగత భేటీలు. ఇండస్టీ తరపున ఎవరూ ప్రత్యేకంగా ప్రతినిధి బృందంగా కలవలేదు. సహకారం కోరలేదు. గత ప్రభుత్వంతో ఇండస్టీ పెద్దలు ఎంతో సఖ్యతగా ఉండేవారు. అయిన దానికి కాని దానికి సపోర్టుగా సోషల్ మీడియాలో ప్రచారం చేసేవారు. ఉదాహరణకు.. మొక్కలు నాటే కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వం పిలుపునిస్తే.. సినీ ప్రముఖులంతా మొక్కలు నాటి వాటిని సోషల్ మీడియాలో పెట్టేవారు. గొప్ప కార్యక్రమం చేపట్టారని అభినందించేవారు. కానీ ఇప్పుడు ప్రభుత్వం పిలుపునిచ్చినా స్పందన కానరావడం లేదు. కొద్ది రోజుల క్రితం.. సినిమా ప్రారంభానికి ముందో తర్వాతో.. డ్రగ్స్ కు వ్యతిరేకంగా సందేశం ఉండాలని రేవంత్ ప్రకటించారు . దీనిపై ఒకరిద్దరు తప్ప పెద్దగా ఎవరూ స్పందించలేదు. సిద్దార్థ్ ఇంకా వ్యతిరేకంగా స్పందించారు. తమకు ఉన్న బాధ్యత గురించి ఆయన చెప్పాలా అన్నట్లుగా మాట్లాడారు. తర్వాత క్షమాపణలు చెప్పారు కానీ..అప్పటికే నెగెటివ్ గా వెళ్లిపోయింది. ఇండస్టీ మొత్తం ఈ అంశంపై ఓ తీర్మానం చేసి.. సీఎం నిర్ణయం ద్వారా... సమాజంలో తమ వంతు పాత్ర పోషిస్తామని సమైక్యంగా చెప్పలేకపోయారు. ఇది కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అసహనానికి గురి చేసి ఉంటుందని అంటున్నారు. సినిమా ఇండస్ట్రీకి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరిస్తోంది. భారీ సినిమాలు వస్తే ఎక్స్ ట్రా షోలు, టిక్కెట్ రేట్ల పెంపకం వంటి విషయాల్లో వారు అడినట్లుగానే ఉత్తర్వులు ఇస్తున్నారు. కనీసం తిప్పించుకోవడం లేదు కూడా. ఈ మాత్రం సహకారం అందే ప్రభుత్వం పట్ల ఇండస్టీ నిర్లక్ష్యంగా ఉందన్న అభిప్రాయం వినిపిస్తోంది. నంది అవార్డుల స్థానంలో గద్దర్ అవార్డులు ఇస్తామన్నారు. ఈ అవార్డులపై ఇండస్ట్రీ ఆసక్తి చూపించలేదు. బహుశా పేరు కారణం కావొచ్చన్న వాదన ఉంది. కానీ గద్దర్ అవార్డులు అనేది గొప్పగా లేవని.. ఓ అవార్డుకు ఆ పేరు పెట్టి మిగతా మొత్తానికి నంది లేదా.. మరో ఉన్నతమైన పేరు పెట్టాలన్న ఆలోచనను యినా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సి ఉందన్న అభిప్రాయం ఉంది. అయితే అదే విషయం చర్చించవచ్చు. కానీ అలాంటిదేమీ లేదు. తెలంగాణ ఏర్పాటు తర్వాత సినీ ఇండస్టీ .. ఏపీ ప్రభుత్వంలోనే ఎక్కువ సఖ్యతగా ఉంది. ఈ అంశంపై బీఆర్ఎస్ పార్టీ పెద్దలు అసంతృప్తి వ్యక్తం చేశారు. సినిమా వాళ్లు ఇప్పటికీ ఏపీ ప్రభుత్వానికే రిపోర్టు చేస్తున్నారని మండిపడ్డారు. ఆ తర్వాత కొన్ని ఘటనలు జరిగాయి. డ్రగ్స్ కేసులు.. కొన్ని చెరువుల ఆక్రమణలు.. రోడ్ల వెడల్పు వంటి అభివృద్ధి పనులు ఇలా వరుస పెట్టి జరగడంతో సీన్ మారిపోయింది. అంతా బీఆర్ఎస్ పెద్దలకు దగ్గరయ్యారు. అప్పట్నుంచి బీఆర్ఎస్ కు సపోర్టుగా ఉంటూనే వచ్చారు. ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్ సహకరిస్తున్నా.. అంతగా సహకారం చూపించడం లేదు. కానీ రేవంత్ కూడా గతంలో ప్రభుత్వంపై చూపించినంత ప్రేమ తన ప్రభుతవంపై చూపించాలని కోరుకుంటున్నారన్న వాదన వినిపిస్తోంది.

# ద్రవ్యవినిమయ బిల్లుపై పక్కదారి పట్టిన చర్చ

**వ్యక్తిగత విమర్శలు..**

**దూషణలకే పరిమితమైన నేతలు**

**గత ప్రభుత్వం గొప్పలు చెప్పుకునే ప్రయత్నం చేసిన కెటిఆర్**

**కెటిఆర్ వ్యాఖ్యలను తిప్పికొట్టిన సిఎం రేవంత్, మంత్రులు**

హైదరాబాద్:

తెలంగాణ అసెంబ్లీ బడెÊరaట్ సమావేశాలు ఏడో రోజూ బుధవారం వాడీవేడీగా సాగాయి. పరస్పర విమర్వలు, ఆరోపణలు,దూషణలతో అసలు సమస్యలు పక్కకు పోయాయి. బుధవారం ద్రవ్య వినిమయ బిల్లును డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టగా.. దానిపై సమగ్రంగా సాగాల్సిన చర్చ పరస్పర విమర్శలకు దారితీసింది. అసలు చర్చ కాస్త పక్కదారి పట్టింది. కాసేపు మంత్రులు వర్సెస్ కేటీఆర్‌గా పరిస్థితులు నడవగా.. మరికొద్దిసేపు సీఎం రేవంత్ రెడ్డి`కేటీఆర్‌ల మధ్య పెద్ద మాటల యుద్ధం నడిచింది. ఈ క్రమంలో ఒకింత ఆగ్రహానికి లోనైన ముఖ్యమంత్రి.. కేటీఆర్ రెచ్చగొట్టే ప్రయత్నం చేయకండి అని హెచ్చరించారు! చర్చను ప్రారంభించిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే కెటిఆర్..గతంలో కెసిఆర్ ప్రభుత్వం చేసిన పనులపై ఫోకస్ చేస్తూ..కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను అమలు చేయలేకపోయిందని విమర్వలకు దిగారు. ఈ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం అయ్యిందని ఆరోపణలు చేశారు. ఫార్మా సిటీ భూములు వెనక్కి ఇస్తామని హామీ ఇచ్చారు.. చేయండి. మూసీని లండన్ చేస్తాం అంటున్నారు.. చేయండి. మూసీ సుందరీకరణను స్వాగతిస్తున్నాము. రూ.16వేల కోట్లతో మేము ప్రతిపాదనలు సిద్దం చేశాం. కానీ ఇప్పుడు లక్షన్నర కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు వార్తలు వచ్చాయి. ఎందుకు ప్రతిపాదన పెరిగిందో డీపీఆర్ సబ్మిట్ చేయాలి..?' అని అసెంబ్లీ వేదికగా కేటీఆర్ డిమాండ్ చేశారు. మాజీ మంత్రి మాట్లాడిన ప్రతి విషయంపైనా సీఎం రేవంత్ రెడ్డి స్పందిస్తూ గట్టిగా తన వాదనలు వినిపించారు. కేటీఆర్ రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. మోసం అనే ప్రణాళికలు అమలు చేస్తున్నారు. పదేళ్లు ఏలిన మీరు పది నెలలు నిండని ప్రభుత్వంపై నిందలు వేస్తున్నారు. బతుకమ్మ చీరల పథకాన్ని ప్రారంభించిన ఏడాది సిరిసిల్లలో నేతన్నలు ఆ చీరలు నేశారా?. మీ బినామీలకు కాంట్రాక్టు ఇచ్చి సూరత్ నుంచి తూకంలో తెచ్చారా?. కమిషన్లు కొట్టి పేదలను మోసం చేశారా.. లేదా?. ఎంఎంటీస్‌ను ఎయిర్ పోర్ట్‌లోనికి ఎందుకు అనుమతి ఇవ్వలేదు..? దీని వెనుక ఉన్న కుట్ర ఏంటి?. ముచ్చర్ల భూ సేకరణపై వారే ఊహించుకుంటున్నారు. హుస్సేన్ సాగర్ నీళ్లను కొబ్బరి నీళ్లలా మారుస్తానని మీలా నేనెప్పుడూ అబద్దాలు చెప్పలేదు' అని రేవంత్ రెడ్డి ప్రశ్నలు సంధించారు. అంతకుముందు కేటీఆర్ వర్సెస్ మంత్రుల మధ్య మాటల యుద్ధం సాగింది. ద్రవ్య వినిమయ బిల్లుపై అసెంబ్లీలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.. బడ్జెట్‌లో కోతలు, ఎగవేతలతో మసిబూసి మారేడుకాయ చేశారు. రైతు భరోసాకు బడ్జెట్ ఏదని ప్రశ్నించారు. పెన్షన్ డబుల్ చేసే కేటాయింపులు ఎక్కడని ప్రశ్నించారు. కాంగ్రెస్ తీరు ఎన్నికల ముందు రజినీకాంత్, తర్వాత గజినీకాంత్‌లా ఉందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. తెలంగాణ పోరాటాల గడ్డ.. మభ్యపెడితే ఊరుకోదని కేటీఆర్ అన్నారు. చార్జిషీట్లు, రికవరీలు కాంగ్రెస్ ప్రభుత్వంపై వేయాలన్నారు. ఈ క్రమంలోనే సీఎం రేవంత్ రెడ్డి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కకు కేటీఆర్ సవాల్ ఒకటి విసిరారు. అశోక్ నగర్, చిక్కడపల్లి లైబ్రరీకి వెళదామని.. ఒక్క కొత్త ఉద్యోగం ఇచ్చినట్లు యువకులు చెబితే అక్కడే రాజీనామా చేయడమే కాదు.. రాజకీయ సన్యాసం చేస్తానంటానని కేటీఆర్ ఛాలెంజ్ చేశారు. పైగా రేవంత్, భట్టికి లక్షమందితో పౌర సన్మానం కూడా చేస్తామని తెలిపారు. ఈ క్రమంలోనే మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఇచ్చిన హామీలు ఒక్కొకటి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు.

మేము చేయకపోతే ప్రజలే మాకు బుద్ది చెబుతారన్నారు. కొంచెం ఓపికగా ఉండాలని తెలిపారు. దీనికి తిరిగి కేటీఆర్ కౌంటర్ ఇచ్చారు. ఓపికగా ఉండాల్సింది మంత్రులు అని.. తాము కాదని కేటీఆర్ పేర్కొన్నారు. వంద రోజులలో ఇచ్చిన హామీలు అమలు చేస్తామని ఎవరు చెప్పమన్నారని ప్రశ్నించారు. పోస్టులు పెంచమంటే పోలీసులతో దౌర్జన్యం చేస్తున్నారని పేర్కొన్నారు. సన్నాసులు గ్రూప్ 2 వాయిదా వేయమంటున్నారని సీఎం రేవంత్ అవమానిస్తున్నారని కేటీఆర్ తెలిపారు. జీవో 46సవరించి ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. ఇక కేటీఆర్ వ్యాఖ్యలకు శ్రీధర్ బాబు కౌంటర్ ఇచ్చారు. కేటీఆర్ సత్యదూరంగా మాట్లాడుతున్నారని.. బీఆర్ఎస్ కూడా మాకు పోటీగా హామీలు ఇచ్చిందన్నారు. కానీ ప్రజలు మిమ్మల్ని నమ్మలేదన్నారు. కాంగ్రెస్ తోనే మార్పు సాధ్యం అని ప్రజలు నమ్మారన్నారు. మమ్మల్ని గెలిపించారని.. మిమ్మల్ని ప్రతిపక్షంలో కూర్చోబెట్టారన్నారు. దళితుడిని సీఎం చేస్తామని చెప్పి ఆ హామీని తుంగలో తొక్కారన్నారు. వారికి సామాజిక న్యాయం గురించి మాట్లాడే హక్కు ఉందా? అని శ్రీధర్ బాబు ప్రశ్నించారు. మొదటి బడ్జెట్‌కే ఇంత భయపడితే.. మరో నాలుగు బడ్జెట్‌లు ప్రవేశ పెడితే ఎంత భయపడతారని శ్రీధర్ బాబు ప్రశ్నించారు.


# రాజకీయ చర్చలతో దద్దరిల్లిన అసెంబ్లీ

హైదరాబాద్:

తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో మాటల యుద్ధంతో ద్దరిల్లింది. ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చలో రాజకీయాలుఎ చోటు చేసుకున్నాయి. మొదట.. మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ వర్సెస్ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులుగా సుమారు గంటకుపైగానే సభ నడవగా ఆ తర్వాత ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రస్తావన వచ్చింది. సభలో పార్టీ మార్పులపై వాడి వేడిగా చర్చ నడుస్తుండగా పెద్ద రచ్చే అయ్యింది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం ఇద్దరూ కౌంటర్ల వర్షం కురిపించారు.మంత్రి సీతక్క భారాసపై ఘాటు విమర్శలు చేశారు. కాంగ్రెస్‌లోకి వచ్చిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని భారాస నేతలు గవర్నర్‌కు ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు. ఆ ఫిర్యాదు పత్రాన్ని కాంగ్రెస్‌లో గెలిచి భారాసలోకి వచ్చిన సబితా ఇంద్రారెడ్డితో ఇప్పించారని ఎద్దేవా చేశారు. భారాస వాళ్లు రాజీనామా చేయించి ఎమ్మెల్యేలను చేర్చుకున్నారా అని ప్రశ్నించారు. ఈక్రమంలో సబితా ఇంద్రారెడ్డి స్పందించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు తనను టార్గెట్ చేస్తున్నారని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డిని.. ఓ అక్కగా కాంగ్రెస్‌లోకి సంతోషంగా ఆహ్వానించినట్లు గుర్తుచేశారు. రేవంత్‌రెడ్డికి నాపై ఎందుకు కక్ష?. ఆరోజు పార్టీలోకి వచ్చినప్పుడు కాంగ్రెస్ ఆశాకిరణం అవుతావని చెప్పాను. సీఎం అవుతావని కూడా చెప్పాను. మనస్ఫూర్తిగా ఆశీర్వదించాను అని తెలిపారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. సబితక్క నన్ను పార్టీలోకి ఆహ్వానించిన మాట వాస్తవం. వ్యక్తిగతంగా జరిగిన సంభాషణ సభలో చెప్పారు. సబిత సభలో ప్రస్తావించారు కాబట్టే.. అప్పుడు జరిగిన పరిణామాలు సభలో చెప్పాలి. 2019లో మల్కాజిగిరిలో పోటీ చేయాలని కాంగ్రెస్ పార్టీ కోరింది. మల్కాజిగిరి నుంచి పోటీ చేస్తే అండగా ఉంటానని సబితక్క మాట ఇచ్చారు. కాంగ్రెస్ నన్ను అభ్యర్థిగా ప్రకటించిన వెంటనే ఆమె భారాసలో చేరారు. అధికారం కోసం కాంగ్రెస్‌ను వదిలి భారాసలో చేరి మంత్రి పదవి తీసుకున్నారు. తమ్ముడిగా నన్ను మోసం చేశారు కాబట్టే ఆమెను నమ్మవద్దని కేటీఆర్‌కు చెప్పా. మల్కాజిగిరి నుంచి పోటీ చేస్తే గెలిపించే బాధ్యత నాదే అని సబితా ఇంద్రారెడ్డి చెప్పారు. నేను చెప్పింది నిజమో.. కాదో.. సబితక్క గుండె మీద చేయి వేసుకుని చెప్పాలని రేవంత్ చెప్పారు. ఈ క్రమంలో కేటీఆర్ వెనకాల ఉన్న అక్కల మాట వినొద్దని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అభ్యంతరం తెలిపారు. వెల్ లోకి దూసుకొచ్చి ఆందోళన చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకుంటే సబిత బీఆర్ఎస్‌లోకి వెళ్ళారు. కాంగ్రెస్ నన్ను సీఎల్పీ లీడర్ చేస్తే నా వెనక ఉండాల్సింది పోయి పదవి కోసం సబిత పార్టీ మారారు. ఓ దళితుడికి ప్రతిపక్ష నేత హోదా లేకుండా చేసేందుకు సబిత పార్టీ పదవి వెళ్లారు. పార్టీలు మారి, ప్రజాస్వామ్యాన్ని కూని చేసింది గాక ఇప్పుడు ఏదో మాట్లాడుతున్నారు. అసలు సబిత ఎందుకు బాధపడుతున్నారో అర్థం కావడం లేదు' అని భట్టీ ప్రశ్నలు, అంతకుమించి విమర్శల వర్షం కురిపించారు. ఈ క్రమంలోనే స్పీకర్ ఒకింత ఆగ్రహానికి లోనయ్యారు. 'కేటీఆర్ గారు రెచ్చగొట్టడమే మన పనా..?' అంటూ కోపంగా స్పీకర్ మాట్లాడారు. చర్చ పక్కదోవ పట్టడంతో స్పీకర్ సభను వాయిదా వేశారు.

# మాసశివరాత్రి ఎంతో పవిత్రమైనది

(ఆధ్యాత్మిక చింతన )



ప్రతి మాసంలో పవిత్రమైన కృష్ణ పక్షంలోని చతుర్దశి రోజున మాస శివరాత్రిగా జరుపుకుంటారు. ఈ పండుగ శివయ్యకు అంకితం చేయబడిరది. శివపార్వతులను ఆరాధించడం, శివరాత్రి రోజున ఉపవాసం చేయడం వలన భక్తులు ఆది దంపతుల నుంచి ప్రత్యేక ఆశీర్వాదాలను పొందుతారని నమ్మకం. అందువల్ల శివపార్వతుల అనుగ్రహం పొందడానికి భక్తులు మాస శివరాత్రిన ప్రత్యేక పూజలు చేస్తారు. రోజంతా ఉపవాసం ఉంటారు. ఈ ఏడాది ఆషాఢ మాస శివరాత్రి ఆగస్టు 2వ తేదీన వచ్చింది. మాస శివరాత్రి ఉపవాసం చాలా ముఖ్యమైనదిగా పరిగణించబడుతుంది. ఈ రోజున ముఖ్యంగా అవివాహితులు శివపార్వతులను వివాహం జరగాలనే కోరికతో పూజిస్తారు. అఖండ సౌభాగ్యం, సంతానం కలగాలని కోరుకుంటూ ఈ ఉపవాసం పాటిస్తారు. ఈ రోజున ఉపవాసం ఉన్న భక్తులకు సుఖం, శాంతి, సౌభాగ్యం లభిస్తాయి. ఈ ప్రత్యేక వ్రతానికి కొన్ని ముఖ్యమైన నియమాలు పాటించాలి. ఆషాడ మాస శివరాత్రి వ్రతాన్ని పాటిస్తున్నట్లయితే.. ఈ రోజున ఏ పనులు తప్పకుండా చేయాలి. మాస శివరాత్రి రోజున తెల్లవారుజామున నిద్రలేచి ఇంటిని బాగా శుభ్రం చేసిన తర్వాత స్నానం చేయడం మొదలైనవి చేయాలి. వీలైతే ఈ రోజున ఉపవాసం పాటించాలి. ఇప్పుడు ఏదైనా శివాలయానికి వెళ్లి ముందుగా వినాయకుడిని స్మరించుకుని దర్శనం చేసుకోండి. అనంతరం గంగాజలంతో శివునికి అభిషేకం చేయాలి. దీని తర్వాత పచ్చి పాలతో అభిషేకం చేయాలి. ఇప్పుడు సాధారణ నీటితో అభిషేకం చేయాలి. దీని కోసం నీటిలో బిల్వ పత్రాన్ని, గంధాన్ని కలిపి శివలింగానికి సమర్పించండి. అంతేకాదు భక్తుల కోరికను అనుసరిస్తూ ఇత్తడి పాత్రలో పాలు, పెరుగు, తేనె, గంగాజలం, నీరు కలిపి పంచామృతాన్ని తయారు చేసి ఈ పంచామృతంతో శివునికి అభిషేకం చేయవచ్చు. అభిషేకం చేస్తున్నప్పుడు ఓం నమః శివాయ మంత్రం లేదా మహామృత్యుంజయ మంత్రాన్ని జపించాలి. మహిళలు పూజ సమయంలో పార్వతీ దేవికి ఆకుపచ్చ రంగు గాజులు, పసుపు, కుంకుమ, జాకెట్టు మొదలైన అలంకరణ వస్తువులను సమర్పించాలి. పార్వతీ దేవికి సింధూరాన్ని నైవేద్యంగా పెట్టిన తర్వాత పెళ్లయిన స్త్రీలు వారి నుదుటిపైన సింధురాన్ని తిలకంగా దిద్దుకోవాలి.



## ఫలహారం బండి ఊరేగింపులో శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్, జూలై 31 (నినాదం న్యూస్)**
నిజాంపేట్ లో కూన భరత్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫలహారం బండి ఉరేగింపు ఉత్సవంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా జరిగే బోనాల పండుగ హైదరాబాద్ నగర సంస్కృతి కి చిహ్నంగా మారిందన్నారు. ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా బోనాల పండుగ నగరమంతా వైభవంగా జరిగిందని, నిజాంపేట్ లో ఫలహారం బండి ఊరేగింపులో పాల్గొనడం సంతోషంగా ఉన్నదన్నారు. అమ్మవారి చల్లని దీవెనలు ప్రజలందరూ పైన ఉండాలని మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఏనుగు శ్రీనివాస్ రెడ్డి, కూన శరత్ గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## సిసి కెమెరాలు పట్టుకుందాం-నేరాలను నివారిద్దాం

**- హెడ్ కానిస్టేబుల్ శివరాములు గౌడ్**

**కొడంగల్ జులై 31 నినాదం న్యూస్**



కోడంగల్ పట్టణంలోని వ్యాపార కేంద్రాల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని వ్యాపార వేత్తలకు కోడంగల్ హెడ్ కానిస్టేబుల్ శివరాములు గౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు. సర్కిల్ ఇనిస్పెక్టర్ శ్రీధర్ రెడ్డి సూచన మేరకు తాను ఈ సమాచారాన్ని అందించినట్లు ఆయన తెలిపారు. బుధవారం కోడంగల్ లో ఆయన మాట్లాడుతూ ఇటీవల రాత్రిపూట దొంగతనాలు చాలా జరుగుతున్నాయనీ, దొంగలు రహస్యంగా సంచరిస్తూ రాత్రిపూట ఇండ్ల తాళాలు విరగ్గొట్టి ఇండ్ల దోపిడికి పాల్పడుతున్నారనీ ఆయన అన్నారు. కోడంగల్ వాసులు పోలీసులకి సహకరించి సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రతి వ్యాపారి తమ షాపుల ముందు ,వ్యాపార కేంద్రాల ముందు రోడ్డు పై వెళ్ళే వాహనాలు, వ్యక్తులు కనపడే విధంగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల నేరాలను నివారించవచ్చనీ,దుండగులను పట్టుకోవడం సునాయాసంగా ఉంటుందన్నారు. ఒక్క సిసి కెమెరా వందమంది పోలీసులతో సమానమని,సిసి కెమెరాలు పెట్టుకుందాం-నేరాలను నివారిద్దాం అని తెలిపారు.

## హామీలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలి : సిపిఐ




**మహేశ్వరం జులై 31 (నినాదం న్యూస్)**
హామీలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. బుధవారం మహేశ్వరం మండలం కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల కౌన్సిల్ సమావేశం మహేశ్వరం కేంద్రంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి బి.దత్తు నాయక్ అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, రాష్ట్రంలో ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కార్పొరేట్ పెట్టుబడిదారులు అనుకూలంగా ప్రభుత్వ విధానాలు నిర్మిస్తున్నారు. టెలికాంరంగం జీవో రీఛార్జ్ రేటు పెంచి సామాన్య ప్రజానీకాన్ని నడ్డి విరిచే విధంగా దోచుకోవడానికి అనుకూలంగ కార్పొరేట్ శక్తులకు లాభాలు వచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వం విధానాలను అమలు చేసి ప్రజలకు మోయలేని భారాన్ని మోపుతుంది. రాష్ట్ర ప్రభుత్వం కార్మిక సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పల్నాటి యాదయ్య, మండల సహాయ కార్యదర్శి పి.దేవేంద్ర స్థానిక నాయకులు పెద్దలు పెద్దలు పాల్గొన్నారు.

## నాటు సారా తయారి వస్తువులు నిల్వ ఉంటే చర్యలు

**- ఎక్సైజ్ సీఐ బద్యానాథ్ చౌహాన్**



**మహేశ్వరం, జులై 31 (నినాదం న్యూస్)**
నాటు సారా తయారి వస్తువులు నిల్వ ఉంటే కఠిన చర్యలు ఉంటాయని ఎక్సైజ్ సీఐ బద్యానాథ్ చౌహాన్ హెచ్చరించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రాన్ని సారా రహిత రాష్ట్రంగా నిలపాలనే లక్ష్యంగా... ప్రభుత్వ నిబంధనల మేరకు నాటు సారా అరికట్టడంలో భాగంగా బుధవారం ఆమనగల్ ఎక్సైజ్ కార్యాలయంలో వ్యాపారస్తులతో బుధవారం నాడు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు నాటు సారా తయారి వస్తువులు బెల్లం, పట్టిక, ఇప్పపువ్వు, తదితర వస్తువులు విక్రయించినా, వాటిని నిల్వ ఉంచుకున్న కఠిన చర్యలు తీసుకుంటామని వ్యాపారస్తులకు, కిరాణ షాపులకు, సంఘం సభ్యులకు వివరించడం జరిగింది. అదేవిధంగా ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ట్రాన్స్ పోర్ట్ నిర్వాహకులు సారా తయారికి సంబంధించిన వస్తువులు సరఫరా చేయవద్దని ఆదేశిస్తూ స్థానిక తహశీల్దార్ ముందు బైండోవర్ చేయడం జరిగింది. ఈసమావేశంలో కిరాణా షాపుల నిర్వాహకులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన కార్పొరేటర్ రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్, జులై 31 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం డివిజన్ దేవేందర్ నగర్ కి చెందిన వెంకట్ రెడ్డి దంపతులు వారి మేనకోడలు సిరిప్రియ సారీ ఫంక్షన్(శుభకార్యం) లో బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి పాల్గొని చిన్నారికి శుభాకాంక్షలు శుభాశీస్సులు అందజేశారు. కార్యక్రమంలో విట్టల్, భాస్కర్, చిన్న మురళి, చిత్రాడ అరుణ, రాజేష్, శిరీష, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ ప్రతినిధి జూలై 31 (నినాదం న్యూస్)**
సీజనల్ వ్యాధులు అత్యంత ప్రమాదకరం అని, వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. కొల్చారం మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో బుధవారం వారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పర్యటించారు. గ్రామంలో పర్యటిస్తూ ప్రజలతో పరిశుభ్రత కార్యక్రమాలపై వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూఈ గుంతలలో మురికి నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి అని ఆయన అన్నారు. నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో దోమల వ్యాప్తిని అరికట్టడానికి కిరోసిన్, క్రూడ్ ఆయిల్ ను చల్లడం ద్వారా దోమలను నివారించవచ్చని ఆయన చెప్పారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు మలేరియా, చికెన్ గున్యా తదితర వ్యాధులు రాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇండ్లల్లో నీటి నిలువలు లేకుండా, పరిశుభ్రంగా ఉంచుకోవలాన్నారు. ఇంటి పరిసరాలలో పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, పగిలిన సీసాలు, ప్లాస్టిక్ కవర్లు, వాడిన టీ కప్పులు, ఇతర నీటి నిలువలు గల చిన్న పాత్రలను ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. వారానికి ఒక సారి నీటి పాత్రలను శుభ్రపరచి నీటిని నింపుకోవాలనీ, ఇండ్ల లో వాడే కూలర్స్, ఫ్రీజ్, ఏ సీ లలో నీరు నిల్వ లేకుండా ఎపటికప్పుడు శుభ్రపరచుకొని జాగ్రత్త పడాలన్నారు. నిల్వ ఉన్న నీటిలో లార్వాను గుర్తించి ఇలాంటి వాటివల్ల సీజనల్ వ్యాధులు వస్తాయని ఇలాంటి వాటిని నిర్మూలించాలని అధికారులకు సూచించారు. జిల్లాలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పాడుబడిన బావులను, కూలిపోయే స్థితిలో ఉన్న ఇండ్లను తొలగించాలని, మలేరియా, డెంగి ,టైఫాయిడ్ లాంటి సీజనల్ వ్యాధులు పొంచి ఉండే ప్రమాదం ఉన్నందున అధికారులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరీక్షలు జరిపించాలని అన్నారు. వ్యక్తిగత పరిసరాల శుభ్రత పాటించాలని కాచి చల్లార్చిన నీటి మాత్రమే తాగాలని తెలిపారు. ప్రజల్లో సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలన్నారు. అల్పాహారం వేడి చేసిన భోజనం తీసుకోవాలన్నారు. నిలువ చేసిన పదార్థాలు బయట తినుబండాలకు దూరంగా ఉండి ప్రజల ఆరోగ్యాన్ని రక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ,అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఒంటరి మహిళలకు చేయూతను అందించడమే లక్ష్యం

**- ఆర్ జె ఇన్స్పిరేషన్ హాండ్స్ ఫౌండర్ ఉమా కార్తీక్**




**ఖైరతాబాద్: జూలై 31 ( నినాదం న్యూస్)**
సమాజంలో ఒంటరిగా జీవిస్తూ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఒంటరి మహిళలకు ఆర్థికంగా, సామాజికంగా చేయూతని అందిస్తూ వారి అభివృద్ధికి తోడ్పడడమే ఆర్ జె ఇన్స్పిరేషన్ హాండ్స్ ముఖ్య ఉద్దేశం అని సంస్థ ఫౌండర్ చైర్మన్ ఉమా కార్తీక్ తెలిపారు. ఒంటరిగా జీవిస్తూ తమ పిల్లలను చదివించుకోలేని స్తోమత గల ఒంటరి తల్లులు దాదాపు20 మంది కుటుంబాలకు ఆర్థికంగా చేయూతని అందించాలనే లక్ష్యంతో బుధవారం చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. రవీంద్రభారతిలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి బీసీ కమిషన్ చైర్మన్ వకులాభరణం కృష్ణమోహన్ రావు, దైవాజ్ఞ శర్మ తదితరులు ముఖ్య అతిథిగా హాజరై ఆర్జె ఇన్స్పిరేషన్ హాండ్స్ లోగోను ఆవిష్కరించి, ఒంటరి మహిళలకు చెక్కులను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సమాజంలో ఎన్నో ఉన్నతమైన విలువలతో జీవితం కొనసాగించే మహిళలు వివాహానంతరం తమ భాగస్వామి కోల్పోవడంతో అయోమయ స్థితిలోకి వెళ్తున్నారని అన్నారు. అలాంటి వారిని గుర్తించి వారి పిల్లల భవిష్యత్తు కోసం ఆర్థికంగా, సామాజికంగా తోడ్పాటును అందించడంతోపాటు వారి కాళ్లపై వారు నిలబడే విధంగా ఉపాధి అవకాశాలను కల్పిస్తున్న ఆర్ జే ఇన్స్పిరేషన్ హాండ్స్ సంస్థకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అలాగే ఆర్జె ఇన్స్పిరేషన్ అండ్ సంస్థ ఫౌండర్ ఉమా కార్తీక్ ను ఆదర్శంగా తీసుకొని మరిన్ని సంస్థలు ముందుకు వచ్చి ఒంటరి మహిళలను ఆదుకోవాలని సూచించారు.

# స్వయం ఉపాధితో యువత రాణించాలి



**మహేశ్వరం, జులై 31 (నినాదం న్యూస్)**
ఉద్యోగుల కోసం నిరీక్షించకుండ స్వయం ఉపాధి రంగాలను ఎంచుకుని రాణించాలని కార్పొరేటర్ శ్వేతా మధుకర్ రెడ్డి, సిఐ వెంకట్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ ఆవరణలో ఆర్టీసీ కాలనీ సామ నరసింహ రెడ్డి గార్డెన్ ఎదురుగా ప్రధాన రహదారి పై నూతనంగా ఏర్పాటు చేసిన చాయి సుట్ట బార్‌ను మహేందర్ రెడ్డి, అనిల్ లు ముఖ్య అతిథిగా విచ్చేసి నిర్వాహకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు వేసి శాలువతో ఘనంగా సత్కరిస్తూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన అన్ని రకాల హాట్ కాఫీ గోల్డ్ కాఫీ బిట్స్ బర్గర్ శాండ్విచ్ మగ్గి పిజ్జ పాస్తా బండరాలు, ప్రత్యేకత ఉండాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన వెరైటీలను అందించి ప్రజల మన్ననలు పొందాలని నిర్వాహకులకు సూచించారు. ప్రత్యేక ప్రజలకు అందించాలన్నారు. పరిశుభ్రతమైన నాణ్యత గల జాగ్రత్త పాటించాలన్నారు. అభివృద్ధి చెందలంటే మారుతున్న కాలానుగుణంగా కష్టపడి పురోగతి చెంది వినియోగదారులకు మంచి సేవలు అందించినప్పుడే వినియగదారుల ఎల్లప్పుడూ మీ సేవ సౌకర్యాలు అందుకుంటారన్నారు. ప్రధాన రహదారి పైన ఏ లాంటి ట్రాఫిక్ సిబ్బంది కలగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానికులు నాయకులు సిబ్బందులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధిలో కార్యదర్శి, ఎంపీటీసీల పాత్ర కీకం


**- చేవెళ్ల గ్రామ ప్రత్యేక అధికారి**
**- పంచాయతీ కార్యదర్శి, ఎంపీటీసీలకు సన్మానం**



**చేవెళ్ల జులై 31(నినాదం న్యూస్):**
చేవెళ్ల గ్రామాభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శి, ఎంపీటీసీలు కీలక పాత్ర పోషించారని చేవెళ్ల గ్రామ మాజీ సర్పంచ్ బండారి శైలజాఆగిరెడ్డి పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి అన్నారు. చేవెళ్ల గ్రామ ప్రజలకు ఐదేళ్ల పాటు సేవలందించిన పంచాయితీ కార్యదర్శి వెంకట్ రెడ్డి, ఎంపీటీసీలు సున్నపు వసంతం, గుండాల రాములు లకు వీడ్కోలు సమావేశం నిర్వహించి శాలువలు, పూలమాలలతో సత్కరించారు. అదేవిధంగా చేవెళ్ల నూతన పంచాయతీ కార్యదర్శిగా బాధ్యత చేపట్టిన రాఘవేందర్ కు స్వాగతం పలికి సన్మానించారు. ఐదేళ్లు గ్రామాభివృద్ధికి కృషి చేసిన వారి సేవలను కొనియాడారు. మహిళ నాయకురాలు దేవర సమతా రెడ్డి, మాజీ ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, ఆశా వర్కర్స్, సిబ్బంది, పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందాలి

**- అధికారులను ఆదేశించిన కలెక్టర్ ప్రతీక్ జైన్**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జులై 31 నినాదం న్యూస్:**
అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందాలని కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ప్రజా పాలన, అంగన్వాడి, గ్రామపంచాయతీలో చేపడుతున్న భవనాల పురోగతి, ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనులు, పారిశుధ్యం తదితర అంశాలపై ఎంపీడీవోలతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలనలో భాగంగా వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ పథకాలు పొందేలా చూడాలన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా గ్యాస్ సబ్సిడీ, గృహ జ్యోతి ద్వారా విద్యుత్తు సున్నా బిల్లుకు ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారు, లబ్ధి పొందుతున్న సంఖ్య ఎంత అనే వాటిపై దృష్టి సారించి వాటిని లబ్ధిదారులకు పొందలేని పక్షంలో సాకేత సాంకేతిక లోపాలను సరిచేసి వారం రోజుల్లో అర్హులైన వారికి పథకాలు వర్తించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఏవేని సమస్యలు ఉంటే పరిష్కరించేందుకుగాను సిబ్బందికి మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఆగస్టు 20 లోపు అంగన్వాడి లలో చేపడుతున్న మరమ్మతులు, పెయింటింగ్ పనులను పూర్తి అయ్యేలా ప్రత్యేక చొరవ చూపాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో నాణ్యమైన ఫ్యాన్లను ఏర్పాటు చేయాలని, అదేవిధంగా వెంటిలేటర్లకు మెస్ (జాలి)లను అమర్చాలని కలెక్టర్ సూచించారు. గ్రామపంచాయతీలలో అసంపూర్తిగా ఉన్న వివిధ భవన నిర్మాణ పనుల వివరాలను సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కింద చేపట్టి పూర్తి చేసిన పనుల వివరాలతో పాటు పనులు చేపట్టకు ముందు, పూర్తి అయిన తర్వాత తీసిన ఫోటోలను సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనుల్లో భాగంగా ఎస్సీ, ఎస్టీ భూములను యుద్ధ ప్రాతిపదికన చదును చేసే విధంగా పనులను చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 37 కోట్ల అంచనా వ్యయంతో ప్రభుత్వ పాఠశాలల ప్రహరీ గోడ నిర్మాణాలు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోలకు కలెక్టర్ సూచించారు, వేసవి కార్యాచరణ ప్రణాళికలో భాగంగా చేపట్టిన పనులకు సంబంధించి చెల్లింపులపై ఆరా తీశారు. పనులు పూర్తి అయినప్పటికీ చెల్లింపులో జ్యాప్యం ఎందుకని సంబంధిత ఇంజనీర్లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పనులు పూర్తయిన వాటికి త్వరితగతిన చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో ఇంచార్జ్ అదనపు కలెక్టర్ సుధీర్, డిఆర్ డిఓ శ్రీనివాస్, డిపిఓ జయసుధ, సిపిఓ అశోక్ కుమార్, ఇంచార్జ్ డిడబ్ల్యూఓ వెంకటేశ్వరమ్మ, మిషన్ భగీరథ ఇఇ బాబు శ్రీనివాస్, డిఎల్పిఓలు సంధ్యారాణి, శంకర్ నాయక్ పాల్గొన్నారు.

## అర్హులైన రైతులందరికీ రుణమాఫీ

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



అర్హులందరికీ రుణమాఫీ అవుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. స్థానిక మెదక్ మండలం ర్యాలమడుగు గ్రామంలో బుధవారం రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ అర్హత కలిగిన రైతులందరికీ ప్రభుత్వం ప్రతిష్టాత్మక నిర్వహిస్తున్న రుణమాఫీ పథకం అమలు జరుగుతుందని జిల్లా కలెక్టర్ రైతులకు భరోసా కలిగించారు. సాంకేతిక ,ఇతర కారణాలవల్ల రుణమాఫీ జరగానీ వారు స్థానిక అధికారులను కలసి ఫిర్యాదు చేయాలన్నారు. కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్‌లో సంప్రదించి సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మక రుణమాఫీ పథకం రెండు దఫాలుగా ఇప్పటికే అమలైందని రుణమాఫీ పథకం వల్ల జిల్లా రైతులు చాలా ఆనందంగా ఉన్నారన్నారు. ర్యాలమడుగు రైతులు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం గ్రామంలో పర్యటిస్తూ పారిశుద్ధ కార్యక్రమాలను, అంగన్వాడి కేంద్రంను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు ,గ్రామస్తులు, రైతులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధరణిలో ప్రభుత్వ భూమిని ప ట్టా భూమీ మార్చిన ఘన పాటీలు

**- ఆకుల సతీష్**




**కుత్బుల్లాపూర్, జూలై 31 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ధరణి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ భూమిని పట్టా భూమిగా మార్చిన ఘన పార్టీలు రెవెన్యూ శాఖలో ఉన్నారని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకులు ఆకుల సతీష్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో సర్వేనెంబర్ 40, బాచుపల్లి లో 15.26 ఎకరాల ప్రభుత్వంలో ఎన్ఓసి లేకుండానే 1.18 ఎకరాల భూమిని బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో ప్రజాప్రతినిధుల సహకారంతో (ఎం.ఎల్.సింకార్పొరేటర్) ధరణి నందు ప్రవేట్ భూమి పట్టాగా మార్చుకోవడం కాకుండా అక్రమంగా ప్రభుత్వ భూమి ఆక్రమించుకొని కాంపౌండ్ వాల్ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలి ఫిర్యాదులో పేర్కొన్నామన్నారు. ధరణిలో తప్పుడు నిబంధన విరుద్ధము ప్రభుత్వ భూమిని ప్రవేట్ భూమిగా చూపిస్తూ ఎంట్రీ రద్దుచేసి ప్రభుత్వ భూమిని కాపాడాలి లేదా వ్యవసాయం చేస్తున్న దళిత కుటుంబాలకు పంచాలని బాచుపల్లి తహసిల్దార్ పూల్ సింగ్‌కు ప్రత్యక్షంగా కలిసి పూర్తి ఆధారాలతో సతీష్ ఫిర్యాదు చేశారు.

## సబితా ఇంద్రారెడ్డిపై సిఎం వ్యాఖ్యలు సరికాదు

**- టిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చటారి దశరథ్**

**చేవెళ్ల జులై 31(నినాదం న్యూస్):**



శాసనసభలో మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చటారి దశరథ్ తీవ్రంగా ఖండించారు. బుధవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో (నినాదం న్యూస్) ప్రతినిధి తో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సబితా ఇంద్రారెడ్డికి అన్యాయం చేసిందని ఆమె మీద కేసులు పెట్టిందని అన్నారు. రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ లోకి తీసుకువచ్చి వర్కింగ్ ప్రెసిడెంట్ చేసింది ఆ కుటుంబమే అని అన్నారు. రేవంత్ రెడ్డి మూలాలు మరిచి మాట్లాడుతున్నారని, రేవంత్ రెడ్డి కాంగ్రెస్ లో చేరికను సీనియర్లు అంత వ్యతిరేకించిన కాంగ్రెస్ లోకి తీసుకువచ్చి కార్యనిర్వాహక అధ్యక్షులు చేసింది సబితమ్మ కుటుంబం కాదా అని ప్రశ్నించారు. 25 ఏళ్లుగా ఐదు సార్లు ఎమ్మెల్యే మూడుసార్లు మంత్రిగా ఓట మెరుగని ఏకైక మహిళా శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి అని అన్నారు. ముఖ్యమంత్రికి సభా మర్యాదలు సంప్రదాయాలు పట్టడం లేదన్నారు. బడ్జెట్ మీద లేవనెత్తిన ప్రశ్నలకు జవాబు చెప్పాల్సిన ముఖ్యమంత్రి వ్యక్తిగత దూషణ ఆరోపణలు సరి కావన్నారు. హామీలపై గొంతు ఎత్తితే వ్యక్తిగతంగా అసభ్యకరంగా మాట్లాడడం తెలంగాణ శాసనసభకు అగౌరవం తెలంగాణ ఆడబిడ్డలకు అవమానం. తక్షణమే ప్రజల సాక్షిగా సబితా ఇంద్రా రెడ్డికి క్షమాపణలు చెప్పాల్సిందిగా దశరథ్ డిమాండ్ చేశారు.

## డ్రైనేజీలు శుభ్రం చేయించిన బిజెపి నాయకులు

**కుత్బుల్లాపూర్ జూలై 31 నినాదం న్యూస్**



సుభాష్ నగర్ 130 డివిజన్ సూరారం కాలనీ రామ్ లీలా మైదానం వద్ద గత కొన్నివారాలుగా డ్రైనేజీ పొంగి రోడ్లపై ప్రవహిస్తున్నాయి. ఈసమస్య వల్ల స్థానిక ప్రజలు, స్కూల్ కి వెళ్ళే పిల్లలు, ఉద్యోగాలకు వెళ్ళేవారు ఈమార్గంలో డ్రైనేజీ నీరువల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాజీవ్ గృహకల్ప తెలుగు తల్లి నగర్ 60 గజాల నివాసులు ఇతర కాలనీల ప్రజలు ప్రతినిత్యం ఈ మార్గం ద్వారానే రాకపోకలు సాగిస్తారు. ఈసమస్య పరిష్కారం గురించి మున్సిపల్ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం పై సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు. స్పందించిన అధికారులు వెంటనే శుభ్రం చేయుటకు సిబ్బంది పంపించడంతో రోడ్లపై పాడుతున్న డ్రైనేజీ విధానంలో ఇబ్బందులు తొలగించి డ్రైనేజీ నీరు రోడ్లపై పారకుండా శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమానికి సుభాష్ నగర్ 130 డివిజన్ అధ్యక్షులు కంది శ్రీ రాములు గారు గిరిజనమోర్చా అసెంబ్లీ కన్వీనర్ అంగడి మల్లేష్, మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యుడు గొట్టి ముక్కల సత్యనారాయణ రాజు, డివిజన్ ఉపాధ్యక్షులు పోల్కం విగ్నేష్ ముదిరాజ్, డివిజన్ కార్యదర్శి గంధం కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## చాకలి కులస్తులకు ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలి

**- చాకలి ఎస్సీ సాధన సమితి**



**ఖమ్మం జిల్లా ప్రతినిధి జూలై 31(నినాదం న్యూస్)**
చాకలి కులస్తులకు ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలని చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కొత్తకొండ శ్రీలక్ష్మి కోరారు. బుధవారం నాడు చాకలి కులస్తులకు ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలని చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కొత్తకొండ శ్రీ లక్ష్మీ ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యవసాయ, జౌళి, చేనేత శాఖలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కొత్తకొండ శ్రీలక్ష్మి కలిసి మెమోరాండం ఇవ్వడం జరిగింది. చాకలి కులస్తులకు ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలని అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంటుకు పంపాలని. చాకలి బందు 10 లక్షలు ఇవ్వాలని, చాకలి కులస్తులకు విద్యా,ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, జీవో నెంబర్ 17 ప్రకారం చాకలి మాన్యాలు చాకలి వారికే కేటాయించాలని. రజకులకు ఇచ్చే 250 యూనిట్ల ఉచిత కరెంటు ను ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునేటందుకు అవకాశం కల్పించాలన్నారు. 343 జీవో ప్రకారం చెరువులపై రజకులకు హక్కులు కల్పించాలన్నారు. రేషన్ కార్డులు, పింఛన్లు, ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు సట్టు నాగయ్య, సట్టు వెంకటేశ్వర్లు,ముదిగొండ వెంకటప్పయ్య, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ ఉపాధ్యాయుడు



**సత్తుపల్లి, జూలై 31 (నినాదం న్యూస్)**
మండల పరిధిలోని కిష్టారం గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న కొండా ప్రభుదాసు తమ వద్ద విద్యను అభ్యసిస్తున్న 55 మంది విద్యార్థినీ విద్యార్థులకు సొంత ఖర్చులతో సుమారు ఎనిమిది వేల రూపాయలతో 2024-2025 విద్యా సంవత్సరానికి సరిపడా వ్రాత పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ విద్యార్థుల కుటుంబ స్థితిగతులు తనకు తెలుసునని, అందుకే సాధ్యమైనంత సహాయపడటం సంతోషాన్నిస్తుందని అన్నారు. తమ విద్యార్థులకు సహాయపడే విషయంలో వెనకాడబోనని గతంలో కూడా ఇలాంటి సహాయక కార్యక్రమాలు ఎన్నో చేపట్టానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఏ.పి.సి చైర్మన్ నరుకుళ్ళ.విజయ కుమారి, సహోపాధ్యాయులు యం.శ్రీలత, కె.అశోక్ చక్రవర్తి పాల్గొన్నారు.

## దవాఖానకు బీపీ పరీక్ష పరికరం వితరణ

**- దాత వెంకటేశ్వర్లకు కృతజ్ఞతలు తెలిపిన వైద్య సిబ్బంది**



**కారేపల్లి, జూలై 31 (నినాదం న్యూస్):**
కారేపల్లి మండల పరిధిలోని చీమలపాడు ప్రభుత్వ ప్రాథమిక ఉపఆరోగ్య కేంద్రానికి అదే గ్రామానికి చెందిన పోతుల వెంకటేశ్వర్లు బిపి పరీక్ష పరికరాలను బుధవారం సబ్ సెంటర్ సిబ్బందికి వితరణగా అందజేశారు. తన కుమారుడు హైదరాబాద్ మారేడుపల్లి ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ పోతుల శ్రీధర్ సూచన మేరకు గ్రామస్తుల సౌకర్యార్థం సబ్ సెంటర్కు పిపి పరీక్ష పరికరాలను అందజేసినట్లు వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ బీపీ పరీక్ష పరికరం ఐదు వేల రూపాయలు ఉంటుందని సిబ్బంది తెలిపారు. బిపి పరీక్ష చేసే పరికరాన్ని పల్లె దవాఖానకు అందించిన దాత వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులకు వైద్య సిబ్బంది, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన వైద్యురాలు, ఏఎన్ఎం నాగమణి, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శానిటేషన్ పనులను పరిశీలించిన కార్పొరేటర్



**కుత్బుల్లాపూర్, జులై 31 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ ఉషోదయ కాలనీలో నిర్వహిస్తున్న సానిటేషన్ పనులను బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైనందున వీధులు కాలనీల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని శానిటేషన్ సిబ్బందికి కార్పొరేటర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఉషోదయ కాలనీ ఫేస్ టు ప్రెసెంట్ పిరారెడ్డి, జి ఎస్ రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

**- జిల్లా కలెక్టర్ ముజముల్లా ఖాన్**

**ఖమ్మం, జూలై 31, (నినాదం న్యూస్ ):**
ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్య, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, మధ్యాహ్న భోజనం ఉచితంగా అందిస్తున్నట్లు, సద్వినియోగం చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టర్, స్థానిక రోటరీ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ చేసి, బుధవారం పాఠశాల భోజనం కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంలో బోధన జరుగుతున్నట్లు తెలిపారు. విద్యార్థులతో మమేకమై విద్యా ప్రమాణాలు పరిశీలించారు. విద్యార్థులకు ఏకరూప దుస్తులు ఇచ్చారా, పాఠ్య పుస్తకాలు అందించారా, పాఠ్యాంశాలు జరుగుతున్నాయా, మధ్యాహ్న భోజనం నాణ్యత వివరాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో త్రాగునీరు, టాయిలెట్లు, కనీస వసతులు పరిశీలించారు. విద్యార్థుల కనీస విద్యా ప్రమాణాలపై ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని, పిల్లలకు తప్పనిసరిగా చదవడం, రాయడం, బేసిక్ మ్యాథ్స్ రావాలని అన్నారు. పిల్లల సమగ్ర అభివృద్ధికి చదవడంతో పాటు, క్రీడలు, వ్యాయామం అవసరమని గుర్తించిన కలెక్టర్, పిల్లలకు పాఠశాలలో సరైన గ్రౌండ్ లేదని గ్రహించారు. పాఠశాల ప్రక్కనే వీధి వ్యాపారుల ప్రాంగణం ఉపయోగంలో లేక ఖాళీగా ఉండడంతో, పాఠశాల విద్యార్థులకు అట్టి వీధి వ్యాపారుల ప్రాంగణంలో క్రీడా సదుపాయ కల్పనకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వీధి వ్యాపారుల ప్రాంగణాన్ని పరిశీలించి, రోటరీ నగర్ పాఠశాల విద్యార్థులకు క్రీడల కోసం ఏర్పాట్లకు అధికారులను ఆదేశించారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, పాఠశాల హెచ్ఎం పి. పద్మ, ఉపాధ్యాయులు డివి. నాగేంద్ర బాబు, ఉపాధ్యాయులు ఉన్నారు.



# క్షణం క్షణం.. భయం భయం

**ఇనుప సంకెళ్లలో కగారు ఆపరేషన్ - మావోల వారోత్సలతో అలజడి**





**మణుగూరు జూలై 31(నినాదం న్యూస్) :**
మావోయిస్టుల కగార్ ఆపరేషన్ పోలీసుల ఇనుప సంకెళ్లలో చిక్కుకోవడంతో, సరిహద్దునున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములుగు జిల్లా ఏజెన్సీ అటవీ ప్రాంతంలో ప్రజలు క్షణం క్షణం భయం భయంతో ప్రాణాల అరి చేతిలో పెట్టుకుని కాలం గడుపుతున్నారు. జులై 28 నుంచి ఆగస్టు 3 వరకు వారోత్సవాలు నిర్వహించుకుంటామని మావోయిస్టులు పిలుపునివ్వడంతో ఒక్కసారిగా ప్రజలు పోలీసులు అలర్ట్ అయ్యారు. దీంతో వారం రోజుల క్రితం జరిగిన ఎదురుకాల్పుల్లో కగార్ ఆపరేషన్పై పోలీసులు ఉక్కు పాదం మోపడంతో దామరతోగు అడవుల్లో కగారు ఆపరేషన్ కీలక సభ్యుడు మృతి చెందాడు. ఆ తర్వాత సరిహద్దు జిల్లాలో అడవి ప్రాంతంల పోలీసులమావోయిస్టుల సంచారంతో బూట్ల శబ్దాల ఏజెన్సీ గ్రామాల ప్రజలు క్షణం క్షణం భయం భయంతో కాలం గడుపుతున్నారు. ఎప్పుడు ఏం జరుగుతుందోనని ఎప్పుడు ఎవరు వస్తారు అని రాత్రి వేళల్లో కంటిమీద కునుకు లేకుండా కాలం గడుపుతున్నారు. మావోయిస్టులు కూడా వారోత్సవాలు నిర్వహించుకోవాలని అక్కడక్కడ కరపత్రాలు విడుదల చేయడంతో పోలీసులు కూడా చాలెంజిగా తీసుకున్నారు. ఎట్టి పరిస్థితిలో మావోయిస్టుల కగార ఆపరేషన్ పై ఉక్కు పాదం మోపి అణచివేస్తామని వేస్తామని ఇప్పటికే హెచ్చరికలు జారీ చేశారు. పోలీసులకి మావోయిస్టు జరిగిన ఎదురు కాల్పులతో మావోయిస్టు పార్టీ అతలాకుతలం అయిపోయింది. పురిటి గడ్డపై చోటు దొరకదేమనేని ఆవేదనతో వారోత్సవాలు నిర్వహిస్తున్నారు తప్ప ప్రజల విశ్వాసం పూర్తిగా కోల్పోయారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే మాజీ నక్సల్స్ సానుభూతిపరులు గ్రామాలు విడిచి మైదాన ప్రాంతాలకు తరలిపోయారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే అధికార పార్టీ నాయకులకు పోలీసులు హెచ్చరికలు జారీ చేస్తూ వారోత్సవాలు అయ్యేంతవరకు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని హుకుం జారీ చేశారు. ఇప్పటికే రెండు జిల్లాల సరిహద్దు ఏజెన్సీ ప్రాంతాల్లో పోలీసు బలగాలు గ్రే హౌండ్స్ బలగాలను రంగంలోకి దింపి ముమ్మరంగా గాలింపు చర్యలు చేపడుతున్నారు. దశాబ్ద కాలం క్రితం జరిగిన అలజడితో ఏజెన్సీ ప్రాంతాల వాసుల్లో క్షణక్షణం భయంతో వణికి పోతున్నారు. గతంలో మావోయిస్టు పురిటిగడ్డ ఉత్తర తెలంగాణ పై తిరగలేని పరిస్థితులలో పోలీసులు కాల్పులు ఎన్కౌంటర్లు లొంగుబాటులతో అతలాకుతలమైన మావోయిస్టు పార్టీ ఇతర రాష్ట్రాలకు తరలి వెళ్లారు. పక్కనే ఉన్న చత్తీస్గడ్ రాష్ట్రంలో అక్కడ పోలీసులు కూడా మావోయిస్టు పార్టీని నిర్మూలించేందుకు ఆపరేషన్ గ్రీన్ హాంట్ ప్రారంభించడంతో మరల పురిటి గడ్డపై అడుగు పెట్టిన మావోయిస్టు పార్టీకి మొదటి దశలోనే రక్తపాతమే మిగిలింది. దీంతో మావోయిస్టు పార్టీ అడవికి పరిమితమై వారోత్సవాలు నిర్వహిస్తూ తమ ఉనికిని చాటుకుంటుంది. సిద్ధాంతపరంగా మావోయిస్టు పార్టీ నడపలేక భారీగా నష్టపోతు దళసభ్యులనుంచి హై క్యాడర్ వరకు కూడా ఎన్కౌంటర్లో మృతి చెందుత న్నారు. నిర్బంధాన్ని భరాయించలేని మావోయిస్టు పార్టీలో వయోభారం మీద పడిన నాయకులు నిశ్శబ్దంగా లొంగిపోతున్నారు. దీంతో పార్టీ ఉనికి ప్రమాదంలో పడే దశ దిశ చూపే నాయకులు లేకపోవడంతో ఏజెన్సీ ప్రాంతాల్లో రక్తం ఏరులై పారుతున్నాయి. ఏజెన్సీ గ్రామాల్లో ప్రజలు ఎవరు సహకరించకపోవడంతో గొత్తే కోయ గుడాలను ఆసరాగా చేసుకుని మావోలు కగార్ ఆపరేషన్ నిర్వహించడం ఏజెన్సీలో అలజడి లేచినట్టు తెలుస్తుంది. ఏజెన్సీలో నివసించే ప్రజలు ఎప్పుడు కోయిల రాగాలతో అడవి జంతువుల అరుపులతో తుమ్మెదలా శబ్దాలతో ఆహ్లాదం గా గడిపే గిరిజనులు వారోత్సలతో భయంతో వణికి పోతున్నారు మావోయిస్టులు క గారు ఆపరేషన్తో పోలీసులు కూడా చాలెంజిగా తీసుకోవడంతో ఒకపక్క పోలీసులు ఒకపక్క మావోయిస్టులు సంచారంతో గిరిజన గ్రామాలన్నీ భయంతో వణికి పోతున్నాయి.

## బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించాం

**- సింగరేణి జిఎం దుర్గం రామచందర్**




**మణుగూరు జులై 31( నినాదం న్యూస్) :** మణుగూరు సింగరేణి కాలరీస్ ఏరియా పరిధిలో ఓపెన్ కాస్ట్ గనుల్లో జులై 31 నాటికి అనుకున్న లక్ష్యాలను సాధించామని మణుగూరు సింగరేణి కాలరీస్ జనరల్ మేనేజర్ రామ్ చందర్ వెల్లడించారు. బుధవారం జిఎం కార్యాలయంలో విలేకరుల సమావేశంఏర్పాటు చేసి బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 7 లక్షల 98 5 టన్నులు గాను 8 లక్షల 46వేల 563 టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించామని ఆయన పేర్కొన్నారు. అలాగే జులై నెలలో సాధించిన బొగ్గు ఉత్పత్తి 106 శాతం అలాగే 2024 ఏప్రిల్ నుండి జూలై 31 వరకు ప్రోగ్రస్సివ్ బొగ్గు ఉత్పత్తి 41 లక్షల 98 వేల 500 టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను 41, 23 74 టన్లు బొగ్గు ఉత్పత్తి సాధించిన జరిగిందని, అనగా 98 శాతం సాధించడం లక్ష్యాలను అధిగమించడం జరిగిందని ఆయన తెలిపారు. జూలై నెలలో మణుగూరు ఏరియాలో 8, లక్షల 27 వేల 963 టన్నులు బొగ్గు ఉత్పత్తి రవాణా చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. అలాగే ఏప్రిల్ ఒకటి నుండి జులై 31 వరకు ప్రోగ్రెసివ్ గా 39 లక్షల 741 టన్నులు బొగ్గును రవాణా చేయడం జరిగిందని ఆయన తెలిపారు. జులై నెలలో ఓవర్ బర్డెన్ డిపార్ట్మెంటల్ గా 11 లక్షల క్యూబిక్ మీటర్లు లక్ష్యానికి గాను 54% తో 5,92,000 క్యూబిక్ మీటర్ల బొగ్గు వెలికిలి తీయడం జరిగిందని అని తెలిపారు. అలాగే ఏప్రిల్ ఒకటి నుండి జూలై 31 వరకు ప్రోగ్రెసివ్గా 55 లక్షల క్యూబిక్ మీటర్లు లక్ష్యానికి గాను 40 లక్షల నాలుగువేల క్యూబిక్ మీటర్లు అనగా 73% ఓబి నుండి వెలికిలికి తీయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎస్ ఓ 2 జిఎం శ్యాంసుందర్ పీకే ఓసి టు మేనేజర్ లక్ష్మీపతి గౌడ్ ఏజీఎం వెంకటేశ్వర్లు శ్రీనివాసచారి డిజిఎం పర్సనల్ రమేష్ వెంకట్రావు డివైసిఎంఓ శ్రీమతి మేరీ కుమారి అనురాధ సింగల్ శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## భూమి తీసుకున్నారు పరిహారం ఇవ్వలేదు

**- యాతాలకుంట రైతుల ఆవేదన**
**- రైతులపై దయ చూపండి.. పరిహారం ఇవ్వండి**



**సత్తుపల్లి, జులై31 (నినాదం న్యూస్)**
మండల పరిధిలోని యాతాలకుంట గ్రామంలో సుమారు 20 మంది రైతులకు సీతారామ ప్రాజెక్ట్ నష్ట పరిహారం అందక కొన్ని సంవత్సరాల నుంచి ఇబ్బంది పడుతున్నారు. మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే రాగమయి దయానంద్ ప్రత్యేక చొరవ చూపి పరిహారం ఇప్పించాలని వేడుకుంటున్నారు. లక్షల ఎకరాలు సస్య శ్యామలంగా ఉండాలంటే సీతారామ ప్రాజెక్ట్ ఎంతో కీలకమైంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టు ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. సీతారామ సక్సెస్ అయితే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాగునీరుకి ఇబ్బంది ఉండదు అనే ఉద్దేశంతో, రైతు ఆర్థికంగా బలపడేందుకు ఈ ప్రాజెక్టు ఎంతో కీలకమైనది అని ఎందరో రైతుల త్యాగఫలం సీతారామ ప్రాజెక్ట్ ఎంతో వేగవంతంగా నడిచే ప్రాజెక్టుకు రైతులు భూములు ఇచ్చినా ఫలితం రాకపోవటం ఎంతో నిరాశగా ఎదురుచూస్తున్నారు. అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోవడంతో నిరుత్సాహానికి గురయ్యారు. నమ్ముకున్న పొలం పోయింది, పరిహారం రాలేదు దిక్కుతోచని స్థితిలో యతాలకుంట రైతుల దయనీయ స్థితి. సర్వేలన్నీ అయిపోయి మొక్కలకు, బోర్లకు పరిహారం ఇచ్చారు కానీ భూమికి మాత్రం పరిహారం ఇవ్వలేదు అంటున్నారు. సుమారు 20 మంది రైతులకు 4.70 కోట్లు పరిహారం రావాల్సి ఉంది. ఈ ప్రాజెక్టు 2019 సర్వే జరిగింది మొదటి టోకెన్గా రూ. 5 కోట్లు విడుదల చేశారు, రెండవ టోకెన్గా మరో రూ..5 కోట్లు విడుదల చేయగా, మూడో విడత టోకెన్ 4.70 కోట్లు విడుదల చేయాల్సి వుంది, కానీ ఇంతవరకు విడుదల చేయకపోవడం రైతులు ఆవేదన చెందుతున్నారు. ఆ గ్రామంలో సీతారామ ప్రాజెక్టు గురించి కోర్టు కేసులు మాత్రం 4 లేదా 5 మాత్రమే ఉన్నాయని, ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు వాటిని పక్కనపెట్టి మిగిలిన వారికి పరిహారం ఇస్తే సంతోషపడతామని అంటున్నారు. ఈ విషయాన్ని మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు, సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ పరిశీలించి త్వరగా పరిహారం అందేలా చూడాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులు తుర్సా భానుచందర్, గడిపర్తి వెంకటేశ్వరరావు, వలసపల్లి రమేష్, బాల శ్రీనివాసరావు, జెర్రీపోతుల పిచ్చయ్య, వలసపల్లి నాగేశ్వరరావు తదితరులు వున్నారు.

## అనారోగ్యంతో గిరిజన రైతు మృతి



**ఆళ్లపల్లి జూలై 31 నినాదం న్యూస్**
అనారోగ్యంతో ఓ గిరిజన రైతు మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో బుధవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని నడిమిగూడెం గ్రామ పంచాయతీ, జాకారం గ్రామానికి చెందిన పాయం నారాయణ (30) గత రెండు నెలల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ మంచాన పడి స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చికిత్స పొందిన ఫలితం దక్కలేదని మెరుగైన వైద్యం కొరకు వెళ్లలేక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతు తన స్వగృహం నందు బుధవారం తుదిశ్వాస విడిచారు. మృతునికి భార్య శోభరాణి, కుమార్తె తేజశ్రీ, కుమారుడు ధనుష్ ఉన్నారు. కుటుంబ పెద్ద దిక్కు చనిపోవడంతో ఆ గ్రామంలో విషాదఛాయాలు అలుముకున్నాయి. తక్షణమే ప్రభుత్వం వారి కుటుంబాన్ని ఆర్థిక సహాయంతో ఆదుకోవాలని ప్రజలు కోరారు.

## మాకెన్నాళ్లీ బాధలు..
# గ్రామానికి బ్రిడ్జి నిర్మించరా ?

**- 107 గేట్ ను ఉపముఖ్యమంత్రి పట్టించుకోవాలి**




**ఖమ్మం జిల్లా ప్రతినిధి చింతకాని జూలై 31.(నినాదం న్యూస్)**
గత సంవత్సర కాలంగా రైల్వే లైన్ అభివృద్ధిలో భాగం గా పనులు కొనసాగుతున్నాయి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నియోజకవర్గంలో రామకృష్ణా పురం గ్రామం ఉంది. ఖమ్మం పట్టణానికి కూతవేటు దూరంలో ఉండటం వల్ల గ్రామ ప్రజల కు ప్రతి పని, అవసరాలకోసం ఖమ్మం పట్టణానికి ప్రజలు వెళ్ళాల్సి రావడంతో గేట్ ఇబ్బందిగా మారింది. గేట్పై ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మించటానికి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చర్యలు తీసుకోవాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. చింతకాని మండల పరిధిలోని పందిళ్ళ పల్లి రైల్వేస్టేషన్ ఖమ్మం విజయవాడ రైల్వే లైన్ నిర్మాణం కొనసాగుతుంది.ఈరూట్ లో తెలంగాణ రాష్ట్రం మొదలైన దగ్గర ఎర్రుపాలెం నుండి రైల్వే రూట్లో అండర్ గ్రౌండ్ ,ఫ్లై ఓవర్ నిర్మించి ప్రజలకు ప్రయాణ సౌకర్యం కల్పించారు. ఖమ్మానికీ కూత వేటు దూరంలో ఉన్న 107 రామకృష్ణా పురం గేట్ పై బ్రిడ్జి నిర్మించక పోవటంతో పలు గ్రామాల ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. పందిళ్ళ పల్లి రైల్వేస్టేషన్ అభివృద్ధిలో భాగంగా రైల్వే గేట్ మీదుగా 3వ లైన్ నిర్మాణం కొనసాగుతోంది. 5,6 నెలల నుంచి పలు గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.ఖమ్మం అతి సమీపంలో ఉండటంతో రైతులు, కూరగాయల మార్కెట్ కు వెళ్ళే వాళ్ళు,సుతారి పనికి వెళ్లే వాళ్లు,చంటి పిల్లల తల్లిదండ్రులు హాస్పిటల్ కు హాస్పిటల్ కు వెళ్ళే వాళు ్ళ, పామో, తేలు కాటుకు గురైన వాళ్ళు, పశువుల కాపరులు, వాహనదారు లు, వందలాది మంది ప్రజలు ప్రయాణం చేస్తున్నారు. రైల్వే గేట్ మీద నూతనంగా నిర్మించిన 3 వ లైన్ పై గ్రూడ్స్ ను ఆపితే చేసేది లేక వెనుతిరిగి వేరే గ్రామాలనుండి ఖమ్మం షుమారు 30 కిలో మీటర్లు దూరం వెళ్ళాల్సి వస్తుందని పలు గ్రామాల ప్రజలు నినాదం పత్రిక ముందు వాపోతున్నారు. 3 వ లైన్ పై గూడ్స్ రైలు వచ్చి ఆగితే అది ఎ టైంకు వెళుతుందో తెలియక గంటలు గంటలు అక్కడే వేచి చూడాల్సిందే , ఒక్కోసారి అర్జంట్ అవసరాలు ఉన్న వాళ్ళు ట్రైన్ కింద నుంచి దూరి వెళుతున్నారు . రైల్వే అధికారులు కానీ కాంట్రాక్టర కానీ పట్టించుకోకపోవడంతో ఈ గేట్ మీద గేట్ గుండా ప్రయాణం నరకయాతన గా మారింది. 107 గేట్ మీద ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని పలు గ్రామాల ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## విద్యార్థులతో కలిసి కలెక్టర్ మధ్యాహ్న భోజనం



**ఖమ్మం జిల్లా ప్రతినిధి జూలై 31(నినాదం న్యూస్)**
ఖమ్మం రోటరీనగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మధ్యాహ్నం భోజన పథకాన్ని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం నాణ్యత, ఆహార పదార్థాలను పరిశీలించారు. ఆనతరం విద్యార్థినులతో కలిసి కలెక్టర్ సహపంక్తి భోజనం చేశారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ భోజనాన్ని ప్రతిరోజు నిర్దేశించిన మెనూ ప్రకారంగా అందిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల్లోను పిల్లలకు ఇస్తున్న నిత్యావసర వస్తువులైన కోడిగ్రుడ్లు, పప్పు, బియ్యం తదితర వస్తువుల భద్రత విషయం లో జాగ్రత్తలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు కలెక్టర్ సూచించారు.

**శతచండీ సహిత రుద్రయాగం పూర్ణాహుతి పూజలో**
## డీప్యూటి సిఎం సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క





**ఖమ్మం జిల్లా ప్రతినిధి జూలై 31(నినాదం న్యూస్)**
ఖమ్మం పట్టణంలో అయోధ్య రామరాజ్య నివాసము యాగశాల ప్రాంగణంలో శతచండీ సహిత రుద్రయాగం పూర్ణాహుతి పూజలో పాల్గొన్న డీప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. వారితో పాటు రాష్ట్ర గిడ్డంగులు సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు , ఖమ్మం జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య , పలువురు ప్రముఖులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కావేరి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు నివాళ్లు



**కారేపల్లి, జులై 31 (నినాదం న్యూస్ ):**
కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఇటీవల మృతిచెందిన తూరుబాక కావేరి చిత్రపటానికి మండల కాంగ్రెస్ నాయకులు బుధవారం నివాళు లర్పించారు. కారేపల్లి మండల పరిధిలోని మాణిక్యారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త తురుభాక కావేరి దశదిన కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు హాజరై కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతి రావు, మండల నాయకులు మల్లెల నాగేశ్వరరావు, గుగులోతు శ్రీను నాయక్, దేగల ఉపేందర్ యాదవ్, మహిళా నాయకురాలు పప్పుల నిర్మల, భూక్య చాందిని, యువ నాయకులు గన్యానాయక్, మల్లేష్ యాదవ్, రాజేందర్, పవన్, బాబూరావు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక అంశాలపై జిల్లా పోలీస్ కళాబృందం ద్వారా ప్రదర్శన

- కేసముద్రం హై స్కూల్‌లో విద్యార్థులకు అవగాహన



**కేసముద్రము, జూలై 31, (నినాదం న్యూస్)**
జిల్లా ఎస్పీ శ్రీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య పర్యవేక్షణలో కేసముద్రం పోలీస్ స్టేషన్ పరిధిలోని హైస్కూలు లో కేసముద్రం ఎస్.ఐ మురళీధర్ రాజ్, సిబ్బందితో కలిసి నూతన చట్టాలు,రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియమాలు, సైబర్ మోసాలు, షి టీమ్స్, గుడంబ, గంజాయి నివారణ పై అవగాహన, సీసీ కెమెరాల ఆవశ్యకత గురించి బుధవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం భాగంగా ఎస్.ఐ మురళీధర్ రాజ్ మాట్లాడుతూ ఈ మధ్యకాలం లో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, ఎవరైనా మోసపోయినట్లైతే 1930 నంబర్‌కి పిర్యాదు చేయాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. దీని వల్ల గ్రామంలో ఏ సంఘటన జరిగిన వెంటనే తెలుస్తోంది అని తెలిపారు. సిసి కెమెరాలు ఏర్పాటు కు సహకరించాలని, తల్లి తండ్రులు పిల్లలకి ఉన్నత చదువులు చదివించాలని అన్నారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని, ప్రభుత్వం ,పోలీస్ తరపున అన్ని విధాల సహాయహకారులు ఉంటాయని అన్నారు. వాహన దారులు తాగి డ్రైవింగ్ చేయవద్దని, లైసెన్స్ లేకుండ వాహనాలు నడపవద్దని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు. గ్రామాల్లో అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. మంత్రాలు, ముడనమ్మకాలు నమ్మవద్దని, గ్రామాల్లో ఏ సమ్యస వున్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలుపాలన్నారు, లేదా 100 నెంబర్‌కు ఫోన్ చేస్తే నిమిషాల్లో పోలీసులు తమ వద్దకు వస్తారని అన్నారు.

## కేంద్ర బడ్జెట్ ప్రతులు దహనం




**హుజూర్ నగర్, జూలై 31(నినాదం న్యూస్ )**
తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం హుజూర్ నగర్ సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్.కె.ఎమ్)కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రతులను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కంబాల శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర కౌలు రైతుల రాష్ట్ర కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఈ మధ్యకాలంలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో వ్యవసాయానికి, రైతు కు ఎలాంటి మేలు చేయని బడ్జెట్ పట్ల నిరసన వ్యక్తం చేశారు. వ్యవసాయానికి గత కేటాయింపుల కన్నా ప్రస్తుత బడ్జెట్లో తగ్గించి పెట్టారన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతుల పట్ల ముసలి కన్నీరు కారుస్తుందని, వ్యవసాయానికి తోడ్పాటు ఇవ్వని ఈ బడ్జెట్ను అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, రాష్ట్ర సమితి సభ్యుడు ఎల్లావుల రాములు, దేవరం మల్లేశ్వరి,గుండు వెంకటేశ్వర్లు, దొంతగాని సత్యనారాయణ, రైతు సంఘం నాయకులు పొనుగుపాటి వాసుదేవరావు, జక్కుల రమేష్, మామిడి నరసయ్య, జడ శ్రీనివాస్, ఎల్లావుల రమేష్, సుందరి పద్మ, ఉమా, జడ వెంకన్న పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**కోదాడ,జూలై 31 (నినాదం న్యూస్):**



కోదాడ పట్టణంలోని శ్రీమన్నారాయణ కాలనీ నందుగల బీసీ హాస్టల్ సమీపంలోని ఖాళీ స్థలంలో గుర్తు తెలియని మృతదేహాన్ని పోలీసులు బుధవారం గుర్తించారు. పట్టణ ఎస్సై రంజిత్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం బీసీ హాస్టల్ సమీపంలోని ఖాళీ స్థలంలో మృతదేహం పడి ఉందని సమాచారం రావడంతో అక్కడికి వెళ్లినట్లుగా తెలిపారు. మృతుడి వయసు అందాజుగా 50 నుండి 60 సంవత్సరాలు ఉంటాయని, అతడు ఎరుపు రంగు నెక్కర్ ధరించినట్లుగా తెలిపారు. మృతుడు ఒంటిపై చొక్కా లేదని, వ్యక్తి బక్క పలుచగా ఉన్నట్లుగా తెలిపారు. మృతుడి వివరాలు తెలియాల్సి ఉండడంతో కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీ గదిలో భద్రపరిచినట్లుగా తెలిపారు. మున్సిపల్ కార్యాలయ సిబ్బంది ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లుగా తెలిపారు.

## ఘనంగా ఉద్యోగ విరమణ



**చౌటుప్పల్ జులై 31(నినాదం న్యూస్)**
మున్సిపాలిటీలో బుధవారం రోజున జయశ్రీ ఫంక్షన్‌లో సామాజిక ఆరోగ్య అధికారిగా శ్రీ ధూమ్ కుంట చంద్రశేఖర్ ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చౌటుప్పల్ మున్సిపాలిటీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు హాజరై చంద్రశేఖర్‌ని ఘనంగా సన్మానించి వారి గురించి మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో అపాయింట్మెంట్ ఇచ్చిన రోజే రిటైర్మెంట్ రోజు కూడా తెలుస్తుంది ఈ మధ్యకాలంలో ప్రజలకు సరైన సేవా కార్యక్రమాలు చేయడం వలన ప్రజలలో జీవితకాలం ఉంటామని అన్నారు. అలాగే చంద్రశేఖర్ ఉద్యోగ జీవితంలో నిజాయితీగా ఉద్యోగానికి సకాలంలో వచ్చి నిజాయితీగా ఉద్యోగం చేసేవాడని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ఎల్ యశోద సన్మానం ఉత్సవానికి అధ్యక్షత వహించి నడిపించారు. డాక్టర్ పరిపూర్ణ చారి, డాక్టర్ జయలక్ష్మి, డాక్టర్ సుమన్ కళ్యాణ్, డాక్టర్ అలివేలు, డాక్టర్ కాటంరాజు, డాక్టర్ జ్యోతి, శ్రీవాణి వసంతకుమారి అశోక్ బసవరాజ్ మహేష్ శ్రీనివాస్ వేణుగోపాల్ పాల్గొన్నారు.

## టీఎస్ టిటిఎఫ్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్‌కు ఘన స్వాగతం

**ఆళ్లపల్లి జూలై 31 నినాదం న్యూస్**




బదిలీలు పదోన్నతుల ప్రక్రియలో భాగంగా ఇల్లందు మండలంలో పనిచేస్తున్న లావుడియా రాముదాసు నాయక్ మండల పరిధిలోని ఎంపీపీఎస్ బోడయికుంట పాఠశాలకు ఎల్‌ఎఫ్‌ఎల్ పదోన్నతిపై వచ్చి తను పాఠశాలలో పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ విషయం తెలుసుకున్న టీఎస్ టిటిఎఫ్ మండల అధ్యక్షులు ఇస్లావత్ నరేష్ ప్రధానోపాధ్యాయుడు రాందాస్ కి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మర్కోడు కాంప్లెక్స్ హెచ్‌ఎం బాబులాల్, ఎస్‌సిఆర్‌పి రవీందర్, పాతూరు హెడ్మాస్టర్ అశోక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మద్యం షాపులకు రక్షణ కవచంగా..
# బెల్టు షాపుల దందా..



- బహిరంగ మద్యపానంతో పెరుగుతున్న నేరాలు
- మామూళ్ల మత్తులో ఎక్సైజ్ శాఖ. పోలీస్ శాఖ అధికారులు

**కాటారం జూలై 31 నినాదం న్యూస్**
కాటారం మండలంలో బెల్ట్ షాపుల బరి తెగింపునకు అడ్డూఅదుపూ లేకుండా పోతోంది. వాడవాడలా వెలిసిన బెల్టుషాపులు ఎప్పుడూ అర్ధరాత్రి దాకా బార్లా తెరిచే ఉంటున్నాయి. మండల కేంద్రంలోని బెల్ షాపు ముందు ఎదుటే బహిరంగంగా మందుబాబులు మద్యం సేవిస్తున్నా పట్టించుకునే వారే లేరు. ఇక షాపుల నిర్వాహకుల విషయానికొస్తే ప్రతినెలా సొంత శాఖకు. సవతి శాఖకు. ఎలాగో మామూళ్లిస్తూనే ఉన్నాంకదా ఏమవుతుందిలే అనే దీమాతో పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్టు తెలుస్తోంది. బ్రాందీ షాపు ముందు కొందరు మందుబాబులు బహిరంగంగా మద్యం సేవి స్తుండటం గమనార్హం. ఆ దారి వెంట పాదచారులు భయాందోళనకు గురవుతున్నారు. ఎక్సైజ్ ఆఫీస్. పోలీస్ స్టేషన్. సమీపంలో బెల్ట్ షాపు నడపడం వెనుక అధికా రుల అండ దండలు ఉన్నాయనే తెలుస్తుంది. ఇక్కడి విద్యార్థులు, యువతపై చిన్నతనంలోనే మద్యానికి అలవాటై ఆసాంఘిక కార్యకలాపాలు నేరాలకు పాల్పడుతున్నారని పలువురు అభిప్రాయపడుతున్నారు. అతిగా మద్యం సేవించి వాహనాలు అతివేగంగా నడపడం ద్వారా ప్రమాదాలు జరిగి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఇది ఇలా ఉండగా కాటారం కేంద్రంలోని ఓ కిరాణం షాప్ లో మద్యం. దాని వెనకాల గంజాయి దందా..! జరుగుతున్నట్టు సమాచారం. ఇంత జరుగుతున్నా అధికారులెవరూ పట్టించుకోకపోవటం పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇక్కడి మద్యం షాపుల నిర్వహణపై పర్యవేక్షణ పెంచి వాటి నిర్వాహకులు నిబంధనలు పాటించేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

**సిండికేట్ మద్యం కాకుంటే పట్టుకోవటమే**
కాటారం కేంద్రంలో ఉన్న వైన్స్ నుండి కొనుగోలు చేసిన మద్యంకు ప్రత్యేకించి స్టిక్కర్లు వేస్తుండటంతో ఇతర ప్రాంతాల నుండి దిగుమతి చేసుకోవటం కష్టంగా మారింది. ఒక వేళ బెల్ట్ షాపుల వారు ఇతర ప్రాంతాల నుండి మద్యంను కొనుగోలు చేసి విక్రయాలు చేస్తు గుర్తించి మద్యంను లాక్కెళ్లటం జరుగుతుంది. ఇందు కోసం ప్రత్యేకంగా సిండికేట్ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసింది. స్టిక్కర్స్ లేని మద్యంను ఈ ప్రవేట్ సైన్యం గుర్తించి లాక్కుపోవటం గత కొంత కాలంగా జరుగుతున్నది. స్థానికంగా ఉన్న వైన్స్ నుండి మాత్రమే కొనుగోలు చేసిన మద్యంకు మాత్రమే సిండికేట్ వారు హామీని ఇస్తూ, ఇతర ప్రాంతాల నుండి తీసుకువచ్చే మద్యంను మాత్రంను అమ్మకుండా నిరోదించటం జరుగుతున్నది. ఇంతటితో ఆగని సిండికేట్ వారు బెల్ట్ షాపులకు మద్యంను అమ్మటం కోసం ప్రత్యేకంగా వాహ నాలు ఏర్పాటు చేసి రోజు వారి అమ్మకాలు చేస్తున్నారు.

**ఇందుకు మామూళ్లే కారణమా...?**
ఇంత పెద్ద ఎత్తున బెల్ట్ షాపులలో అధిక ధరలతో అమ్మకాలు చేయటం, సిండికేట్ ఇష్టారాజ్యంగా నడుస్తుందంటే ఇందుకు ఆయా శాఖలకు నెలసరి మామూళ్లు ఇస్తున్నారనే నిజం కనబడుతున్నది. ప్రభుత్వ నిభందనల ప్రకారం నడవాల్సిన వైన్స్ అందుకు విరుద్ధంగా నడవటం ఆయా శాఖలకు కనబడటం లేదా అనే ప్రశ్న తలెత్తుతున్నది. నెలసరి జీతంతో పాటు అదనంగా మామూళ్లు వస్తున్నందున సంబందిత శాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకుంటారని మద్యం ప్రియులు ఆరోపిస్తున్నారు.



**బెల్ట్ షాపులపై చర్యలు తీసుకుంటాం**
**- కృష్ణయ్య, ఎక్సైజ్ ఎస్సై కాటారం.**
బెల్ట్ షాపుల నిర్వాహములపై కఠిన చర్యలు తీసుకుంటాం. మద్యం షాపుల ముందు మందు సేవించడం. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం చట్టరీత్య నేరం అలా ప్రవర్తించిన వారిపై కేసులు విధిస్తాం. షాపు నిర్వాహకుల పై చర్యలు తీసుకుంటాం.

## దేశాన్ని అప్పుల మూటగా మార్చారు : సిపిఐ

**హుజూర్ నగర్, జూలై 31(నినాదం న్యూస్ )**
దేశాన్ని బిజెపి పాలకులు అప్పుల కుప్పగా మార్చారని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు లు అన్నారు. బుధవారం సూర్యపేట జిల్లా హుజూర్ నగర్‌లో సిపిఐ పట్టణ కౌన్సిల్ నిర్మాణ మహాసభ జక్కుల రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో 1947- 2014 వరకు కేంద్రంలోని ప్రభుత్వాలు 55 లక్షల కోట్లు అప్పు చేస్తే 2014- 2024 మధ్యకాలంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో 10 సంవత్సరాలలో అక్షరాల 135 లక్షల కోట్లు అప్పు చేశారన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బడ్జెట్ లో వివక్షత చూపారన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో తెలంగాణకు హామీ ఇచ్చిన 32 అంశాలను కేంద్ర బిజెపి ప్రభుత్వం పట్టించుకోకపోవడం తెలంగాణ ప్రజలను చిన్నచూపు చూడడమే అన్నారు. వివక్షత చూపుతున్న బిజెపి పాలకుల చర్యలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారన్నారు. తెలంగాణ నుండి ఎన్నికైన బిజెపి ప్రతినిధులు నిధుల వివక్షతపై కేంద్ర బిజెపి పెద్దలను నిలదీసి ప్రజల పక్షాన నిలబడాలన్నారు. దేశంలో, తెలంగాణలో సిపిఐ మొదటి నుండి



నిర్మాణాత్మకమైన పాత్రను పోషిస్తుందన్నారు. అన్ని వర్గాల ప్రజల సమస్యలపై, ఆకాంక్షలపై సిపిఐ నిరంతరం ఉద్యమాలు చేపడుతుందన్నారు. సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్,మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లేశ్వరి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి దొంతగాని సత్యనారాయణ, రాష్ట్ర కౌలు రైతు సంఘం కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణ,సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు యల్లావుల రమేష్, పట్టణ కార్యవర్గ సభ్యులు జక్కుల శ్రీను,జడ వెంకన్న, సోమ గాని కృష్ణ, ఇందిరాల వెంకటేశ్వర్లు, మామిడి వెంకయ్య, యల్లావుల ఉమా,సుందరి పద్మ, చక్రాల స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

## భూ సేకరణకు రైతులు సహకరించాలి

**- సబ్ కలెక్టర్ శ్రీదేవి**

**చింతపల్లి, జూలై 31 (నినాదం న్యూస్)**
డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా మండల కేంద్రంలో నిర్మించనున్న రిజర్వాయర్ నిర్మాణం పనుల కోసం రైతులు తమ భూములను ప్రభుత్వానికి ఇవ్వడానికి సహకరించాలని సబ్ కలెక్టర్ శ్రీదేవి కోరారు. మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో బుధవారం భూ నిర్వాసితులతో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. డిండి ఎత్తిపోతల పథకం అనే ప్రాజెక్టు నిర్మాణం కచ్చితంగా జరుగుతుందని, అందుకు రైతులు సహకరించాలని ఆమె కోరారు. రైతులు తమ అభిప్రాయాలను తమకు తెలియజేసినట్లయితే ఉన్నత అధికారులకు అందిస్తామని ఆమె తెలిపారు. ప్రభుత్వం ఎకరానికి 12 లక్షల రూపాయలను ఇవ్వడానికి సిద్ధంగా ఉందని, అందుకు ఒప్పుకున్న రైతులు తమ అంగీకారాన్ని తెలియజేయాలని లేదా తమ అభిప్రాయాలను తెలియజేయాలని ఆమె కోరారు. గతంలో ఐదు లక్షల 15 వేల రూపాయల అవార్డు ప్రకటించిన రైతులకు కూడా న్యాయం చేయాలనే దృక్పథంతో జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి సుముఖంగా ఉన్నారని ఆమె తెలియజేశారు. అయితే ప్రస్తుతం 12 లక్షల రూపాయలను తీసుకోవడానికి ముందుకు వచ్చే రైతులు తమ అంగీకారాన్ని తెలియజేస్తూ ప్రభుత్వానికి డిక్లరేషన్ ఇవ్వాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా రైతులు



తమ డిమాండ్లను తెలియజేస్తూ ఎకరానికి 50 లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని, లేదా భూమికి భూమి ఇవ్వాలని, భూములను కోల్పోయిన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలతో పాటు , ఇంటికో ఉద్యోగం ఇప్పించాలని, ప్రాజెక్టు కింద నష్టపోయిన ప్రతి ఒక్కరికి సమాన నష్టపరిహారం చెల్లించాలని రైతులు డిమాండ్ చేశారు. రైతుల డిమాండ్లను జిల్లా కలెక్టర్‌కు తెలియజేస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ యాదన్ కుమార్, డి ఈ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థినికి ల్యాప్ టాప్ అందజేత

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జులై 31 (నినాదం న్యూస్)**
సూర్యాపేట జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం సేవలు మరువలేనివని మాజీమంత్రి సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జి రాం రెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రానికి చెందిన నిరుపేద విద్యార్థిని పన్నాల మహాలక్ష్మికి 50 వేల రూపాయల ల్యాప్ టాప్‌ను అందజేశారు. విద్యార్థిని భవిష్యత్తులో అత్యున్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం రెడ్డి సంక్షేమ సంఘం నాయకులను అభినందించారు. ఏఐసీసీ సభ్యుడు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వేణారెడ్డి, సూర్యాపేట జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు గోదాల రంగారెడ్డి సునీల్ రెడ్డి పాల్గొన్నారు.



## ఘనంగా ఎంపీడీవో నాగేశ్వరరావు పదవీ విరమణ

**సన్మాన కార్యక్రమానికి హాజరైన పలువురు ప్రముఖులు - ఎంపీడీవో నాగేశ్వరరావు సేవలను కొనియాడిన నాయకులు**






**కోదాడ, జూలై 31 (నినాదం న్యూస్):**
అనంతగిరి ఎంపీడీవో తుమ్మల నాగేశ్వరరావు పదవి విరమణ సన్మాన కార్యక్రమం కోదాడ పట్టణంలోని ఏఆర్ ఏఆర్ ఫంక్షన్ హాల్ నందు బుధవారం మండల పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ డెలిగేట్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఎంపీడీవో నాగేశ్వరరావు అనంతగిరి నూతనంగా మండలం ఏర్పడిన నాటి నుండి మండల అభివృద్ధిలో ఆయన చేసిన సేవ మరువలేనిది అన్నారు. నాటినుండి అధికారులను ప్రజాప్రతినిధులను సమన్వయ పరుచుకుంటూ మండల ప్రజలకు వేగవంతమైన పనులను అందించారన్నారు. వారు చేసిన సేవలకు ప్రభుత్వం సైతం గుర్తింపు తీసుకువచ్చి అనేక సత్కారాలను అందించిందన్నారు. ఉద్యోగులకు పదవి విరమణ తప్పనిసరిని, భవిష్యత్తులో ప్రశాంతమైన జీవితం గడపాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నాగేశ్వరరావు దంపతులను కార్యదర్శులు సిబ్బంది ఘనంగా సత్కరించి కేక్ కట్ చేయించారు. అనంతరం ఎంపీడీవో నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ సన్మాన కార్యక్రమం ఎంత ఘనంగా నిర్వహించిన నా తోటి పంచాయతీ కార్యదర్శులు మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బందికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఒక్కరి సహకారంతోటే నేను దిగ్విజయవంతంగా నా సర్వీస్ పూర్తి చేశాను అన్నారు. మండల ప్రజలు ప్రజాప్రతినిధులు వివిధ కుల సంఘాలు పత్రిక మిత్రులు సైతం నాకు సహకరించారని అన్నారు. నేను ప్రజలకు వేగవంతంగా పనిచేసేందుకు ఏ సమయంలో ఫోన్ చేసిన వెంటనే స్పందించి, పనిచేసిన



కార్యాలయంలోని కంప్యూటర్ ఆపరేటర్ లు ఎలేశ్వరరావు, కరుణ్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఇరువురి కంప్యూటర్ ఆపరేటర్లను ఎంపీడీవో నాగేశ్వరరావు దంపతులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికను కాపాడాలి

**- ఎమ్మార్వోకు విశ్వబ్రాహ్మణుల వినతి**



**కోదాడ,జూలై 31 (నినాదం న్యూస్):**
విశ్వబ్రాహ్మణుల కులస్తుల కోసం కేటాయించిన స్మశాన వాటిక స్థలాన్ని కబ్జా చేసి వ్యవసాయం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని తక్షణమే స్పందించి స్మశాన వాటిక కబ్జాకు గురికాకుండా కాపాడాలని అనంతగిరి మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన విశ్వబ్రాహ్మణ కులస్తులు బుధవారం సంతకలతో కూడిన వినతిపత్రం రెవిన్యూ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ శ్రీధర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 1970 సంవత్సరం గ్రామంలో సర్వేనెంబర్ 236 లో గ్రామ ప్రజలు మా పూర్వీకులకు మా కులానికి స్మశాన వాటిక నిమిత్తం 0.30 గుంటల భూమిని కేటాయించారని తెలిపారు. కానీ ఆ భూమిని ఆక్రమించి, సమాధులను జెసిబి సహాయంతో ధ్వంసం చేసి వ్యవసాయం చేసేందుకు గ్రామానికి చెందిన వాడకొప్పుల రామలింగం ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. సదరు వ్యక్తి 2009లో సైతం ఇదే తరహాలో స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించగా అప్పటి ఎమ్మార్వో కు ఫిర్యాదు చేయడంతో వారు హెచ్చరికలు జారీ చేయడంతో తన ప్రయత్నం మానుకున్నాడని తిరిగి మరల స్థలాన్ని, ఆక్రమించాడని తక్షణమే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

## నిరుపేద కుటుంబానికి బియ్యం అందజేత



**చౌటుప్పల్ జులై 31(నినాదం న్యూస్)**
చౌటుప్పల్ మండలం రెడ్డిబావి గ్రామానికి చెందిన జక్కల రమేష్ యాదవ్ (45) ఆరోగ్య సమస్యలతో గత 9 రోజుల క్రితం మరణించడం జరిగింది. నిరుపేద కుటుంబానికి చెందిన రమేష్ కుటుంబానికి 50 కిలోల బియ్యం అందచేసిన గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నందగిరి పరమేష్ అనంతరం వారు మాట్లాడుతూ చిన్న వయసులోనే రమేష్ చనిపోవడం బాధాకరం, రమేష్ ది నిరుపేద కుటుంబం అని, ఆ కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగాపురం వెంకటేశం,రాసాల వెంకటేశం జక్కల మహేష్,నందగిరి సురేష్, గంగపుర అంజయ్య, జక్కల శంకర్, గుండ్లపల్లి స్టాలిన్ జక్కల అంజయ్య, పిసాటి శేఖర్ రెడ్డి, నందగిరి బుచ్చయ్య,పిసాటి లచ్చిరెడ్డి, నూకల శివ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకోవాలి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జులై 31 (నినాదం న్యూస్)**
విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ అన్నారు. బుధవారం సూర్యాపేట పట్టణంలోని గిరి నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, హనుమాన్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. పాఠశాలలో స్టాఫ్ రూమ్ అటెండెన్స్ రిజిస్టర్ ను పాఠశాల గదులను పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను చేరాలని సూచించారు . అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఔట్ పేషెంట్ రిజిస్టర్ ను తనిఖీ చేశారు. రోగులకు నాణ్యమైన వైద్య సేవలను అందించాలని సూచించారు.



# ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పదు: సిపి కల్మేశ్వర్ సింగెనవర్



నిజామాబాద్ ప్రతినిధి, జులై 31 (నినాదం న్యూస్) : . ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పక ఉంటుందని, వారు డిపార్ట్‌మెంట్ కు చేసిన సేవలు ఎంతో ఘననీయమని పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ సింగెనవర్ అన్నారు. బుధవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పదవి విరమణ చేసిన సిబ్బందికి శాలువలతో సత్కరించి సర్టిఫికేటు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. జాన్కంపేట్ సి.టి.సి ఎస్.ఐ ఎ. దేవ్ రావ్, పోలీస్ కంట్రోల్ రూమ్ ఎస్సై డి.మహేంధర్, పోలీస్ కంట్రోల్ రూమ్ ఎస్.ఐ. ఎస్. గ్యాన్ సింగ్, 5వ టౌన్ ఎఎస్సై సత్యానంద్ లు పదవి విరమణ చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ సింగెనవర్ మాట్లాడుతూ పోలీస్ శాఖలో ఎంతో పని ఒత్తిడితో విధులు నిర్వహించి ఎలాంటి రిమార్కు లేకుండా పదవివిరమణ చేయడం ఎంతో గొప్ప విషయమన్నారు పదవి విరమణ అనంతరము మీకు ఎలాంటి అవసరం వచ్చిన మీకు ఎల్లవేళల సహయపడుతామని మీరు మరియు మీ కుటుంభ సభ్యులు అయురారోగ్యాలతో ఉండాలని, మీ పిల్లల భవిష్యత్తు బాగుండాలని ఆకాంక్షించారు. ఈ వీడ్కోళ్లు సందర్భంగా అదనపు డి.సి.పి (అడ్మిన్) బి. కోటేశ్వరరావు, ఎ.ఓ శ్రీనివాస్, ఆఫీస్ సూపరింటెండెంటు శంకర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం, జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ,షకీల్ పాషా , వారి కుటుంబ సభ్యులు హాజరయ్యారు.

## రోడ్డు విస్తరణ పనుల నివేదికలు వెంటనే అందజేయాలి

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి జిల్లా ప్రతినిధి జులై 31 (నినాదం న్యూస్)** జిల్లాలోని వివిధ రోడ్లు, రోడ్డు విస్తరణకు సంబంధిన సమస్యలు ఉంటే నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.బుధవారం మధ్యాహ్నం కలెక్టర్ తన ఛాంబర్ లో రోడ్లు భవనాల ఇంజనీరింగ్ అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారి, మున్సిపల్ కమిషనర్ తో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో రోడ్లు మరమ్మతులు, రోడ్డు విస్తరణకు ఉన్న ఆటంకాలు, ఇబ్బందుల పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వయా బిజినేపల్లి హైదారాబాద్ రోడ్డు, పాన్ గల్ రోడ్డు, పెబ్బేరు రోడ్డు, మరమ్మతులు, విస్తరణ పనులకు ఉన్న ఇబ్బందులు, ఆటంకాలపై నివేదిక ఇస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. చిన్న చిన్న ఆటంకాలను అధిగమించి పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మిగిలిన సమస్యలు ఉంటే ప్రతిపాదనలు సిద్ధం చేసి ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, రోడ్లు భవనాల శాఖ కార్యనిర్వహక ఇంజనీరు దేశ్యా నాయక్, మున్సిపల్ కమిషనర్ పూర్ణ చందర్, టౌన్ ప్లానింగ్ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట మార్కెట్ కమిటీ చైర్మన్ రేసులో అరికిళ్ల స్రవంతి

- ప్రొఫెసర్ కోదండరాం ఆశీస్సులతో బరిలోకి..
- చైర్మన్ బరిలో పలువురు ఆశావహులు




**జమ్మికుంట, జులై 31 (నినాదం న్యూస్):** జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పీఠం కోసం తీవ్ర పోటీనెలకొంది. చైర్మన్ పదవి కోసం పలువురు ఆశావహులు ఎవరి ప్రయత్నాల్లో వారు ఉన్నారు. ఈక్రమంలోనే సరికొత్త సమీకరణాలు తెరమీదకు వస్తున్నాయి. అధికార కాంగ్రెస్‌తో ఉన్న పొత్తులో భాగంగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పీఠం టీజేఎస్‌కు కేటా యించాలనే కోరుతున్నట్టు తెలుస్తున్నది.కాంగ్రెస్ గెలుపు కోసం కీలక భూమిక పోషించిన ప్రొఫెసర్ కోదండరాం (తెలంగాణ జన సమితి) టీజేఎస్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉన్న జమ్మికుంట పట్టణానికి చెందిన అరికిల్ల స్రవంతి మార్కెట్ చైర్ పర్సన్ పదవిని ఆశిస్తున్నారు. తెలంగాణ జనసమితి (టీజేఎస్) పార్టీ ఆవిర్భావం నుంచి తెలంగాణ ఉద్యమసారథి ప్రొఫెసర్ కోదండరాం అడుగుజాడల్లో నడుస్తూ కార్యకర్త స్థాయి నుండి జిల్లా కమిటీ సభ్యురాలుగా,రాష్ట్ర మహిళా విభాగం కో కన్వీనర్‌గా ప్రస్తుతం జన సమితి మహిళా విభాగానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. జిల్లాలో జనసమితి పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేసిన స్రవంతి.. గత రెండు సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేశారు. టీజేఎస్ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు అండదండలు, ప్రోత్సాహంతో స్రవంతి జనస మితి పార్టీలో కార్యకర్త స్థాయి నుండి జన సమితి మహిళా విభాగానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్థాయికి ఎదిగారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో కుదిరిన పొత్తులో భాగంగా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పని చేసిన జనసమితి పార్టీకి పొత్తులో భాగంగా కొన్ని నామినెటేడ్ స్థానాలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఒప్పుకున్నది. కాంగ్రెస్ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న జనసమితి పార్టీకి సముచిత స్థానం ఇవ్వాలని ఆ పార్టీ లీడర్లు కోరుతున్నారు.ఈ నేపథ్యంలో కరీంనగర్ జిల్లాలో కీలకంగా ఉన్న స్రవంతి జమ్మికుంట మార్కెట్ చైర్మన్ పదవి ఆశిస్తున్నట్టు సమాచారం. రాజకీయ చైతన్యం కలిగి ఉండి.. విద్యావంతురాలిగా ఉన్న ఆమెకు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పదవిని అప్పగించినట్లయితే సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారనే ఆ పార్టీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

## ట్రాఫిక్ నియమాలు పాటించక పోవడం వల్లే ప్రమాదాలు

### రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజలు భాగస్వామ్యం కావాలి.

### జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్



**జగిత్యాల, జులై 31(నినాదం న్యూస్):** ట్రాఫిక్ నియమాలు పాటించడం వల్లే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని, రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజలు భాగస్వామ్యం కావాలి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఓల్డ్ బస్టాండ్ లో హెల్మెట్ అవగాహన బైక్ ర్యాలీని జిల్లా ఎస్పీ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతోందని, పోలీస్ శాఖ ఎన్ని చర్యలు చేపట్టిన ప్రజలు కుడా భాగస్వామ్యం అయితేనే ప్రమాదాలను పూర్తిగా నివారించగలమని అన్నారు. జిల్లాలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో హెల్మెట్ ఆవశ్యకత, సీట్ బెల్ట్ ధరించడం, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం ,డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్ స్పీడింగ్, సిగ్నల్ జంపింగ్ చేయడం, లెఫ్ట్ సైడ్ నుంచి ఓవర్ టేక్ చేయడం వీటి పైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింద అని అన్నారు.జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లా స్థాయిలో ఒక ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి ఆధ్వర్యంలో డిస్టిక్ రోడ్ సేఫ్టీ బ్యూరోని ప్రారంభించి ఇతర శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటు రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. తరుచుగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను ఈ విభాగం పరిశీలించి రోడ్డు ప్రమాదాలకు గల కారణాలు, నివారణకు తీసుకోవాల్సిన చర్యలు పై ఈ విభాగం అధికారులు నివేధిక అందజేస్తారని అన్నారు. జిల్లా లో ఉన్న 44 బ్లాక్ స్పాట్స్(ప్రమాదాలు అధికముగా జరుగు ప్రదేశాలు) ను పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి ప్రభుత్వ శాఖల సమన్వయంతో ప్రమాదాల నివరణ పై దృష్టి సారిస్తునామని అన్నారు. వాహనదారులు ఎట్టి పరిస్థితుల్లో వీలైనం తవరకు తక్కువ వేగంతో వాహనాలు నడపాలని, ట్రాఫిక్ నియమాలు పాటిం చాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, ట్రాఫిక్ నియమాలను పాటించి ప్రజలు పోలీసులకు సహకరించాలని సూచించారు.ఈ సందర్భంగా వాహన దారులకు హెల్మెట్ లను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ రఘు చందర్, టౌన్ ఇన్స్పెక్టర్ వేణు గోపాల్, ఎస్ఐలు తిరుపతి, సుదీర్ రావు ట్రాఫిక్ ఎస్.ఐలు రామచంద్రం,మల్లేష్ , ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల పేరు చెప్పి యథేచ్ఛగా మట్టి తరలింపు

అక్రమ మట్టి తరలింపుకు మహబూబ్ నగర్ అర్బన్ మండలం అడ్డగా మారిందనే విమర్శలు వెలువెత్తుతున్నాయి. అక్రమంగా మట్టిని తరలించి అక్రమ సంపాధనకు పాల్పడుతున్న అక్రమార్కులకు స్థానిక రెవెన్యూ అధికారులే గుట్టు చప్పుడు కాకుండా సహకరిస్తున్నారనే విమర్శలు వెలువెత్తుతున్నాయి. స్థానిక రెవెన్యూ అధికారులే మట్టిని తరలించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని స్థానిక అధికారుల పేరు చెప్పుకుంటూ అక్రమ మట్టి తరలింపునకు అక్రమార్కులు ముందుకు వెళు_న్నరనే విషయం బహిరంగా రహస్యమే. కాగా ఇలా మట్టి తరలింపుపై ఫిర్యాదులు వచ్చిన వారిపై చర్యలు తీసుకునేందుకు స్థానిక రెవెన్యూ అధికారులు వెనుకంజ వేస్తున్నారనే ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. దీంతో మట్టి తరలింపు వ్యవహారంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

- ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో, జూలై 31, (నినాదం న్యూస్)

- **వాహనాలు పట్టుబడినా మీడియాకు వెల్లడించని రెవెన్యూ అధికారులు**
- **రెవెన్యూ అధికారుల కనుసన్నల్లోనే మట్టి తరలింపు ?**
- **మహబూబ్నగర్ అర్బన్ మండలం పరిధిలో మట్టి తరలింపుపై విమర్శలు**

**అయ్యప్ప కొండపై దర్జాగా మట్టి తవ్వకాలు ?**

జిల్లా కేంద్రంలోని ఎనుగొండ శివారులో పద్మవతికాలనీ సమీపంలోని అయ్యప్ప స్వామి దేవాలయానికి వెళ్లే దారిలో గత కొద్దికాలంగా ఎలాంటి అనుమతులు లేకుండా భారీ వాహనాలతో తవ్వకాలు జరుపుతూ వాహనాల ద్వారా ఇతర ప్రాంతాలకు మట్టిని తరలిస్తు అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. ఇట్టి విషయంపై బుధవారం సమాచారం అందుకున్న రెవెన్యూ అధికారులు దిద్దుబాటు చర్యలకు అలస్యంగా దిగారు. కాగా స్థానిక రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఇతర సిబ్బంది మట్టి తరలింపు ప్రాంతానికి చేరుకుని మట్టిని తవ్వే వాహనాలు, మట్టిని తరలించే వాహానాలను పట్టుకని వాటి యజమానులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో తెలుపకుండా సాయంత్రం దాకా మీడియాకు సమాచారం ఇవ్వకపోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పట్టుబడిన వాహన యాజమానులపై చర్యలు తీసుకుంటారా లేక వదిలివేస్తారనే విషయాన్ని వేచిచూడా ల్సిందే. ఇక్కడే కాకుండా ఎనుగొండ, ధర్మాపూర్, ఎదిర, చిన్నదర్పల్లి, బోయపల్లి, అల్లిపూర్ శివారు ప్రాంతాల్లో పగలు, రాత్రి తేడా లేకుండా యథేచ్ఛగా మట్టిని తరలిస్తున్న కూడా స్థానిక రెవెన్యూ అధికా రులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నరనే ఆరోపణలు ఉన్నాయి.



**మట్టిని తరలించకుండా ప్రత్యేక టీంలు ఏర్పాటు చేస్తాం ..**

**-ఘన్సిరాం, మహబూబ్ నగర్ అర్బన్ తహసిల్దార్**

ప్రభుత్వ భూముల్లో మట్టిని అక్రమంగా తరలించకుండా ప్రత్యేక టీంలు ఏర్పాటు చేస్తాం. అయ్యప్ప గుట్టపై మట్టిని తరలిం చకుండా బుధవారం మా సిబ్బందిని పంపించి ఆపేశాం.

# అంతర్రాష్ట్ర కోళ్ల దొంగల ముఠా అరెస్ట్ : పెద్దపల్లి ఏసిపి కృష్ణ





**సుల్తానాబాద్, జూలై 31 (నినాదం న్యూస్):** అంతర్రాష్ట్ర దొంగల ముఠా సభ్యులు ఆంధ్ర, తె లంగాణ రాష్ట్రాలలో పందెం కోళ్ల దొంగతనాలు చేస్తూ జైలు జీవితం గడపడం తిరిగి వచ్చి మళ్లీ పందెం కోళ్ల దొంగతనాలు చేయడమే వృత్తిగా ఎంచుకున్న నిందితుల వివరాలను పెద్దపల్లి ఏ సిపి గజ్జి కృష్ణ, వివరించారు. బుధవారం సుల్తా నాబాద్ పోలీస్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జూలై 26 తేదీన సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామానికి చెందిన చీటీ సతీష్ రావుకు చెందిన 22 నాటు కోళ్లను దొంగలించారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు రామగుండం సిపి శ్రీనివాసులు, పెద్దపల్లి డిసిపి చేతన, ఆదేశాల మేరకు సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి, ఆధ్వర్యంలో ఎస్సై నరేష్ కుమార్, బృందం చాకచక్యంగా నిందితులను అదుపులోకి తీసుకున్నారని వివరించారు. నిందితులు మేచర్ల ఏసుబాబు (38) సం బీసీ కాలనీ పరిటాల కంచికచర్ల మండలం ఎన్టీఆర్ జిల్లా. గ్యార విష్ణు (26) సం గోకరాజు పల్లి కాలనీ వీర్లపాడు మండలం ఎన్టీఆర్ జిల్లా. మేచర్ల కిషోర్ (38) సం బీసీ కాలనీ జిమ్మవరం వీర్లపాడు మండలం ఎన్టీఆర్ జిల్లా. ముగ్గురిపై గతంలో 7 కోళ్ల దొంగతనం కేసులు నమోద య్యాయని దొంగతనాన్ని వృత్తిగా ఎంచుకున్న వీరు ఆంధ్ర తెలంగాణ ప్రాంతాలలో పగలు రెక్కి నిర్వహించి రాత్రి సమయంలో దొంగతనాలకు పాల్పడుతూ విక్రయించగా వచ్చిన డబ్బులతో జల్సాలు చేయడం వృత్తిగా ఎంచుకున్నారని వివరించారు. దొంగలించిన కోళ్లను దొంగలకు చెందిన షిఫ్ట్ కార్ లో విక్రయించేందుకు నిందితులు వెళుతుండగా నూతన టెక్నాలజీని వినియోగించి ఈరోజు ఉదయం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నిందితుల తో పాటు 22 నాటు కోళ్లను అదుపులోకి తీసు కున్నామని వివరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్‌కు తరలిం చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రావణ్ కుమార్లతోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. నిందితులను అదుపులోకి తీసుకునేందుకు చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సై నరేష్ కు మార్, ఏఎస్ఐ తిరుపతి, హెడ్ కానిస్టేబుల్ సుధాకర్, కానిస్టేబుల్ తిరుపతి నాయక్, రమేష్, రాజకుమార్, రమేష్,లను అభినందిస్తూ రివా ర్డులు అందించారు.

### గన్నేరువరం పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన

# సీపీ అభిషేక్ మొహంతి



**కరీంనగర్, జులై 31(నినాదం న్యూస్ ):** కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని గన్నేరువరం పోలీస్ స్టేషన్ ను బుధవారంనాడు కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి, ఐపీఎస్ తనిఖీ చేసారు. పోలీస్ స్టేషన్ లో గల పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. దేశ వ్యాప్తంగా ప్రవేశపెట్టబడిన నూతన చట్టాల అమలు జరిగేలా చూడాలన్నారు.సైబర్ నేరాల బారిన పడకుండా పరిధి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామ ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. పెండింగ్ వారెంట్ల అమలు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలపై చర్చించారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను బ్లాక్ హొల్స్ గా గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు. గంజాయి రవాణా, అక్రమ ఇసుక రవాణా పి.డి.ఎస్. బియ్యం, పేకాట స్థావరాలను గుర్తించి ఆడేవారిని పట్టుకోవడం, వంటి వాటిని గుర్తించి తగిన కేసులు నమోదు చేసి, వాటిపై ఉక్కుపాదం మోపాలన్నారు. ఈ కార్యక్రమంలో గన్నేరువరం పోలీస్ స్టేషన్ ఎస్సై నరేష్ ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## యువ కళోత్సవ్ పోస్టర్ల ఆవిష్కరించిన ట్రస్మ అధ్యక్షుడు నిత్యనందం



**నిజామాబాద్ ప్రతినిధి,జులై 31 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ డిస్ట్రిక్ట్ డాన్స్ అసోసియేషన్ , తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఆగస్టు 17న యువ కళోత్సవ్ – 2024 (జిల్లా స్థాయి సాంస్కృతిక కార్యక్రమం) పోస్టర్లను బుధవారం ట్రస్మ జిల్లా అధ్యక్షుడు నిత్యనందం చేతుల మీదుగా ఆవిష్కరించారు కళలు, సంస్కృతి సంప్రదాయాలు దేశ భక్తి నేటి యువతలో పెంపోందించే దిశగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని నిజామాబాద్ డిస్ట్రిక్ట్ డాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తోగటి ఆనంద్ బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి తోట సతీష్, గౌరవ సలహాదారులు డా.మద్దుకూరి సాయిబాబు, పసునూరి వినయ్ కుమార్, ఉపాధ్యక్షులు తోట ప్రశాంత్, ఈ.సి మెంబర్ సిద్ధు, కార్యవర్గ సభ్యులు చందు, అంకుష్,రఘు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి దాసరి ఉష పరామర్శ

### బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకురాలు దాసరి ఉష...



**సుల్తానాబాద్, జూలై 31 (నినాదం న్యూస్):** సుల్తానాబాద్ మండలం చిన్నకల్వల గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన వృద్ధురాలు లో కిని ఎల్లమ్మ(60)గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా,విషయం తెలుసుకు న్న పెద్దపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు దాసరి ఉష బాధిత కుటుంబాన్ని పరామర్శించి, 25 కిలోల బియ్యం స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు అందజేశారు.ఈ కార్య క్రమంలో గ్రామ ఎంపీటీసీ గుర్రం సంపత్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు గుర్రం హరీ ష్, గుర్రం సాయివంశీ,ఎనగందుల అనిల్, కల్వ ల శ్రావణ్,లోకిని పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

## సమీకృత మార్కెట్ భవనాలను సత్వరమే ఉపయోగంలోకి తేవాలి

### జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి జిల్లా ప్రతినిధి జులై 31 (నినాదం న్యూస్)** కోట్ల రూపాయలు వెచ్చించి అన్ని సదుపాయాలతో నిర్మించిన ఆధునిక సమీకృత మార్కెట్, వే సైడ్ మార్కెట్ భవనాలను ఉపయోగంలోకి తెచ్చేందుకు సత్వర చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం పెబ్బేరు రోడ్డులో 1.6 ఎకరాల స్థలంలో రూ. 2.80 కోట్ల వ్యయంతో నిర్మించిన ఆధునిక వే సైడ్ మార్కెట్ ను అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి పరిశీలించారు. 78 షాపుల తో పాటు మరుగుదొడ్లు, క్యాంటీన్, తాగు నీరు, ఫ్యాన్‌లు, పిల్లలు ఆదుకునేందుకు ఆట స్థలం వంటి సకల సదుపాయాలతో నిర్మించిన వే సైడ్ మార్కెట్ ను సద్వినియోగం చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని మార్కెటింగ్ శాఖ అధికారి, మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. హోల్ సేల్ కూరగాయలు అమ్మే వ్యాపారులు, రైతులు స్వయంగా పండించిన కూరగాయలు, పళ్ళు అమ్ముకునే వారికి ఈ వే సైడ్ మార్కెట్ లో ఉచితంగా షాపులు కేటాయించాలని సూచించారు. ఇక నుండి వనపర్తి పట్టణంలో రోడ్డు పక్కన హోల్ సెల్ కూరగాయలు అమ్మడానికి వీలు లేదని, కూరగాయలు అమ్మే సంఘాల వారితో మాట్లాడి వే సైడ్ మార్కెట్ కు తరలించాలని చెప్పారు. వాచ్ మెన్ తో పాటు, ఎప్పటికప్పుడు పరిసరాలు శుభ్రం చేసేందుకు లేబర్ ను పెట్టాల్సిందిగా మార్కెటింగ్ అధికారిని ఆదేశించారు. అనంతరం పట్టణంలో రూ. 19.50 కోట్ల వ్యయంతో 2.4 ఎకరాల స్థలంలో అత్యాధునికమైన పద్ధతిలో నిర్మించిన సమీకృత మార్కెట్ భవనాన్ని సందర్శించారు. కూరగాయలు, పళ్ళు రిటైల్ గా అమ్మే వ్యాపారులకు ఈ షాపులు ఉచితంగా కేటాయించాలని అధికారులను ఆదేశించారు. మటన్, చికెన్ వ్యాపారస్తులు బయట అమ్ముకోకుండ సమీకృత మార్కెట్ లో అన్ని సదుపాయాలతో నిర్మించిన షాపులను కేటాయించాలని సూచించారు. అదేవిధంగా దాదాపు 81 షాపులు ఉన్నాయని వాటిని మార్కెట్ విలువ ఆధారంగా ఆయా వ్యాపారాలు చేసుకునేందుకు షాపులు అగ్రిమెంట్ చేసుకొని కేటాయించాలసి ఆదేశించారు. అదేవిధంగా సూపర్ మార్కెట్ ఏర్పాటుకు చాలా అనువైన సదుపాయాలు ఉన్నందున ఆసక్తి ఉన్న సూపర్ మార్కెట్ వ్యాపారులకు రెంటల్ బెస్ అగ్రిమెంట్ చేసుకొని ఇవ్వాల్సిందిగా సూచించారు.కూరగాయలు అమ్మే వ్యాపారులు, పళ్ళు అమ్మే వారు, రోడ్డు పై వ్యాపారాలు చేసే వారితో మాట్లాడి వారికి అవసరమైన షాపులు కేటాయించి సమీకృత మార్కెట్ ను అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.సురవరం సాహితీ కళాభవన్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్ అందులో అవసరమైన ఫర్నిచర్, ఇతర సదుపాయాల ఏర్పాటుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జిల్లా మార్కెటింగ్ అధికారి స్వరన్ సింగ్, మున్సిపల్ కమిషనర్ పూర్ణ చందర్, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పంచాయతీ రాజ్ కార్యనిర్వహక ఇంజనీర్ మల్లయ్య, ఇతర అధికారులు, సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు

# డెంగ్యూ పట్ల అప్రమత్తంగా ఉండాలి..

- సమయపాల పాటించని అధికారులు సస్పెండ్
- జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్.
- జిల్లా స్థాయి మండల వైద్యాధికారి అధికారులు సమీక్ష సమావేశంలో పాల్గొన్న కలెక్టర్




**జగిత్యాల, జూలై 31(నినాదం న్యూస్):** జిల్లాల ప్రబలుతున్న డెంగ్యూ పట్ల వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తంగా వివరించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. కలెక్టరేట్ ఆడిటోరియం, ఎంపీఓ ఎంపీడీవో, మండల వైద్యాధిక రి, పీ హెచ్ సి ఆశ వర్కర్ సూపర్వైజర్లతో, సమీక్ష నిర్వహించారు.జిల్లా వ్యాప్తంగా మండలంలో వారీగా సీజన్ వ్యాధుల పట్ల డెంగ్యూ కేసులపై మండల ప్రాథమిక ఆసుపత్రిలో నమోదైన డెంగ్యూ ఫీవర్ కేసులపై ఆర తీశారు. క్షేత్రస్థాయిలో కేసులు వివరాలు తెలుసుకున్నారు ప్రతి గ్రామంలో ఆశ వర్కర్ ఇంటింటికి తిరిగి ఫీవర్ సర్వే చేయాలని, గ్రామ పంచాయతీలు చెత్త ట్రాక్టర్లు ఇంటింటికి తిరిగి చెత్తను సేకరించాలని డ్రైనేజీ వ్యవస్థను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని డ్రైనేజీ శానిటేషన్ నిత్యం జరపాలని పంచాయతీ సెక్రెటరీ గ్రామాలు పరిశుభ్రత పై క్షేత్రస్థాయిలో మెరుగుపరచాలని సూచించారు.కొడిమ్యాల, కథలాపూరు, కిలాగడ్డ, పి హెచ్ సి, 80 డెంగ్యూ కేసులు నమోదయ్యాయి తెలిపారు.క్షేత్రస్థాయిలో ఫీవర్ సర్వే చేయాలని ఫీవర్ వచ్చిన వారికి తక్షణమే పరీక్షలు నిర్వహించాలని. డెంగ్యూ కేసులపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఎంపీడీవో, యం పీ ఓ అందరూ కచ్చితంగా పంచాయతీ సెక్రటరీలు సమయపాలన పాటించాలి ఆదేశాలు ఇచ్చారు.సమయానికి రాని పంచాయతీ సెక్రెటరీలపై సస్పెండ్ చేయాలని ఎంపీడీవోలకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమములో అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి, డిపిఓ, రఘువరన్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి హాకీ పోటీలకు అల్ఫోర్స్ విద్యార్థి ఎంపిక



**కరీంనగర్, జులై 31(నినాదం న్యూస్):** ప్రపంచ క్రీడల్లో హాకికి ప్రత్యేక గుర్తింపు ఉందని చాలా సాధన అవసరమని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాఎవి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థికి ప్రశంసా పత్రము రావడంపట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక విలేకరుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వారు మాట్లాడుతూ, మనం దేశంలో మేజర్ ధ్యాన్చంద్ చాలా కృషి చేసారని వారు అందించిన తోడ్పాటు చాలా అమూల్యమైనదని చెప్పారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో హాకికి చాలా డిమాండ్ ఉన్నదని ఎందుకంటే ఈ క్రీడలో వివిధ రకాల సూచనలు ఉంటాయని చెప్పారు. ఈ క్రీడలో పాల్గొనే వారికి చాలా మేధస్సు ఉంటుం దని విషయ పరిజ్ఞానం పెంపెందించుకునే అవకాశం చాలా ఉంటుందని చెప్పారు. హాకీ క్రీడ ద్వారా శరీరం అంతయు చాలా బాగా ఉంటుందని క్రీడ ఆడే శక్తి సామర్థం చాలా గొప్పగా పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. విద్యార్థులకు వారి తల్లిదండ్రులు చాలా రకాలుగా ప్రోత్సహం అందించాలని కోరారు. ఈ క్రమంలో ఈ నెల 16 నుండి 20వ తేది వరకు కేరళా లోని కొల్లం ప్రాంతంలో నిర్వహించినటువంటి జూని యర్ హాకీ పోటీలలో పాఠశాలకు చెందిన టి. శశాంక్, 10వ తరగతి అద్భుతంగా ఆడి ప్రేక్షకుల మన్ననలను పొందడమే కాకుండా టీమ్ సభ్యుల్లో ఒకడైన అతనికి కాంస్య పతకాన్ని ప్రదానం చేయడమే కాకుండా మెరిట్ సర్టిఫికెట్ ప్రధానం చేయడం జరిగిందని చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం,కోచ్లు విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్పర్సన్కు ఆహ్వానం



**జగిత్యాల,జూలై 31(నినాదం న్యూస్):** జిల్లా కేంద్రంలోని వాల్మీకి ఆవాసం - సేవా భారతి నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతికి వారి నివాసంలో కలిసి వాల్మీకి ఆవాసం సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేశారు. కార్యక్రమంలో వాల్మీకి ఆవాసం, సేవా భారతి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గీతా కార్మికునికి జక్కే వీరస్వామి గౌడ్ పరామర్శ



**జమ్మికుంట, జులై 31 (నినాదం న్యూస్):** ఇల్లందకుంట మండలం లోని సీరిసేడు గ్రామానికి చెందిన గీతా కార్మికుడు నాగపురి సంతోష్ గౌడ్ (30) వృత్తిరీత్యా ఈ నెల 18న తాటి చెట్టు ఎక్కి ప్రమాదానికి గురయ్యాడు.అతన్ని బుధవారం రోజున సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము రాష్ట వ్యవస్థాపక అధ్యక్షులు జక్కే వీరస్వామిగౌడ్ సంగం నాయకులు పరామర్శిం చారు. రాష్ట అధ్యక్షులు జక్కేవీరస్వామిగౌడ్ మాట్లాడుతు నిరు పేద గీతా కార్మికుడైన నాగపురి సంతోష్ గౌడ్ కు ఇద్దరు చిన్న పిల్లలని సొంత ఇల్లుకుడా లేదని ప్రభుత్వం అతని కుటుంబాన్ని ఆదుకోవాలని వీరస్వామిగౌడ్ కోరారు.త్వరగా కాటమయ్య రక్షణ కావచలు అందించి గీతా కార్మికుల ప్రాణాలు కాపాడాలని వీరస్వామిగౌడ్ అన్నారు.గత 2 సంవత్సరాలుగా ప్రమాద ,చని పోయిన గీతా కార్మికులకు ఎక్సగ్రేషియా అందక ఎదిరిచూస్తా న్నారని త్వరగా ఎక్సగ్రేషియా అందించాలని డిమాండ్ చేశా రు.గత ప్రభుత్వం లాగే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా గీతా కార్మికులను చిన్న చూపు చూస్తున్నదని సంఘము నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట ఉపాధ్యక్షులు గండి రంజిత్ కుమార్ గౌడ్ జిల్లా అధ్యక్షులు బొమ్మిడి గణపతి రాజ్ గౌడ్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి ముంజాల కుమార్ గౌడ్ పాల్గోన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్




**జగిత్యాల, జూలై 31(నినాదం న్యూస్ ) :** జగిత్యాల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గా డాక్టర్ కే రామకృష్ణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మహిళా డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ వై సత్యనారాయణ రామకృష్ణకు పూల బొకే అందించి శు భాకాంక్షలు తెలిపారు. కాక ప్రస్తుత ఇంచార్జ్ ప్రిన్సిపల్ వై సత్యనారాయణ కరీంనగర్ ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు బదిలీ అయ్యారు. అంతకుముందు జగిత్యాల మహిళా డిగ్రీ కళాశాల ఆధ్యాపకులు రామకృష్ణకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

## బోనాల వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్పర్సన్



**జగిత్యాల, జూలై 31( నినాదం న్యూస్):** జగిత్యాల మహా మేరు సంఘం ఆధ్వ ర్యంలో బుధవారం పోచమ్మ బోనాల పం డుగ కార్యక్రమం నిర్వహించగా, ఈ వేడు కల్లో జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా మేరు సంఘం కార్యవర్గ సభ్యులు చైర్పర్సన్ను సన్మానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్స్ దాసరి లావణ్య, ముల స్తము లలిత - మునిందర్ , సీనియర్ నాయకుల గాజుల రాజేందర్, మేరు సంఘ అధ్యక్షులు మల్లేశం కార్యవర్గ సభ్యులు, గాజుల పోచమ్మ ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గోన్నారు.

## మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత

**మహిళలు, చిన్నారుల భద్రత కోసం రూ.13,412 కోట్లు ఖర్చు**

**పార్లమెంట్లో వివరాలు వెల్లడించిన మంత్రి సంజయ్**



**కరీంనగర్, జులై 31(నినాదం న్యూస్ ):** దేశంలోని మహిళల భద్రత కోసం వివిధ పథకాలు,కార్యక్రమాల కింద రూ.13,412 కోట్లు ఖర్చు చేస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. మహిళా భద్రతా పథకాల కింద మహిళలు, పిల్లలపై లైంగిక వేధింపుల కేసులను నిర్వహిం చే పరిశోధకులతోపాటు ప్రాసిక్యూటర్ల సామర్థ్యం పెంపొందిం చేందుకు శిక్షణ ఇచ్చే నిబంధన ఉందా ఏయే కార్యక్రమాలు అమలు చేస్తున్నారంటూ ఎంపీ నీరజ్ శేఖర్ అడిగిన ప్రశ్నకు బండి సంజయ్ బదులిచ్చారు. ప్రధానమంత్రి ఆదేశాల మేరకు హోం మంత్రి ఆధ్వర్యంలో మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. ఆ వివరాలను సభలో వివరించారు. అవేమిటంటే.qఇంటర్ ఆపరేబుల్ క్రిమినల్ జస్టిస్ సిస్టం కోసం రూ.3375 కోట్లు, ఎమర్జెన్సీ రెస్పాన్స్ సపోర్ట్ సిస్టమ్ కోసం రూ.531.24 కోట్లు, స్కీం ఫర్ మోడర్నైజేషన్ ఆఫ్ ఫోరెన్సిక్ కోసం రూ.280 కోట్లు, జైళ్ల ఆధునీకరణ కోసం రూ.950 కోట్లు, రాష్ట్ర సైన్స్ ఫోరెన్సిక్ లాబరేటరీల పటిష్టత కోసం రూ.106.75 కోట్లు, సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లాబరేటరీలు, ఫోరెన్సిక్ డేటా సెంటర్, 6 సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లాబరేటరీల ఆధునీకరణకు రూ.354.25 కోట్లు, సేఫ్ సిటీ ప్రాజెక్ట్ కోసం రూ.2840 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. అట్లాగే శిక్షణ, సామర్థ్యం పెంపు కోసం రూ.76.5 కోట్లు, పేద ఖైదీల కోసం రూ.60 కోట్లు, మానవ అక్రమ రవాణా నిరోధక యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ కోసం రూ.113.76 కోట్లు, మహిళా హెల్ప్ డెస్కుల కోసం రూ.164.2 కోట్లు, చండీఘడ్ లో డీఎన్ఏ ల్యాబ్ ఏర్పాటు కోసం రూ.42.84 కోట్లు, మహిళలు, చిన్నారులపై సైబర్ నేరాల నియంత్రణ కోసం రూ.224.76 కోట్లు, సెంట్రల్ విక్టిమ్ కాంపోజిషన్ ఫండ్ కోసం రూ.200 కోట్లు, ఢిల్లీ పోలీస్ స్కీం ఫర్ ప్రొవైడింగ్ ఫెసిలిటీ ఆఫ్ సోషల్ వర్కర్స్ , కౌన్సిలర్స్, న్యూ బిల్డింగ్ ఫర్ విమెన్ సెంట్రిక్ ఫెసిలిటీస్ ఫర్ స్పెషల్ నీడ్స్ ఫర్ విమెన్ అండ్ చిల్డ్రన్ కోసం రూ.38.8 కోట్లు, నేషనల్ ఫోరెన్సిక్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్ మెంట్ స్కీం కోసం రూ.2254 కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. మొత్తంగా రూ.13,412 కోట్లు మన అమ్మలు, అక్కలు, చెల్లెళ్లు, బిడ్డల కోసం ఖర్చు పెడుతున్నట్లు వివరించారు.

## దోమకుంట్ల వెంకట్రాజం చూపు సజీవం

- నేత్రదానం తో ఇద్దరికి చూపు...
- అభినందించిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు...
- నేత్రాలను సేకరించిన ఎల్విపి టెక్నీషియన్ నరేందర్.



**జమ్మికుంట, జులై 31 (నినాదం న్యూస్):** జమ్మికుంట పట్టణానికి చెందిన దోమకుంట్ల వెంకట్రాజం (67) బుధవారం రోజున అనారోగ్యంతో మృతిచెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న సదాశయ ఫౌండేషన్ జమ్మికుంట ప్రతినిధి డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు మృతుడి కుటుంబ సభ్యులకు నేత్రదా నంపై అవగాహన కల్పించగా , కుటుంబ సభ్యులు ఒప్పుకోవ డంతో సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నరహరి ఆధ్వర్యంలో, వరంగల్ ఎల్విపి టెక్నీషియన్ నరేందర్ సహకారంతో నేత్ర సేకరణ చేసి హైదరాబాద్ ఎల్వి ప్రసాద్ ఐ బ్యాంక్కి పంపడం జరిగింది. వెంకట్రాజం మృతి చెందిన అతని నేత్రాలతో ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన భార్య విజయలక్ష్మి ,కుమారులు కోడండ్లు దోమకుంట్ల రమేష్ -అనిత, శ్రీనివాస్ -స్వాతిలకు,కూతురు అల్లుడు పాలడుగుల భారతీదేవి-చంద్రశేఖర్లకు సహకరించిన డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు, చిదురాల శ్రీనివాస్ ,యాద సతీష్లకు, సదాశయ ఫౌండేషన్ జాతీయఅధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధానకార్యదర్శి లింగమూర్తి జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మా చారి,ముఖ్య సలహాదారులు నూక రమేష్, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి,ప్రచార కార్యదర్శి వాసు జిల్లా అధ్యక్షుడు నరహరి,,లగిశెట్టి చంద్రమౌళి, బంధు మిత్రులు అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**జమ్మికుంట పట్టణ ఎస్సై టి వివేక్**




**జమ్మికుంట, జూలై 31 (నినాదం న్యూస్):** సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జమ్మికుంట పట్టణ ఎస్సై టి వివేక్ అన్నారు. బుధవారం పట్టణంలోని అన్నపూర్ణ థియేటర్ ఎదురుగా ఫైబర్ నేరాలు తదితర అంశాలపై యువతకు పలు సూచనలు చేశారు ఎస్సై వివేక్ మాట్లాడుతూ నేటి యువత గంజాయి బారినపడి జీవితాన్ని నాశనం చేసుకోవడం కాకుండా కుటుంబాన్ని సైతం రోడ్డు పాలు చేస్తున్నారని గంజాయి లాంటి మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని ఆయన సూచించారు. ఎవరైనా గంజాయి అమ్మిన కొనిన చట్టరీత్యా శిక్షించబడతారని ఎవరికైనా గంజాయి ఉంది అనే సమాచారం ఉంటే నేరుగా తమకు సమాచారం అందించాలని సమాచారం ఇచ్చిన వారి పేరు గోప్యంగా ఉంచుతామని ఎస్ఐ తెలిపారు. సైబర్ నేరగాళ్ల నుండి ప్రజలు తమను తాను కాపాడుకోవాలని కొత్త నెంబర్ నుండి ఫోన్ వచ్చినప్పుడు జాగ్రత్తగా ఉండాలని కొందరు తెలివిగా మీకు రూ.10 లక్షల వచ్చాయని నమ్మించి 2లక్షలు కడితే పది లక్షలు డ్రా చేసుకో వచ్చని ఫోన్ చేస్తున్నారని వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని కష్టం చేస్తేనే డబ్బులు రావని ఫ్రీగా లక్షలు వస్తున్నాయని నమ్మిం చి మోసం చేసే నేరగాళ్లు ఎక్కువయ్యారని యువత జాగ్రత్తగా ఉండాలన్నారు. అలాగే జూదం ఆడినట్లయితే వారి పట్ల పోలీసులు కఠినంగా ఉంటారని తెలిపారు ఎలాంటి సమాచారం ఉన్న నేరుగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ కోరారు.

## అంబేద్కర్ స్ఫూర్తితో మహిళ బిల్లును తక్షణమే అమలు చేయాలి



**జమ్మికుంట,జులై 31(నినాదం న్యూస్):** ఒక జాతి ఔన్నత్యం ఎంత మేరకు అభి వృద్ధి చెందిందో తెలియాలంటే ఆ జాతిలో నివసిస్తున్న స్త్రీ అభివృద్ధిని చూసి అంచనా వేయవచ్చన్న అంబేద్కర్ స్ఫూర్తితో మహిళ బిల్లును తక్షణమే అమలు చేయాలని జిల్లా అధ్యక్షుడు కాడే శంకర్ కోరారు. బుధవా రం జిల్లా అధ్యక్షులు కాడే శంకర్, మాల మహానాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తొగరు స్వామితో కలిసి కరపత్రం ఆవిష్క రించారు. వారు మాట్లాడుతూ రాజ్యాం గాన్ని ప్రాంతీయ భాషలల్లో నాన్ డిటైల్డ్ గా అందించాలని డిమాండు చేస్తూ మాట్లాడాల్సిన చోట మానంగా ఉండటం, మౌనంగా ఉండాల్సిన చోట మాట్లాడటం రెండు తప్పే అని తెలిపిన అంబేద్కర్ అడుగుజాడల్లో పలు జాతీయ స్థాయి డిమాండ్ల పరిష్కారం కోరుతూ, నిజాతీయ మాల మహానాడుగా గొంతెత్తి ఢిల్లీలో పోరుబాటకు సిద్ధమైందని అన్నారు. ఈ సామాజిక చైతన్య పోరాటానికి దళిత బహుజన మేధావి, సబ్బండ వర్గాలు మద్దతు ఇవ్వాలని, ఆగస్టు 7,8,9 తేదీ లల్లో జరిగే సామాజిక చైతన్య దీక్షలను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. పలు డిమాండ్లను ప్రస్తావిస్తూ.... జాతీయ స్థాయిలో మాల, మహర్ అనుబంధ కులాల సర్వతోముఖాభివృద్ధి కోసం ప్రత్యేక కమీషన్ ఏర్పాటు చేయా లని, ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణ రాజ్యాంగ వ్యతిరేకం, దళితుల విభజన ప్రయత్నాలు మానుకోవాలని, న్యాయ స్థానాలల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని, మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు చేయాలని, బిసి లకు చట్ట సభల్లో రిజర్వేషన్ల చట్టం తేవా లని, భారత రాజ్యాంగాన్ని అన్ని ప్రాం తీయ భాషల్లో నాన్-డిటైల్డ్ విద్యార్థులకు అందించాలని, ప్రైవేటు రంగంలో రిజర్వే షన్ల చట్టం తీసుకురావాలని, కరెన్సీ నోట్లపై డా. బాబాసాహేబ్ అంబేద్కర్ ఫోటోను ముద్రించాలని, బ్యాగరి, కాటి కాపరులకు జాతీయ స్థాయిలో తగిన గుర్తింపుతోపాటు కేంద్ర ప్రభుత్వం గౌరవ వేతనం అందించాలని, 100 రోజుల ఉపాధి హామి పథకాన్ని 150 రోజులకు పెంచాలని, ఎస్సి, ఎస్టి పారిశ్రామిక వేత్తలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రకాల సహకారాలు అందించాలని, రాజ్యాంగ పీఠికను ప్రేయర్లల్లో తప్ప కుండా చదివేలా చేయాలని, ట్రాన్స్ జెండర్లకు రాజ్యాంగంలో జెండర్ డిక్లరేషన్ చేసి రాజ్యాంగ హక్కులు కల్పించాలని, ప్రభుత్వరంగ సంస్థల విక్రయాల్ని నిలిపివేయాలని, బయ్యారం ఉక్కు పరిశ్రమ, ఖాజీపేట కోచ్ ఫ్యాక్టరీలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య, రాష్ట్ర ప్రచార కార్యదర్శి తాళ్ల వెంకన్న, హుజురాబాద్ మాల మహానాడు నాయకులు సొల్లు బాబు, ముద్దమల్ల లక్ష్మి, పసుల స్వామి, వేముల పుష్పలత, సొల్లు సునీత, కొండ్ర మమత, జక్కుల బాబు, గూడ కిష్టయ్య, జూపాక శ్రీను, కోడెం నర్సింగ్, సందెల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు పదవీ విరమణ సహజం

**- ఎస్సారెస్పీ ఈఈ శశిభూషణ్**



**జమ్మికుంట, జూలై 31 (నినాదం న్యూస్):** ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ సహజమని, విరమణ అనంతరం కుటుంబాలతో ఆనందంగా జీవించాలని ఎస్సారెస్పీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ) శశి భూషణ్ అన్నారు. ఎస్సారెస్పీ హుజురాబాద్ డివిజన్ పరిధిలో పంపు ఆపరేటర్ గా పనిచేసిన ఉపాసి సురేందర్ జూలై 31న పదవి విరమణ పొందారు. కాగా బుధవారం సురేందర్ ఆత్మీయ వీడుకోలు సమావేశాన్ని హుజురాబాద్ పట్టణంలోని మధువని గార్డెన్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఈఈ శశిభూషణ్ మాట్లాడుతూ.. విశ్రాంత జీవితంలో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపడంతో పాటు ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పదవి విరమణ కేవలం వృత్తికే కానీ వ్యక్తిత్వానికి, మనసుకు కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఈ లు హరి ప్రసాద్, ప్రసాద్, ఏఈలు రవి చందర్, అనిల్ రెడ్డి, పూర్ణచందర్ సహచర ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల సాధనకు రజకులు సంఘటిత ఉద్యమాలు చేయాలి

**తెలంగాణ రజక సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పూసాల సంపత్**



**కరీంనగర్, జులై 31(నినాదం న్యూస్):** బుధవారం కరీంనగర్ లోని తెలంగాణ రజక సంఘం జిల్లా కార్యాల యంలో జిల్లా కమిటీ ఎన్నికలు నిర్వహించారు. జిల్లా అధ్యక్షునిగా పూసాల శ్రీకాంత్, ప్రధాన కార్య దర్శిగా రాచకొండ నరేశ్, కార్యదర్శిగా మునిగంటి అశ్విన్, ఉపాధ్య క్షులుగా తడిగొప్పుల శ్రీపాల్, గుండేటి రాజు, పొన్నాల శ్రీనివాస్, నేరెళ్ల లక్ష్మణ్, ఆర్గనైజ ర్లుగా వెదిర వెంకటేశ్, సుందరగిరి చంద్రయ్య, బూత్కూరి శంకర్, సంయుక్త కార్యదర్శిగా ఉల్లెంగుల శ్రీనివాస్, పెండ్యాల మధు కర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులు పూసాల సంపత్ మాట్లా డుతూ జిల్లాలో సంఘాన్ని బలోపేతం చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో రజకులు ఎంపీటీసీలుగా, సర్పంచులుగా, జడ్పీటీసీలు, ఎంపీటీసీలుగా పోటీలో నిలబడాలని, దీనికి అన్ని రాజ కీయ పార్టీలు సహకరిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రాపాల శంకర్, ఉపాధ్యక్షులు పైడి కొమురయ్య, కాల్వ మల్లేశం, గూడెపు సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ సహజమే...

**ఆర్టీసీ కండక్టర్ వేల్పుల ప్రభాకర్ ఉద్యోగ విరమణ**



**జమ్మికుంట, జులై 31 (నినాదం న్యూస్):** హుజురాబాద్ ఆర్టీసీ డిపోలో కండక్టర్ గా ఉద్యోగ విరమణ చేసిన వేల్పుల ప్రభాకర్ దంపతులను కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీ నర్ ఇమ్మడి దయాకర్ శాలువ , పూలమాలతో ఘనంగా సన్మానిం చారు. హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామానికి చెందిన వేల్పుల ప్రభాకర్ పేదరిక దళిత కుటుంబంలో జన్మించి కష్టపడి చదువుకొని 1994 మార్చిలో ఏపీఎస్ ఆర్టీసీలో కండక్టర్ గా ఉద్యోగంలో చేరారు. స్వతహాగా సామాజిక సమస్యల పట్ల స్పందించే ప్రభాకర్ ఆర్టీసీలో యూనియన్ లో సభ్యునిగా తోటి కార్మిక సంఘంలో చురుకుగా పనిచేసే కార్మిక సమస్యల పైన నిత్యం పోరాడినారు. తెలంగాణ ఉద్యమం జరుగుతున్న కాలంలో ఆర్టీసీ కార్మికులను ఏకం చేసి ఉద్యమంలో చురుకుగా పాల్గొని హుజురాబాద్ ఆర్టీసీ యూనియన్ కు రాష్ట్రంలోనే గుర్తింపును తీసుకొచ్చారు. సమాజంలో దళిత బహుజన ఉద్యమాలలో కూడా చురుకుగా పాల్గొనేవారు . 30 సంవత్సరాలు ఆర్టీసీలో పనిచేసి జూలై 31న పదవీ విరమణ చేశారు .

ఈ సందర్భంగా ఆర్టీసీ ఉద్యోగులు అంబేద్కర్ వాదులు ప్రజాసం ఘాల నాయకులు స్నేహితులు ఘనంగా ప్రభాకర్ దంపతులను సన్మానిం చారు. సన్మానించిన వారిలో బాబు జగజీవన్ రామ్ జయంతి కమిటీ చైర్మన్ రొంటాల సుమన్, ఎంఐఎఫ్ గౌరవ అధ్యక్షుడు వేల్పుల రత్నం, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ తడికమళ్ళ శేఖర్, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు వేల్పుల విజయ్ కుమార్, ఎర్ర కుమార్, ప్రజా సంఘాల నాయకులు బత్తుల రాజలింగం, ఆర్టీసీ ఉద్యోగి మొలుగూరి కొమరయ్య, రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి బొడిగ మల్లయ్య , టీచర్ జూపాక వీరస్వామి, మొలుగు శ్రీధర్, తదితరులు ఉన్నారు.

## ఓపెన్ జిమ్ హై మాస్ట్ లైట్స్ పనులకు భూమి పూజ

**కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్**



**కరీంనగర్, జులై 31(నినాదం న్యూస్):** కొత్తపల్లి మండలంలోని ఎలగందుల గ్రామంలో ఎస్డిఎఫ్ నిధుల ద్వారా ఏర్పాటు చేస్తున్న ఓపెన్ జిమ్ హై మాస్ట్ లైట్స్ పనులకు భూమి పూజ చేసిన కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ .పురుమల్ల శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మండల అధ్యక్షులు పంజాల స్వామి గౌడ్, ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రావణ్ నాయక్, బీసీ సెల్ ఉపాధ్యక్షులు గుండ మల్లేశం, గ్రామ శాఖ అధ్యక్షులు ఆరె మల్లేశం, మాజీ సర్పంచ్ నిమ్మల అంజయ్య, పలు గ్రామ శాఖ అధ్యక్షులు రుద్ర మనోహర్, ఓరుగంటి చంద్రయ్య, ఆవడగోని శ్రీనివాస్, బత్తిని గణేష్, పట్టెం లక్ష్మీనారాయణ ,జెట్టి సత్యనారాయణ, జంగిలి రమేష్, మాజీ సర్పంచ్ రాజు, కోడూరి శ్రీనివాస్, అమీర్ శెట్టి కనకయ్య, రాజా గౌడ్, పెంట శేఖర్, బోనాల అశోక్, శంకరయ్య, గిర్ర రమేష్, దావా ప్రభాకర్,మేడి శ్రీనివాస్,కార్యకర్తలు నాయకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శాకాంబరి అవతారంలో వేణుగోపాల స్వామి

**గీతా మందిర్ లో ఘనంగా శాఖాంబరి ఉత్సవాలు.**



**జమ్మికుంట, జూలై 31 (నినాదం న్యూస్):** జమ్మికుంట పట్టణంలోని భగవద్గీతా జ్ఞాన మందిర్ లో బుధవారం రోహిణి నక్షత్రము ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణు గోపాలస్వామి వారిని భక్తులు వివిధ రకాల కూరగాయలతో స్వామివారిని అలంకరించారు. శాకాంబరీ ఉత్సవం ఆలయ అర్చకులు వేదపండితులు మరింగంటి సంతోష్ ఆచార్య ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ కమిటీ వారు కార్యక్రమంలో పాల్గొన్న వారికి అల్పాహార వితరణ చేయడం జరిగింది.

# చెడు కొవ్వును పిప్పి చేస్తాయంతే..

అవని

భారతదేశంలోనే కాదు, ప్రపంచవ్యాప్తంగా ప్రజలు కొలెస్ట్రాల్ పెరగడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇంతకుముందు ఈ సమస్య 40 ఏళ్ల తర్వాత ఎక్కువగా ఉండేది.. కానీ ప్రస్తుత కాలంలో, పిల్లలు, చిన్న వయస్సు గల వారు కూడా బాధితులుగా మారుతున్నారు. ఇటువంటి పరిస్థితిలో అందరూ కొలెస్ట్రాల్ గురించి అప్రమత్తంగా ఉండాలి.. లేకపోతే అధిక రక్తపోటు, మధుమేహం, గుండెపోటు, గుండె వైఫల్యం, కరోనరీ ఆర్టరీ వ్యాధి, ట్రిపుల్ నాళాల వ్యాధి వంటి వ్యాధులు సంభవించవచ్చు. అయితే.. చెడు కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడుతున్న వారు 3రకాల జ్యూస్‌లను తీసుకుంటే చాలా మంచిదని వైద్య నిపుణులు చెబుతున్నారు..





## కొలెస్ట్రాల్ తగ్గాలంటే ..

**సొరకాయ రసం..**

సొరకాయ ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరమైన కూరగాయ.. దీనిని భారతదేశంలోని దాదాపు ప్రతి ఇంట్లో కూరగా ఉపయోగిస్తారు. చాలా మందికి ఈ కూరగాయ అంటే చాలా ఇష్టం.. వీటితో సాంబారు చేసి తినడానికి ఇష్టపడతారు. సొరకాయలో చాలా తక్కువ కేలరీలు ఉంటాయి.. కాబట్టి ప్రతిరోజూ ఉదయం నిద్రలేచిన తర్వాత ఒక గ్లాసు సొరకాయ రసం త్రాగాలి. ఇలా నెల రోజుల పాటు చేస్తే రక్తంలో పేరుకుపోయిన కొలెస్ట్రాల్ తగ్గుతుంది.

**బీట్‌రూట్ జ్యూస్..**

బీట్‌రూట్ చాలా ఆరోగ్యకరమైన ఆహారపదార్థం.. ఇది భూగర్భంలో పండుతుంది. ప్రజలు సాధారణంగా దీనిని సలాడ్‌గా తినడానికి ఇష్టపడతారు. అయితే మీరు దాని రసాన్ని రోజూ తాగితే, రక్తంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో ఇది చాలా వరకు సహాయపడుతుంది. బీట్‌రూట్‌లో విటమిన్ బి, ఫాస్పరస్ పుష్కలంగా లభిస్తాయి. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు మన ఆరోగ్యానికి అనేక విధాలుగా మేలు చేస్తాయి.

**కాకరకాయ జ్యూస్..**

కాకరకాయ రుచి చాలా చేదుగా ఉంటుంది.. అందుకే చాలా తక్కువ మంది దీనిని తినడానికి ఇష్టపడతారు. కానీ ఈ కూరగాయలలో విటమిన్ ఎ, విటమిన్ ఇ, విటమిన్ కె, ఫైబర్ పుష్కలంగా ఉన్నాయి. మీరు ప్రతిరోజూ కనీసం ఒక గ్లాసు కాకరకాయ రసాన్ని తాగితే.. కొన్ని రోజుల్లోనే తేడాను గమనించవచ్చు..



# రెండు యాలకులు.. అస్సలు నమ్మలేరు..



జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి..

నోటి దుర్వాసనకు దూరం .

రోగనిరోధక శక్తిని పెంచుతాయి..

రక్తంలో చక్కెర నియంత్రణ

### రోగనిరోధక శక్తి పెరుగుదల బరువు తగ్గడంలోనూ...



**బరువు తగ్గడంలో ప్రయోజనకరంగా ఉంటుంది..**

NCBI నివేదిక ప్రకారం.. యాలకులు పీచును ఎక్కువగా కలిగి ఉంటాయి.. ఇది మిమ్మల్ని ఎక్కువసేపు నిండుగా ఉంచుతుంది.. ఇది మీ ఆకలిని తగ్గిస్తుంది. అంతేకాకుండా యాలకులు జీవక్రియను పెంచడానికి కూడా దోహదం చేస్తాయి. ఇది కేలరీలను బర్న్ చేసే ప్రక్రియను వేగవంతం చేస్తుంది.

**జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి..**

యాలకులు డైజెస్టివ్ ఎంజైమ్‌ల స్రావాన్ని ప్రోత్సహిస్తుంది.. ఆహారం సాఫీగా జీర్ణం కావడానికి సహాయపడుతుంది. ఖాళీ కడుపుతో ఏలకులను తీసుకోవడం వల్ల మలబద్ధకం, అజీర్ణం, గ్యాస్ వంటి జీర్ణ సమస్యలను తొలగించడంలో సహాయపడుతుంది. ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు కడుపు వాపును తగ్గించడంలో కూడా సహాయపడతాయి.

**నోటి దుర్వాసనను దూరం చేస్తాయి..**

నోటి దుర్వాసన అనేది ఒక సాధారణ సమస్య.. దీనికి పరిష్కారం



ఏలకుల్లో ఉంటుంది. ఏలకుల్లో యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉన్నాయి. ఇవి నోటిలోని బ్యాక్టీరియాను తొలగించడంలో సహాయపడతాయి. ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఏలకులను నమలడం వల్ల మీ శ్వాసలో తాజాదనాన్ని నింపుతుంది.

**రోగనిరోధక శక్తిని పెంచుతాయి..**

యాలకులు పుష్కలంగా యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉంటాయి. ఇవి శరీరాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి. యాలకులను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మీ రోగనిరోధక శక్తి పెరుగుతుంది.. ఇంకా వివిధ ఇన్ఫెక్షన్ల నుంచి మిమ్మల్ని కాపాడుతుంది.

**చర్మానికి ..**

యాలకులు మంచి మొత్తంలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి కలిగి ఉంటాయి. ఇవి కొల్లాజెన్ ఉత్పత్తిలో చర్మానికి సహాయపడతాయి. దీంతో చర్మం బిగుతుగా మారి ముడతలు తగ్గుతాయి. ఇది కాకుండా, ఏలకులలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు చర్మం మంటను తగ్గించడంలో కూడా సహాయపడతాయి.



**రక్తంలో చక్కెర నియంత్రణలో ఉంటుంది..**

కొన్ని అధ్యయనాలు యాలకులు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయని సూచిస్తున్నాయి. అయితే, ఇది మధుమేహం ఔషధానికి ప్రత్యామ్నాయం కాదు. మీరు డయాబెటిక్ పేషెంట్ అయితే, యాలకులు తీసుకునే ముందు ఖచ్చితంగా మీ వైద్యుడిని సంప్రదించండి.

# త్వరలోనే స్టాక్ మార్కెట్‌లో ఓలా

### ఒక షేర్ ధర ఎంతో తెలుసా..?



దేశంలోని ఈవీ రంగంలో ఓలా ఎలక్ట్రిక్ ప్రస్తుతం అగ్రస్థానంలో ఉంది. ఈవీ స్కూటర్ల అమ్మకాల్లో ఓలా స్కూటర్లు తమ మార్క్‌ను చూపుతున్నాయి. అయితే గత కొన్ని రోజులుగా ఓలా ఎలక్ట్రిక్ కంపెనీ విస్తరణలో భాగంగా ఐపీఓకు వెళ్తుందని మార్కెట్ నిపుణులు అంచనా వేశారు. వారి అంచనాలను నిజయం చేస్తూ ఓలా ఎలక్ట్రిక్ తన స్టాక్ మార్కెట్ అరంగేట్రానికి ముందు తన షేర్ల ధరలను వెల్లడించింది.

ఓలా బ్రాండ్ తన షేర్ల ధరను రూ.72 నుంచి రూ.76 మధ్యలో ఉంచే అవకాశం ఉందని, మార్కెట్ నిపుణులు అంచనా వస్తున్నారు. ఓలా ఐపీఓ ఆగస్టు 1 నుంచి ఆగస్టు 6 మధ్య సబ్ స్క్రిప్షన్ల కోసం అందుబాటులో ఉంటుంది. అయితే ఓలా ఐపీఓ భారతదేశంలో 2024లో అతి పెద్ద ఐపీఓల్లో ఒకటిగా ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

Ola Electric Bike

ఓలా ఎలక్ట్రిక్ ఐపీఓ ఫిడిలిటీ, నోమురా, నార్వెస్ బ్యాంక్ అలాగే అనేక భారతీయ మ్యూచువల్ ఫండ్ల నుంచి పెట్టుబడిదారుల బిడ్లను తీసుకుంటుందని రాయిటర్స్ నివేదిక పేర్కొంది. ఓలా ఎలక్ట్రిక్ ఐపీఓలో 5,500 కోట్ల వరకు తాజా షేర్ విక్రయాలతో పాటు దాని ప్రమోటర్లు మరియు ప్రస్తుత వాటాదారుల ద్వారా 645.56 కోట్ల విలువైన 8,49,41,997 షేర్ల ఆఫర్ ఫర్ సేల్ ఉన్నాయి. ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీదారులు మార్కెట్ నుంచి నిధులను సేకరించేందుకు కొత్త షేర్లను జారీ చేస్తున్నారని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. అలాగే ఓలా ఎలక్ట్రిక్ తన ఐపీఓలో 10 శాతం రిటైల్ ఇన్వెస్టర్ల కోసం రిజర్వ్ చేయనుంది. ఓలా ఎలక్ట్రిక్ ఆర్అండ్‌డీలో భారీగా పెట్టుబడులు పెట్టాలని లక్ష్యంగా పెట్టుకుంది. కేవలం ఎలక్ట్రిక్ స్కూటర్లను ప్రవేశ పెట్టడం ద్వారా కాకుండా %జు౧% డొమైన్లో బహుముఖ విధానాన్ని అనుసరించడం ద్వారా భారతీయ ఎలక్ట్రిక్ వాహనాల మార్కెట్లో అగ్రగామిగా నిలవాలని ఓలా లక్ష్యమని ఓలా ప్రతినిధులు చెబుతున్నారు.

ఓలా కంపెనీ కొత్త సెల్ టెక్నాలజీ పరిశోధన, అభివృద్ధిలో కూడా భారీగా పెట్టుబడి పెడుతోంది. ముఖ్యంగా ఓలా ఎలక్ట్రిక్ 4680 బ్యాటరీ సెల్స్, సాలిడ్-స్టేట్ బ్యాటరీలతో పాటు సోడియం-అయాన్ బ్యాటరీల పై కూడా పనిచేస్తోంది. అందువల్ల ఐపీఓ ద్వారా వచ్చే ఫండ్స్ ఓలా పరిశోధన, అభివృద్ధి, మూలధన వ్యయాల కోసం ఉపయోగిస్తారని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

# మళ్లీ తగ్గిన బంగారం ధరలు..

మరో రెండు మూడు రోజుల్లో శ్రావణ మాసం వచ్చేస్తోంది. శ్రావణ మాసం వస్తోంది అంటే పెళ్లిళ్లు, శుభకార్యాలు మొదలయ్యాయి. మరి, శుభకార్యాలు ఉంటే కచ్చితంగా బంగారం కొనాల్సిందే. ఇప్పుడు ధరలు కూడా.. తగ్గుముఖం పడుతుండటంతో.. ఇక క్యూలు కట్టి మరీ జనాలు బంగారం కొనేస్తున్నారట. మరి.. నేడు.. మార్కెట్లో బంగారం ధర ఎంత పలుకుతుందో తెలుసుకుందాం...



తెలుగు రాష్ట్రాల్లో...

హైదరాబాద్ నగరంలో ఈ రోజు 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.63, 190గా ఉంది. నిన్నటితో పోలిస్తే అంటే.. 30జులై 2024 వ తేదీతో పోలిస్తే తులం బంగారం రూ.50 తగ్గింది. ఇక 24 క్యారెట్ల బంగారం ధర ఈ రోజు రూ. 68, 940కి చేరుకోవడం గమనార్హం. ఇక.. విజయవాడ నగరంలో... 22 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.63, 190 కాగా... 24 క్యారెట్ల బంగారం ధర రూ.68, 940కి చేరుకుంది.

ముంబయి నగరంలో...
జూలై 31న ముంబైలో బంగారం ధర పది గ్రాములకు రూ.68,820కి చేరుకుంది. ఇక వెండి ధర విషయానికి వస్తే.. కేజీ వెండి ధర రూ.82,700 కి చేరుకుంది.

ఢిల్లీలో......
జూలై 31న ఢిల్లీలో పది గ్రాముల బంగారం ధర రూ.68,710 కాగా... వెండి ధర కేజీ రూ.82, 560కి చేరుకోవడం గమనార్హం.

కోల్‌కతాలో..
కోల్‌కతాలో ఈరోజు జూలై 31న 24 క్యారెట్ల బంగారం ధర రూ.68,730/10 గ్రాములకు చేరుకోగా.. వెండి ధర కేజీ రూ.82, 590 కి చేరుకోవడం గమనార్హం..

చెన్నైలో
జూలై 31న చెన్నైలో పది గ్రాముల బంగారం ధర రూ.69,020 కాగా.. కేజీ వెండి ధర రూ.82, 940 గా ఉంది.

నినాదం మార్కెట్

# ఎఫ్‌డీ పెట్టుబడిదారులకు గుడ్‌న్యూస్..



దేశంలో నమ్మకమైన పెట్టుబడి సాధనంగా ఫిక్స్‌డ్ డిపాజిట్లు ముందు వరుసలతో ఉంటాయి. రాబడికి హామీతో చాలా ప్రధాన బ్యాంకులు ఎఫ్‌డీలను వినియోగదారులకు అందుబాటులో ఉంచుతున్నాయి. తాజాగా దేశంలోనే అతి పెద్ద బ్యాంకు అయితే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అమృత్ వృష్టి పేరుతో కొత్త ప్రత్యేక ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాన్ని ప్రవేశపెట్టింది. ముఖ్యంగా ఆకర్షణీయ వడ్డీ రేట్లతో లాంచ్ చేసిన ఈ పథకం జూలై 15, 2024 నుంచి మార్చి 31, 2025 వరకు అందుబాటులో ఉంచింది. అయితే ఈ పథకంలో వ్యవధి 444 రోజులుగా ఉంటుంది. ఎస్‌బీఐ ప్రత్యేకంగా పరిమిత కాలానికి అధిక రాబడిని అందించడానికి అమృత్ వృష్టి పథకాన్ని అందుబాటులోకి తీసుకుని వచ్చింది. ఈ పథకంలో సాధారణ పౌరులకు 7.25 శాతం, సీనియర్ సిటిజన్‌లకు 7.75 శాతం వడ్డీ రేటును అందిస్తుంది. ప్రస్తుత రోజుల్లో హెచ్చుతగ్గుల వడ్డీ రేట్ల దృష్ట్యా ఈ ఆఫర్ స్థిరమైన, ఆకర్షణీయమైన పెట్టుబడి ఎంపికను అందిస్తుంది.

## మార్కెట్‌కు ఎలక్ట్రిక్ కిక్..

# ఈవీ వాహనాలపై సబ్సిడీ పథకం గడువు పెంపు

ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాలకు డిమాండ్ అమాంతం పెరిగింది. ముఖ్యంగా భారతదేశంలో ప్రజలు పెరుగుతున్న పెట్రోల్ ధరల దెబ్బకు ఈవీ వాహనాలను ఆదరిస్తున్నారు. ప్రభుత్వాలు కూడా పెరుగుతున్న కాలుష్యం నుంచి రక్షణ ఈవీ వాహనాలపై ప్రత్యేక సబ్సిడీలను అందిస్తున్నాయి.

దీంతో ఈవీ వాహనాలు ప్రజలకు తక్కువ ధరకే అందుబాటులో ఉంటున్నాయి. అయితే భారత ప్రభుత్వం ఇటీవల ఎలక్ట్రిక్ మొబిలిటీ ప్రమోషన్ స్కీమ్ (ఈఎంపీఎస్) 2024 పొడిగింపును ప్రకటించింది. గ్రీన్ మొబిలిటీని ప్రోత్సహించడంతో పాటు పర్యావరణ పరిరక్షణ కోసం ఈ స్కీమ్‌ను పెంచుతున్నట్లు స్పష్టం చేసింది. వాస్తవానికి జూలై 31న ముగియనున్న ఈ పథకం ఇప్పుడు సెప్టెంబర్ 30 వరకు అమలులో ఉంటుంది. ఈ నేపథ్యంలో ఈఎంపీఎస్ గురించి వివరాలను తెలుసుకుందాం.

ఏప్రిల్ 1న ప్రారంభమైన ఈఎంపీఎస్ 2024కి మొదట రూ. 500 కోట్ల బడ్జెట్ కేటాయింపులు జరిగాయి. ఈ బడ్జెట్ ఇప్పుడు రూ.778 కోట్లకు పెరిగింది. ఈ పథకం 5,60,789 ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలుకు మద్దతు ఇచ్చేలా అందుబాటులో ఉంచారు. అయితే ఈ-రిక్షాలు, ఈ-కార్ట్‌లు వంటి ఎలక్ట్రిక్ త్రీ-వీలర్‌లను కూడా ప్రస్తుతం ఈ పథకం పరిధిలోకి తీసుకొచ్చారు. అందువల్ల బడ్జెట్ పెరిగిందని నిపుణులు చెబుతున్నారు.

అధునాతన సాంకేతికతలను ప్రోత్సహించడానికి అధునాతన బ్యాటరీలతో కూడిన ఈవీ వాహనాలకు మాత్రమే ప్రస్తుతం ప్రోత్సాహకాలను అందిస్తున్నారు. ఈ పథకం పరిమిత ఫండ్‌తో ఉంటుంది. ఈఎంపీఎస్ 2024లో కేటాయించిన సబ్సిడీ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనంలో ప్రతి కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ సామర్థ్యంపై రూ. 5,000గా ఉంటే, 2 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీతో కూడిన ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనం పై రూ. 10,000 సబ్సిడీని అందిస్తున్నారు.

అయితే, ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలకు గరిష్ట సబ్సిడీ కూడా రూ.10,000కే పరిమితం చేశారు. 2024 బడ్జెట్‌లో భారతీయ మార్కెట్‌లోని ఎలక్ట్రిక్ వెహికల్ రంగాన్ని మరింత బలోపేతం చేసేలా కీలక చర్యలు తీసుకున్నారని మార్కెట్ నిపుణులు వివరిస్తున్నారు.



# ప్రభుత్వాసుపత్రుల్లో ప్రజాసంక్షేమం కోసం మెరుగైన వైద్య సేవలు

- **కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**



**కాగజ్ నగర్ జులై 31( నినాదం న్యూస్):** ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలలో ప్రజల సంక్షేమం కోసం మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలోని ఎల్లా గౌడ్ తోటలో గల 30పడకల ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారితో కలిసి ఆకస్మికంగా సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, ల్యాబ్, పరిసరాలు, రక్త నిల్వలు, రిజిస్టర్లు, మందుల రికార్డులను పరిశీలించి ఆస్పత్రిలోని రోగులతో వారు పొందుతున్న వైద్యసేవల వివరాలు అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ క్రమంలో వైద్యుల, సిబ్బంది కొరత తీర్చేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటామని తెలిపారు. సాధారణ బదిలీల ప్రక్రియ పూర్తి అయిందని, మిగిలిన ఖాళీలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం భర్తీ చేసేందుకు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సిర్పూర్ (టి), బెజ్జూర్ లలోని సామాజిక ఆరోగ్య కేంద్రాలతో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పూర్తిస్థాయి సౌకర్యాలతో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధుల పట్ల బాధ్యతా యుతంగా వ్యవహరించాలని తెలిపారు. ఆసుపత్రి ప్రాంగణంలో వర్షాల కారణంగా దెబ్బతిన్న దారిని వెంటనే సరి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ డి.ఈ. రమాదేవిని ఆదేశించారు. అనంతరం కాగజ్ నగర్ మండలం బసంత్ నగర్ లో కడక్ నాథ్ అమిత్ మండల్ కోళ్ల పెంపకం, సరఫరా కేంద్రాన్ని సందర్శించి జిల్లాలో మహిళ శక్తి కింద చేపట్టనున్న కోళ్ల పెంపకంపై పరిశీలించారు. మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం మహిళా శక్తి పథకం ద్వారా ఆర్థిక చేయూత అందించి ప్రోత్సహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా కోళ్ల పెంపకం యూనిట్ లక్ష్యం ప్రకారం సరఫరా చేయాలని, నెల రోజుల వయసు ఉన్న కోళ్లు సరఫరా చేయాలని, ప్రతి మండలంలో కోళ్ల ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. మహిళా శక్తి పథకం కొరకు అందిన దరఖాస్తులను పరిశీలించి అర్హత గల వారికి యూనిట్లు మంజూరు చేసే విధంగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి తుకారాం భట్, కాగజ్ నగర్ రాజస్వ మండల అధికారి సురేష్, మెడికల్ సూపరింటెండెంట్ చెన్నకేశవ, తహసిల్దార్ కిరణ్ కుమార్, జిల్లా ఉప వైద్యాధికారి సీతారాం, ఎ.పి.డి. రామకృష్ణ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## మత విద్వేశాలను రెచ్చగొడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి



**బెల్లంపల్లి జులై 31(నినాదం న్యూస్):** క్రైస్తవులను కించపరుస్తు,మత విద్వేషాలను రెచ్చగొడుతున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి,చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఉత్తర తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్,మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ లకు వినతి పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఉత్తర తెలంగాణ పాస్టర్స్ అసోసియేషన్ ఐపిఎంఆర్ అధ్యక్షులు ఎస్ శ్యామ్యూల్,ప్రధాన కార్యదర్శి మ్యత్యూస్ ఎం జార్జ్,ఉపాధ్యక్షులు కె ప్రసాద్,ఏసుదాస్ లు మాట్లాడుతు క్రైస్తవ మతాన్ని ఉద్దేశ్యపూర్వకంగా కించపరుస్తున్న కొన్ని యూట్యూబ్ ఛానల్స్ ను నిలిపివేసేలా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.ఫేస్ బుక్,యూట్యూబ్ లలో,అనేక సోషల్ మీడియాలల్లో క్రైస్తవుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఎలాంటి ఆధారాలు లేకుండా కొంతమంది పనికట్టుకుని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు.క్రైస్తవులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని కోరారు.వినతిపత్రం అందజేసిన వారిలో బెల్లంపల్లి మండల ఇంచార్జి రాజేష్,నాయకులు అనిల్ కుమార్,ముత్తినేని రవికుమార్,పాస్టర్లు కర్ణాకర్,లూక్ జాన్, సుధాకర్,జ్యోషి,అప్పారావు,సాల్మన్,సామ్యూల్ ఉన్నారు.

## ముస్త్యాల, సుందిల్ల విద్యార్థులకు పండ్లు పంపిణీ కొనసాగిస్తాం

**తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య**





**గోదావరిఖని జూలై 31 (నినాదం న్యూస్):** పదవిలో ఉన్నా లేకున్నా ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు చేస్తాం. రామగిరి మండలంలోని ముస్త్యాల, సుందిళ్ల గ్రామాల్లోని పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు పండ్లు పంపిణీ కొనసాగిస్తామని ముస్త్యాల తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు అన్నారు. బుధవారం రామగిరి నంబమ్మ, కన్నం బొందయ్యల జ్ఞాపకార్థంగా విద్యార్థిని విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ తాను సర్పంచ్ గా ఉన్న సమయంలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేయడం జరిగిందని, అలాగే కొనసాగిస్తామని గత ఐదు సంవత్సరాలుగా విద్యార్థిని విద్యార్థులకు పండ్లు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి బుధవారం ఆయా పాఠశాలల్లో సుమారు 400 మంది విద్యార్థులకు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ బుధవారం పండ్లు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. సమాజ సేవ చేసే వాళ్లకు పదవులతో సంబంధం లేదని అన్నారు.అలాగే ప్రతి బుధవారం విద్యార్థులకు పండ్ల పంపిణీ ఉంటుందని లావణ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వన మహోత్సవాన్ని ఉద్యమంలా చేపట్టాలి..



**మంథని జూలై 31( నినాదం న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపట్టాలని ఎం సి పి ఎఫ్ అధ్యక్షులు పాస్టర్ దేవిడ్ కోరారు. పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ సుదర్శన్ పాస్టర్ శుభ.కర్ పాస్టర్ నవీన్ నవీన్ కుమార్ సంఘ పెద్దలు రణవీర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జులై 31(నినాదం న్యూస్):** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో శాంతిభద్ర తల దృష్ట్యా, జిల్లా వ్యాప్తంగా ప్రశాంత వాతావరణ పరిస్థితులను మరింత సవ్యంగా కొనసాగించడానికి ఆగస్టు 1నుండి ఆగస్టు 31 వరకు జిల్లా అంతటా 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు పేర్కొన్నా రు. ఈ మేరకు బుధవారం నాడు జిల్లా పోలీసు కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేస్తూ వివరాలు వెల్లడించారు. 30 పోలీస్ యాక్ట్-1861 అమల్లో ఉన్నందున జిల్లాలో డిఎస్పి లేదా పోలీస్ ఉన్నతాధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా ఏలాంటి ప్రజా సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు, తదితర ప్రజలు గుమికూడి ఉండేవిధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. నిషేధిత ఆయుధాలు, దురుద్దేశంతో నేరాలకు ఉసి కోలిపే ఎటువంటి ఆయుధాలు కల్గిఉండరాదని తెలిపారు. ప్రజా జనజీవనానికి ఇబ్బంది, చిరాకు కల్గించేందుకు దారితీసే ఇబ్బందికర ప్రజా సమావేశాలు, జన సమూహం అలాంటివి పూర్తిగా నిషేధం అన్నారు. లౌడ్ స్పీకర్లు, డీజే లు వంటివి నిషేధమని తెలిపారు. ప్రచార రథాలు, మైకులు, తదితర అధిక శబ్ద పరికరాలు నిషేధించబడినవని సూచించారు. చట్టపరమైన జారీచేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే 30 పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం శిక్షార్హులు అవుతారని సూచించారు. నిషేధంలో ఉన్న నిబంధనలను తప్పనిసరిగా అందరూ పాటించాలన్నారు. ఏలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తుగా దరఖాస్తు చేసుకొని అనుమతులు తీసుకోవాలని సూచించారు. 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నందున ఎటువంటి అనుమతులు లేని ర్యాలీలు నిర్వహించిన వారిపై కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ప్రభుత్వాసుపత్రిలో సౌకర్యాలు కరువు

**బిఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష...**





**సుల్తానాబాద్, జూలై 31 (నినాదం న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సుల్తానాబాద్ సర్కార్ ధావఖనలో రోగులకు సౌకర్యాలు కరువా యాయని పెద్దపెల్లి నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి నాయకురాలు దాసరి ఉష అన్నారు. బు ధవారం సుల్తానాబాద్ పట్టణంలోనిప్రభుత్వ ఆ సుపత్రికిస్థానిక నాయకులతో కలిసి పరిశీలించా రు. అనంతరం దాసరి ఉష మాట్లాడుతూ ఈ వ ర్షాకాలంలో ప్రతి ఒక్క వ్యక్తికి కావాల్సింది వైద్యం అందరికీ నాణ్యతమైన వైద్యం ఉండాలంటే మె డికల్ గవర్న మెంట్ హాస్పిటల్ ఎంతోచక్కగా పనిచేయాలే కానీ నిన్న రాత్రి ఒక మహిళకి బైక్ త గిలి కింద పడిపోవడం జరిగింది ఆమె సుల్తానా బాద్ గవర్నమెంట్ ఆసుపత్రికి వెళ్తే కనీసం ఒక ఇంజక్షన్ కూడా వేయలేదు పట్టణంలో ఉన్న ఆ సుపత్రి కేవలం 30 పడకల ఆసుపత్రి అనే పేరు మాత్రమే కానీ ఎలాంటి ఫెసిలిటీస్ లేవని ప్రజలు చెబుతున్నారు. 30 పడకల హాస్పిటల్ ఉన్నా కూడా మళ్లీ కరీంనగర్ కి వెళ్ళవలసి వస్తుంది అదేవిధంగా బిఆర్ ఎస్ ప్రభుత్వానికి ఇప్పుడు న్న ప్రభుత్వానికి చాలా తేడా ఉందని చెప్పుకొ చ్చారు కెసిఆర్ గారి ప్రభుత్వంలో బిడ్డకి జన్మని చ్చిన తల్లులకు కేసీఆర్ కిట్టు, వారి పోషికాహా రానికి కావలసినంత ఆర్థిక సదుపాయం కల్పించారు .నేడు కాంగ్రెస్ ప్రభుత్వం లో ఆరోగ్య సమ స్యతో బాధపడుతున్న ప్రజలకు సరైన వైద్యం కూడా అందించలేకపోతున్నారు, కనీసానికి బ్లడ్ టెస్ట్ చేయడానికి కూడా ఎవరూ లేరు అని చే ప్పుకొచ్చారు ప్రభుత్వం ప్రజల మంచి కోరుతూ వైద్య సదుపాయానికి కావాల్సిన బడ్జెట్ ని ఇం కా పెంచాలి గాని నేడు వైద్యానికి సంబంధించిన బడ్జెట్ ని తగ్గిస్తున్నారు. ప్రజల ప్రాణాలు పోతే పోనీ అంటూ నిర్లక్ష్య ధోరణి దిశగా ఆలోచించి ప్రభుత్వ ఆసుపత్రిలో సరియైన చికిత్స లేకుండా చేసి ప్రవేట్ ఆసుపత్రికి వెళ్లాలని పేద ప్రజల పైన కుట్రపూర్తంగా బడ్జెట్ వైద్యానికి కేటాయించలే కపోతున్నారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వ నాయకులు అధికార కాంగ్రెస్ పార్టీ కుట్రపూరితమైన మోసంలో వైద్యరంగంలో 910 కోట్ల రూపాయలను బడ్జెట్ తక్కువ చేయడమే గాక కెసిఆర్ కిట్టు బిడ్డకు జన్మనిచ్చిన తల్లులకు అందడం లేదు ముఖ్యంగా అందకపోవడానికి కారణం కేసీఆర్ అనే పేరు ఉంది అని కెసిఆర్ కిట్టు అందించడం లేదు అని అన్నారు.ఆడబిడ్డ పుడితే 12 వేల రూపాయలు మగ బిడ్డ పుడితే ఎనిమిది వేల రూపాయలు ఇవ్వడం జరిగింది బిఆర్ఎస్ ప్ర భుత్వం లో నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎలాంటి సదుపాయాలు లేవన్నారు.కాంగ్రెస్ ప్ర భుత్వంలో కూలీ తీసుకొని ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన వైద్య సదుపాయాలు లేవని ప్రైవే టు హాస్పిటల్లోవారు కష్ట పడ్డ డబ్బులతో మందులు తీసుకోవడం జరుగుతుంది ప్రజల సమస్యలను పట్టించుకోని ప్రజ లకు కావలసిన వైద్య సదుపాయాలను అందించాలని బిఆర్ఎస్ పార్టీ తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్ర మంలో సుల్తానాబాద్ టౌన్ యూత్ ప్రెసిడెంట్ ఎండి వాహిద్, చిన్న కాల్వల మాజీ ఎంపీటీసీ గుర్రం సంపత్, సుల్తానాబాద్ యూత్‌నాయకులు ఆరేపల్లి ప్రశాంత్, గోసుకుల కుమార్, కల్వల రాజు, అర్జున్, శ్రావణ్, సాగర్, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఈఎస్ఐ ఆసుపత్రికి ప్రభుత్వం వెంటనే భూమి కేటాయించాలి

- **రామగుండం బీజేపీ ఇంచార్జి కందుల సంధ్యారాణి**



**గోదావరిఖని జూలై 31 (నినాదం న్యూస్):** రామగుండంలో అసమ్మతి సెగలు రాజుకుంటున్నాయి. రామగుండం ఎమ్మార్వో కార్యాలయం ముందు బీజేపీ ఆధ్వర్యంలో అసెంబ్లీ ఇంఛార్జి కందుల సంధ్యారాణి అధ్యక్షతన అయిదు వందల మందితో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు, రాస్తారోకో నిర్వహించారు. గంట పాటు ట్రాఫిక్ స్తంభించింది. అనంతరం పోలీస్ బలగాలు బలప్రయోగం చేసి కార్యకర్తల్ని అడ్డుకుని అరెస్ట్ లు చేసే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా సంఘటన స్థలంలో కందుల సంధ్యారాణి మీడియా తో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2018లో 100 కోట్లు ఈఎస్ఐ ఆసుపత్రికి కేటాయించింది. గత ప్రభుత్వం మరియు ప్రస్తుత ప్రభుత్వం అలసత్వం వల్ల కేటాయించిన ఆసుపత్రికి భూమి కేటాయించకపోవడం వలన ఎన్నో కార్మికుల కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయి. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఎన్టీపీసీ, సింగరేణి, ఆర్ ఎఫ్ సిఎల్, కేశోరాం సిమెంట్ లాంటి ప్రముఖ సంస్థల్లో పని చేస్తున్న వేలాది మంది కార్యకర్తలు వాళ్ల కుటుంబాలు ప్రతి నెల నెలా ఈఎస్ఐ ఇన్సూరెన్స్ జీతం నుండి కడుతున్నారు కానీ కార్మికులకు, కార్మిక కుటుంబ సభ్యులకు ప్రమాదాలు జరిగినప్పుడు, అనారోగ్యం పాలైనప్పుడు హైదరాబాద్ ఈఎస్ఐ ఆసుపత్రి కి వెళ్ళడం తప్పా వేరే గత్యంతరం లేకుండా పోయింది. అత్యవసర పరిస్థితుల్లో మార్గమధ్యంలో ఎన్నో ప్రాణాలు పోతున్నాయి. ఈ ప్రభుత్వ అలసత్వం అమానుషం కార్మికుల ప్రాణాలపై చెలగాటం. స్థానిక ఎమ్మెల్యే కు రాష్ట్ర ప్రభుత్వానికి ఏ మాత్రం కార్మికులు అంటే మానవీయ కోణం లేదు. ఎన్నికల అప్పుడు ప్రతి గల్లీలో ప్రతి సమావేశం, సభలలో గెలిచిన వచ్చిన వెంటనే ఈఎస్ఐ కి భూమిని కేటాయిస్తాను అని చెప్పి ఇప్పుడు నిమ్మకు నీరెత్తినట్టు అలసత్వం చేస్తున్నారు. ఇంకా ఆలస్యం చేసి వేరే ప్రాంతానికి తరలించే ప్రయత్నాలు జరగక ముందే స్థానిక ఎమ్మెల్యే నిద్ర మత్తు వీడాలి. ఈ నిర్లక్ష్యం ఇలాగే కొనసాగితే బీజేపీ స్థానిక ఎమ్మెల్యే రామగుండానికి పనికి రాని తీరును ఎండగడుతూ ఉద్యమాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి చురుకలు అంటే దాకా తీసుకొని వెళ్తాము అని పెద్ద ఎత్తున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేరుగు హన్మంతు గౌడ్ ,గాండ్ల ధర్మపురి ,కోడూరి రమేష్,గుండబోయిన భూమయ్య,బాణాల స్వామి, మామిడాల శ్రీనివాస్,జక్కుల నరహరి ,కొండపర్తి సంజీవ్ ,పిడుగు కృష్ణ, తోట కుమార స్వామి ,పెండం సత్యనారాయణ, తడగొండ నర్సయ్య ,దాసరి ఓదెలు, దాసరి ఉషాల్,ఆశిస్ అగర్వాల్,త్రిదండపాని శ్రీనివాస్,సుమంత్ పటేల్, మదరబోయిన రాకేశ్, , గంధం శంకర్,మారేపల్లి శ్రీను,రాజ్ కుమార్,పైడిపల్లి విజయ్, విశ్వాస్,శ్యాం పటేల్ ,పంగ రవి ,రంజిత్, మెరుగు శ్రీను, కొమ్మ స్వామి, దాసరి ఓదెలు, జక్కుల ప్రవీణ్ , లగిశెట్టి తిరుపతి, మాడ ప్రభాకర్ రెడ్డి, గంధం అజయ్ ,కందుల సత్తయ్య,అలకుంట మహేష్ , రమేష్, జక్కుల పద్మ ,అపర్ణ,సంపూర్ణ, స్వరూప, రజిత మరియు పెద్ద ఎత్తున కార్యకర్తలు, బాధితులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజల భద్రత కోసమే పోలీసుల ఆకస్మిక తనిఖీలు



**బెల్లంపల్లి జులై 31(నినాదం న్యూస్):** ప్రజల భద్రత కోసమే పోలీస్ శాఖ ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తుందని బెల్లంపల్లి ఎసిపి రవికుమార్ అన్నారు.రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్,డిసిపి భాస్కర్ ల ఆదేశాల మేరకు కాసిపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని లంబాడి తండా కె గ్రామంలో బుధవారం కమ్యూనిటీ పోలీస్ కాంటాక్ట్ కార్యక్రమంలో భాగంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు ఎసిపి తెలిపారు.ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎసిపి మాట్లాడుతు గ్రామాలలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా,అపరచిత వ్యక్తులకు స్థానికంగా ఎవరైనా షెల్టర్ ఇస్తున్నారా అనే కోణంలో తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు.సైబర్ క్రైమ్,గంజాయి నియంత్రణ,సిసి కెమెరాల ప్రాముఖ్యత,ట్రాఫిక్ రూల్స్,కొత్త చట్టాలు,మూఢ నమ్మకాలపై అవగాహన కల్పించారు.అదేవిధంగా ఎవరైనా భూ కబ్జాలకు పాల్పడినా,భూ సంబంధిత గొడవలలో పాల్గొన్నా,అమాయకులను మోసం చేసిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా అలాంటి వ్యక్తులపై రౌడీ షీట్ లు తెరుస్తామని హెచ్చరించారు.అదేవిధంగా వాహనదారులు హెల్మెట్ తప్పకుండా ధరించాలని,ట్రాఫిక్ నిబంధనలు,గంజాయి,మత్తు పదార్థాల అరికట్టే ప్లకార్డులను స్థానిక యువకులతో ప్రదర్శించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి,ఎస్సైలు ప్రవీణ్ కుమార్,ఆంజనేయులు,మహేందర్ సిబ్బంది పాల్గొన్నారు.

## లింగాపూర్ సమస్యలపై పంచాయతీ కార్యదర్శికి వినతి



**గోదావరిఖని జూలై 31 (నినాదం న్యూస్):** ఇటీవల నూతన బాధ్యతలు చేపట్టిన గ్రామపంచాయతీ కార్యదర్శి పెనుగొండ రాజ్యలక్ష్మి కి, లింగాపూర్ గ్రామంలోని పలు సమస్యలపై వినతి పత్రం నిమ్మరాజుల రవి అందించారు. సామాజిక కార్యకర్త నిమ్మరాజుల రవి గ్రామంలో 20 ఏళ్లకు పైబడిన సమస్యలు ఇప్పటివరకు అభివృద్ధికి నోచుకోలేదని, ఇంతకుముందు గెలిచిన ఏ సర్పంచులు కూడా వాటిపై దృష్టి పెట్టలేక ఆ సమస్యను పరిష్కరించలేదన్నారు. కొన్ని లోతట్టు ప్రాంతాల్లో వర్షాభావం వల్ల రోడ్లపై నీళ్లు నిలిచిపోయి అవి ఎటు వెళ్లక మురుగునీరుగా మారి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని, అలాగే మిషన్ భగీరథ మంచినీరు కూడా ఎవరికి రావడం లేదని ఇందిరమ్మ కాలనీలో శానిటేషన్, రోడ్డుపైకి వచ్చిన తుమ్మ చెట్ల పొదలను తొలగించడం లేదని వీటికి తాత్కాలికంగా సత్వర పరిష్కారం చూపించాలని వారు కోరారు. పంచాయతీ కార్యదర్శి సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరగా పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.

## బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ గా శ్రీనివాసరావు



**బెల్లంపల్లి జులై 31(నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ గా కె శ్రీనివాస రావు నియామకమయ్యారు. బల్దియా కమిషనర్గా నియమిస్తూ ప్రిన్సిపల్ సెక్రెటరీ దానకిశోర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.గత కొన్ని నెలలుగా మందమర్రి కమిషనర్ వెంకటేశ్వర్లు ఇంచార్జి మున్సిపల్ కమిషనర్ గా వ్యవహరిస్తున్నారు.హైదరాబాద్ మెప్మాలో మిషన్ డైరెక్టర్గా పనిచేస్తున్న శ్రీనివాస రావును ప్రభుత్వం బెల్లంపల్లి పురపాలక కమిషనర్ నియమిం చింది.ఎన్నో నెలలుగా బెల్లంపల్లి మున్సిపాలిటీకి పూర్తిస్థాయి అధికారిని నియమించాలని ఎదురు చూస్తున్న ప్రజలు శ్రీనివాస్ రావు నియామకంతో ఎన్నో నెలలుగా పెండింగ్‌లో ఉన్న తమ పనులు సకాలంలో పరిష్కారం అవుతాయని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**




**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 30(నినాదం న్యూస్):** బుధవారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయ ఆవర ణంలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా సుమారు 500 మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు, జిల్లా డిఎఫ్ఓ నీరజ్ కుమార్ టిబ్రేవాల్,అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి,ఇతర ఉన్నత అధికారులు పాల్గొ న్నారు. కలెక్టర్ వెంకటేష్ దోత్రే మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్నిశాఖల సమన్వయంతో జిల్లాలో వన మహో త్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం జరుగుతుందని తెలియజేశారు. ఈరోజు మొక్కలు నాటడం ద్వారా రేపటి తరానికి మంచి చేసిన వారు అవుతారని కలెక్టర్ తెలియ జేశారు. జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేప డుతున్న వన మహోత్సవ లక్ష్యాలను వంద శాతం సాధించేలా పోలీస్ శాఖ సిద్ధంగా ఉంద న్నారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్స్ పరిధిలో మొక్కలు నాటే ప్రదేశాలు గుర్తించి మొక్కలు నాటలని అధికారులను ఆదేశించి నట్లు తెలియజేశారు.ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున విరివిగా మొక్కలు నాటాలన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించి మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు . ఈరోజు మీరు నాటే ప్రతి మొక్క ప్రతిఫలం భావితరాలకు అందు తుందని తెలియజేశారు. కేవలం చెట్లు మాత్రమే ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా మనకు మంచి చేస్తాయని తెలియజేశారు కాబట్టి ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణ కోసం, భవిష్యత్ తరాలకు మంచి చేయడం కోసం చెట్లను నాటాలని మరియు నాటిన ప్రతి మొక్కను పరిరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు, జిల్లా ఫారెస్ట్ అధికారి నీరజ్ కుమా

## టిజిఎఫ్‌డిసి, కాగజ్ నగర్ డివిజన్‌కు ఎఫ్ఎస్‌సి సర్టిఫికెట్



**కాగజ్ నగర్ జులై 31 (నినాదం న్యూస్):** తెలంగాణా అటవీ అభివృద్ధి సంస్థ (టి.జి.ఎఫ్.డి.సి ), కాగజ్ నగర్ డివిజన్ తో పాటు రాష్ట్రం లోని ములుగు,రంగారెడ్డి, మెదక్, కొత్తగూడెం, పాల్వంచ, సత్తుపల్లి డివిజన్ లకు ప్రతిష్టాత్మక మైన ఫారెస్ట్ స్టీవార్డ్ కౌన్సిల్ (ఎఫ్.ఎస్.సి) సర్టిఫికెట్ ను ప్రకటించారు.టి.జి ఎఫ్.డి.సి లో చేపడుతున్న అన్ని రకాల పనుల్లో సరైన భద్రతా ప్రమాణాలు పాటిస్తూ నాణ్యమైన సేవలు అందిస్తున్న క్రమంలో ప్రత్యేక కమిటీ సభ్యులు గత కొద్ది నెలల కిందట అన్ని డివిజన్ లు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసి ఈ సర్టిఫికెట్ ప్రకటించారు. ఈ ఎఫ్. ఎస్. సి సర్టిఫికెట్ తో తెలంగాణా అటవీ అభివృద్ధి సంస్థ ప్లాంటేషన్ లలోని కలపకు ధర పెరగడం తో పాటు అంతర్జాతీయ మార్కెట్ లో డిమాండ్ పెరగనుంది. ఈ సందర్భంగా చైర్మన్ పొదెం వీరయ్య,గౌరవ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, ఐ. ఎఫ్. ఎస్ మరియు ఇతర అధికారులందరికీ ధన్యవాదాలు తెలిపారు కాగజ్‌నగర్‌లో బుధవారం సాయంత్రం జరిగిన కార్యక్రమం లో డివిజనల్ మేనేజర్ శ్రీశ్రావణి, మంచిర్యాల, కాగజ్ నగర్, బెల్లంపల్లి రేంజ్‌ల ప్లాంటేషన్ మేనేజర్‌లు జి. సురేష్ కుమార్, ఇ.లక్ష్మణ్, వి. సునీత, డిప్యూటీ రేంజ్ అధికారి ఝాన్సీ,జూనియర్ అసిస్టెంట్ రవికుమార్, కార్యాలయ సిబ్బంది సురేష్,శ్రీధర్, శ్రీనివాస్, ప్రీతి, సంతోష్, రవి, షాహిద్, సాయికృష్ణ, సునీల్ లు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం ఎంతో దోహదపడుతుంది

## రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్ - కమీషనరేట్‌లో ఘనంగా 75వ వన మహోత్సవ కార్యక్రమం



**గోదావరిఖని జూలై 31 (నినాదం న్యూస్):** ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించడం బాధ్యతగా తీసుకోవాలని రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వర్తిస్తున్న వన మహోత్సవం కార్యక్రమంలో బాగంగా బుధవారం రామగుండము పోలీస్ కమీషనరేట్ ఆవరణలో సిపి ఎం.శ్రీనివాస్ ఐపిఎస్, పోలీస్ అధికారులు, విద్యార్థిని విద్యార్థులతో కలిసి మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భం గా సిపి మాట్లాడుతూ.... జీవరాశి మనుగడ, పర్యావరణ పరిరక్షణ, వాతావరణ సమతుల్యతను కాపాడటం లలో మొక్కలు ప్రధాన పాత్ర పోషిస్తాయి. మొక్క చెట్లుగా ఎదిగి అవి కార్బన్ డై ఆక్సైడ్ తీసుకోని మనకు తిరిగి ఆక్సిజన్ అందించి మనల్ని కాపాడేందుకు అంతగా కృషి చేస్తుందని అన్నారు. భూ భాగములో జీవ కోటికి అత్యంత అవసరైమన వాటిలో మొక్కలు ప్రధానమైనవనీ భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండాలన్న, వర్షాలు కురవాలన్నా, కాలుష్యం నివారణ చేయాలన్న చెట్లు నాటడం ద్వారానే సాధ్యమవుతుందన్నారు. మొక్కలు నాటడం వలన పచ్చదనాన్ని పెంచి వాతావరణ కాలుష్యాన్ని తగ్గించి, పర్యావరణ పరిరక్షణకు ఎంతో దోహదపడుతుందన్నారు. పచ్చదనం లేకుంటే వాతావరణ కాలుష్యం ఏర్పడి ప్రతి ఒక్కరు అనారోగ్యం పాలవుతున్నారని, మొక్కల పెంపకంతో మానవ మనుగడ సాగుతుందని, ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని, మనల్ని మనం కాపాడుకోవడం కోసం , భావితరాలకు సమతుల్య వాతావరణం చక్కటి ఆహ్లాదకరమైన వాతవరణం అందించేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి ఇతరులతో కూడా చెట్లను నాటెల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి అడ్మిన్ సి.రాజు, గోదావరి ఖని ఏసీపీ రమేష్, పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ మంచిర్యాల ఏసిపి ఆర్ ప్రకాష్, జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్, టాస్క్ ఫోర్ సి ఏ సి పి మల్లారెడ్డి, సిసిఎస్ ఏసిపి వెంకటస్వామి, ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, ఎఆర్ ఎసిపి ప్రతాప్, సురేంద్ర, ఏఓ అశోక్ కుమార్, కమీషనరేట్ పరిధి సీఐఐ లు, ఎస్ఐ లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు దామోదర్, మల్లేషం, శ్రీనివాస్, మధు, వామన మూర్తి, సూపరింటెండెంట్ లు ఇంద్ర సేనా రెడ్డి, సంధ్య, మనోజ్ కుమార్, సిసి పవన్ రాజ్, గౌస్, అటవీ శాఖ అధికారులు, రామగుండం ప్రభుత్వం పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఎల్ఐసీ జోనల్ మేనేజర్ ఎల్.కె. శ్యామ్ సుందర్

# పదవీ విరమణ

**హైదరాబాద్, (నినాదం న్యూస్):** భారత జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) జోనల్ మేనేజర్ ఎల్.కె. శ్యామ్ సుందర్ బుధవారం రోజుతో తన 36 సంవత్సరాల సుదీర్ఘ సేవల అనంతరం పదవీ విరమణ చేశారు. ఎల్ఐసీ కెరీర్‌లో ఆయన దేశవ్యాప్తంగా వివిధ హెూదాలను నిర్వహించారు. అంతేకాకుండా బహ్రెయిన్‌లోని ఎల్ఐసీ ఇంటర్నేషనల్ కు ఆయన జనరల్ మేనేజర్‌గా కూడా పనిచేశారు. కాగా, ఇంతకు పూర్వమే, అనగా ఏప్రిల్ 15, 2024 ననే ఆయన స్థానంలో కొత్త జోనల్ మేనేజర్‌గా పునీత్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఈ పదవిని చేపట్టక ముందు, పునీత్ కుమార్ ముంబైలోని కేంద్ర కార్యాలయంలో చీఫ్ (పి ' జిఎస్)గా పనిచేశారు. థానే, డెహ్రాడూన్ డివిజన్లలో సీనియర్ డివిజనల్ మేనేజర్‌గా కూడా పనిచేసిన ఆయనకు వివిధ రంగాలలో అపారమైన అనుభవం ఉంది.



పదవీ విరమణ చేస్తున్న జోనల్ మేనేజర్ ఎల్.కె.శ్యాం సుందర్‌కు నూతన జోనల్ మేనేజర్ పునీత్ కుమార్ శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

# ఇసుక రవాణా నివారణకు పటిష్ట చర్యలు

- పెండింగ్ ధరణి దరఖాస్తులను పరిష్కరించా
- ఐబి అతిథి గృహం ఆధునీకరణ పనులు వెంటనే పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**మంథని జూలై 31 (నినాదం న్యూస్):** అక్రమ ఇసుక రవాణాకు నివారణకు పట్టిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అన్నారు. బుధవారం మంథని మండలంలోని వెంకటాపూర్ ,అడవి సోమనపల్లి గ్రామాలలో ఉన్న ఇసుక రీచ్ లను అదేవిధంగా మంథని పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని, పురపాలక శాఖ కార్యాలయాన్ని, డిప్యూటీ ఇంజనీర్ పంచాయతీ రాజ్ శాఖ కార్యాలయాన్ని, ఐబీ అతిథీ గృహాన్ని పరిశీలించారు. మండలంలోని ఇసుక రీచ్‌ల వద్ద కట్టిన ట్రెంచ్‌లను ఆయన పరిశీలించి అక్రమ ఇసుక రవాణా నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పంచాయతీ రాజ్ డిప్యూటీ ఇంజనీర్ కార్యాలయం ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మండలంలో పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని తహసిల్దార్ కార్యాలయం ఆధునికరణ కు ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ సూచించారు. ఐబి అతిథి గృహంలో రిన్నోవేషన్ పనులను పరిశీలించిన కలెక్టర్ పెండింగ్ పనులు నెల రోజుల వ్యవధిలో పూర్తి చేయాలని సంబంధిత ఏజెన్సీలను ఆదేశించారు. మంథని పట్టణంలోని పురపాలక కార్యాలయాన్ని పరిశీలించిన కలెక్టర్ తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ క్రింద ప్రతిపాదించిన అభివృద్ధి పనులపై రివ్యూ నిర్వహించారు. మంథని పట్టణంలో నూతన పురపాలక కార్యాలయ పనులు త్వరగా అధికారులకు సూచించారు.

**పాఠశాలల్లో నీరు నిల్వ ఉండకుండా లెవెలింగ్ చేపట్టాలి...**


వర్షా కాలం నేపథ్యంలో పాఠశాల మైదానాలలో నీరు నిలువ ఉండ కుండా గ్రౌండ్ లెవెలింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంథని మండలం ఖాన్ సాయి పేట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ఆరెంద గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అడవి సోమనపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, వెంకటాపూర్ గ్రామంలోని జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ పాఠశాల లను తనిఖీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను ,పాఠశాలలోని టాయిలెట్లు, భోజన శాల, కిచెన్ ఏరియాను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలలోని తరగతి గదుల ను తనిఖీ చేసి ప్రాథమిక తరగతుల విద్యార్థుల కనీస విద్యా ప్రమా ణాలను కలెక్టర్ పరీక్షించారు. విద్యార్థుల కనీస విద్యా ప్రమాణాలపై ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని, పిల్లలకు తప్పనిసరిగా చదవడం, రాయడం, బేసిక్ మ్యాథ్స్ రావాలని అన్నారు. వర్షా కాలం నేపథ్యంలో పాఠశాల మైదానాలలో నీరు నిలువ ఉండకుండా గ్రౌండ్ లెవెలింగ్ చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. అడవి సోమనపల్లి పాఠశాలలో కాంపౌండ్ వాల్ గెట్ ఏర్పాటు చేయాలని, కోతుల సమస్య నివారణ కోసం వెంటనే ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికా రులను కలెక్టర్ ఆదేశించారు. ఆరెంజ్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల సమీపంలో కూలిపోయే స్థితిలో ఉన్న పాత ప్రాథమిక పాఠశాల భవ నాన్ని పూర్తి స్థాయిలో తొలగించాలని కలెక్టర్ సూచించారు. ఆయన వెంట మంథని ఎంపీడీవో పూర్ణచందర్ రావు పంచాయతీరాజ్ శాఖ డిప్యూటీ ఇంజనీర్ కె నవీన్, అసిస్టెంట్ ఇంజనీర్ అనుదీప్ మున్సి పల్ చైర్ పర్సన్ రమా దేవి, మంథని రెవెన్యూ డివిజన్ అధికారి వి.హనుమాన్ నాయక్, తహసిల్దార్ రాజయ్య, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్వామి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం వేగవంత చేయండి

### అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్



**కరీంనగర్, జులై 31(నినాదం న్యూస్):** జిల్లాలో పెండింగ్లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంపై అధికారులు తహసీల్దార్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గతంలో జిల్లాకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఎన్ని మంజూరయ్యాయి ఇప్పటివరకు ఎన్ని పూర్తి చేశారు. ఎన్ని పెండింగ్లో ఉన్నాయి. వాటి గల కారణాలు ఏంటి.. అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ, గతంలో జిల్లాకు 67 44 ఇండ్లు మంజూర య్యాయని తెలిపారు. వీటిలో 4913 ఇండ్లకు అగ్రిమెంటు జరిగిందని చెప్పారు. ఇంకా ప్రారంభించనీ ఇండ్ల నిర్మాణానికి వెంటనే పనులు చేపట్టి పూర్తి చేయాలని సూచించారు. చివరి దశలో ఉన్న ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన చిన్న, చిన్న పనులు వెంటనే పూర్తి చేసి లబ్ధిదారులకు అందించే ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. కాంట్రాక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అధికారులు తరచూ పనులను పరిశీలిస్తూ వేగవంతం చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఆర్ఓ పవన్ కుమార్ కరీంనగర్, హుజురాబాద్ ఆర్డీవోలు కే మహేశ్వర్ రమేష్ బాబు, హౌసింగ్ ఎస్ ఈ శ్రీనివాస్, ఇంజనీరింగ్ అధికారులు, తహసిల్దార్లు పాల్గొన్నారు.




# బాలయ్య 50 ఏళ్ల సినీ ప్రస్థానం

## సెప్టెంబర్ 1న ఘన సన్మానికి నిర్ణయం

నందమూరి బాలకృష్ణ 50ఏళ్ల సినీ ప్రయాణం సందర్భాన్ని పురస్కరించుకుని తెలుగు సినీ పరిశ్రమ ఆయనను ఘనంగా సన్మానించాలని నిర్ణయం తీసుకుంది.నందమూరి బాలకృష్ణ తొలిసారి నటించిన 'తాతమ్మ కల' సినిమా 1974 ఆగస్టు 30న విడుదలైంది. అంటే రానున్న ఆగస్టు 30కి బాలకృష్ణ నటుడిగా 50 సంవత్సరాలు పూర్తి చేసుకోబోతున్నారు. ఈ సందర్భంగా ఈ క్రమంలో తెలుగు చలన చిత్ర వాణిజ్యమండలి కార్యదర్శి కె.ఎల్.దామోదర్ ప్రసాద్, అధ్యక్షుడు సునీల్ నారంగ్, తెలుగు సినీ నిర్మాతల మండలి కార్యదర్శి టి.ప్రసన్నకుమార్, తెలుగు సినీ కార్మిక సమాఖ్య అధ్యక్షుడు వల్లభనేని అనిల్ ఇటీవల బాలకృష్ణని కలిసి, సన్మాన వేడుకు అంగీకరించాలని కోరగా అందుకు ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 1న సాయంత్రం హైదరాబాద్‌లో అంగరంగ వైభవంగా ఈ ఉత్సవం నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు.ఈ సన్మాన వేడుకకు దేశవ్యాప్తంగా అన్ని సినిమా ఇండస్ట్రీలు, ఇతర రంగాలకు చెందిన ప్రముఖులను ఈ వేడుకకు ఆహ్వానిస్తున్నారు. ఈ నేపథ్యంలో బాలకృష్ణ సినిమా రంగానికి చేసిన, చేస్తున్న సేవలను ప్రస్తావిస్తూ ఓ ఆహ్వాన పత్రికను రూపొందించి విడుదల చేశారు. ఇందులో బాలకృష్ణ సినిమాల పరంగా సాధించిన రికార్డులను, రాజకీయాల్లో, సామాజిక కార్యమాల్లో ఆయన చేస్తున్న సేవలను పొందుపరిచారు. ఇప్పుడు ఈ ఆహ్వాన పత్రిక సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది. మీరూ చూసేయండి.

# రామాయణంలోకి కునాల్



బాలీవుడ్‌లో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతోన్న చిత్రం 'రామాయణ'. నితేశ్ తివారీ దర్శకత్వంలో బాలీవుడ్ అగ్ర నిర్మాతలతో కలిసి అల్లు అరవింద్ దీన్ని రూపొందిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించి వార్తలు సోషల్ మీడియాలో ఎన్నోసార్లు వైరల్ కాగా.. తాజాగా ఈ భారీ ప్రాజెక్ట్‌లో మరో నటుడు భాగం కానున్నారనే వార్త తెగ షేర్ అవుతోంది. బాలీవుడ్ నటుడు కునాల్ కపూర్ 'రామాయణ'లో కీలకపాత్రలో కనిపించనున్నట్లు తెలుస్తోంది. దీని కోసం ఆయనకు స్క్రీన్ టెస్ట్ కూడా నిర్వహించినట్లు బాలీవుడ్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. తన పాత్ర కోసం రిహార్సల్స్ చేస్తున్నారని టాక్. అయితే, ఈ పాత్రకు సంబంధించిన వివరాలను చిత్రబృందం గోప్యంగా ఉంచాలని భావిస్తోందట. చిరంజీవి హీరోగా వశిష్ఠ దర్శకత్వంలో రానున్న 'విశ్వంభర'లోనూ కునాల్ నటిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో ఆయన విలన్ పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. 'రామాయణ' విషయానికొస్తే.. చిత్రాన్ని రెండు భాగాలుగా తీయాలని మేకర్స్ భావిస్తున్నారు. 2025 డిసెంబర్ నాటికి షూటింగ్ పూర్తి చేయాలనుకుంటున్నారు. దీని కోసం పన్నెండు భారీ సెట్లను కూడా సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. అయోధ్య, మిథిలా నగరాలను తలపించేలా వాటిని తీర్చి దిద్దుతోందట మూవీ యూనిట్. 3డీ ఫార్మాట్‌లో, భారీ వ్యయంతో ముంబయిలో వీటిని రూపొందిస్తున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే దీని షూటింగ్‌ను ప్రారంభించారు. ఈ చిత్రీకరణకు సంబంధించిన కొన్ని ఫొటోలు కూడా సోషల్ మీడియాలో ఇటీవల సందడి చేశాయి. ఇందులో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీ దేవోల్, కైకేయిగా లారాదత్తా, శూర్పణఖగా రకుల్‌ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రానికి సంబంధించిన అధికారిక సమాచారం కోసం సినీ ప్రియులంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# రాజకీయాలకు దూరంగా ఉంటున్నా

## బడ్డీ ప్రమోషన్‌లో అలీ స్పష్టీకరణ




టాలీవుడ్‌లో కమెడియన్‌గా ఎంతో మంచి గుర్తింపు సంపాదించుకున్న వారిలో నటుడు అలీ ఒకరు. తన కామెడీ ద్వారా ప్రేక్షకులను నవ్వించి మెప్పించారు. అయితే ఈ నటుడు గత కొంతకాలంగా సినిమాలకు దూరంగా ఉంటూ వస్తున్న విషయం తెలిసిందే. కొన్ని రోజులు సినిమాలకు దూరంగా ఉండి వైసీపీలో చేరి రాజకీయాల్లో కీలక పాత్ర పోషించాడు. ఇక రాజకీయాల్లో ఉన్నప్పుడే తన ప్రాణ స్నేహితుడు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మీదా కూడా విమర్శలు గుప్పించాడు. అలీ వైసీపీలో చేరినందుకు ఒకసారి పవన్ కళ్యాణ్ అలీ గురించి ఘాటుగా విమర్శలు గుప్పించగా.. అలీ అంతకు మించి స్వయంకృషితో నేను పైకొచ్చాను తప్ప నీలా చిరంజీవి వేసిన బాటలో రాలేదంటూ కౌంటరిచ్చారు. దీంతో ఇద్దరి మధ్య దూరం పెరిగి పోతూ వచ్చింది. అయితే ఏపీ ఎలక్షన్స్‌లో వైసీపీ ఓడిపోయిన అనంతరం అలీ రాజకీయలకు దూరంగా ఉంటూ వస్తున్నాడు. ముఖ్యంగా మళ్లీ తనకు నచ్చిన ఫీల్డ్‌లో సినిమాలు చేసుకుంటూ వెళుతున్నాడు. ఈ క్రమంలోనే ఆయన నటించిన బడ్డీ సినిమా విడుదలకు సిద్ధం అవుతుంది. అల్లు శిరీష్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రం ఆగష్టు 2న విడుదల కానుంది. ఈ సందర్భంగా మూవీ ప్రమోషన్స్ నిర్వహించగా.. ఈ ఈవెంట్‌లో శిరీష్‌తో పాటు అలీ పాల్గోన్నాడు. ప్రస్తుతం పాలిటిక్స్‌లో మీ పోజిషన్ ఏంటి అని అడుగగా.. అలీ సమాధానమిస్తూ.. నేను ఇప్పుడు ఏ పోజిషన్‌లో లేను.. ప్రస్తుతం రాజకీయల నుంచి చాలా దూరంగా వచ్చాను. అటువైపు వెళ్లాలి అనుకోట్లేదు. అంటూ అలీ చెప్పుకోచ్చాడు. ఇక మూవీ గురించి మాట్లాడుతూ.. అల్లు శిరీష్ ఎప్పుడు తాను ఒక స్టార్ హీరో తమ్ముడని బిహేవ్ చేయలేదని. నాతో చాలా గౌరవంగా ఉండేవాడు. ఎప్పుడు బడ్డీ సినిమా గురించే మాట్లాడుకునేవాళ్లం. ఇది మా సెకండ్ కాంబినేషన్. ఈ మూవీ కూడా హిట్ అవుతుందని ఆశిస్తున్నాం అంటూ అలీ వెల్లడించాడు



# గేమ్ ఛేంజర్ నుంచి కియారా పోస్టర్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో రూపొందుతోన్న పాన్ ఇండియా చిత్రం 'గేమ్ చేంజర్'. శ్రీ వెంకటేశ్వర సినీ క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మాతలు దిల్ రాజు , శిరీష్ ఈ మూవీని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ట్రిపుల్ ఆర్ వంటి సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ మూవీ తర్వాత రామ్ చరణ్ నటిస్తోన్న సినిమా అవడంతో మూవీపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇప్పటికే సినిమా నుంచి విడుదల చేసిన జరగండి అనే పాటను మంచి హైప్‌ను తీసుకువచ్చాయి. తాజాగా బుధవారం చిత్ర హీరోయిన్ కియారా అద్వాని పుట్టిన రోజును పురస్కరించుకుని 'గేమ్ చేంజర్' సినిమా నుంచి కియారా అద్వాని లుక్‌ను మేకర్స్ రిలీజ్ చేస్తూ మా జాబిలమ్మకు జన్మదిన శుభాకాంక్షలు అంటూ పోస్టర్ విడుదల చేశారు.

నినాదం సినిమా



# విడుదలకు సిద్ధంగా రెండు భారీ సినిమాలు

## 15న రానున్న డబుల్ ఇస్మార్, మిస్టర్ బచ్చన్

రామ్ కథానాయకుడిగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రానున్న సినిమా 'డబుల్ ఇస్మార్ట్', అలాగే హీరో రవితేజ- డైరెక్టర్ హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో రూపొందుతున్న తాజా చిత్రం 'మిస్టర్ బచ్చన్'. ఈ రెండు మూవీలు ఆగస్టు 15న విడుదల కానున్నాయి. తాజాగా వీటికి సంబంధించిన అప్‌డేట్స్ సోషల్ మీడియాలో సందడి చేస్తోన్నాయి. 'డబుల్ ఇస్మార్ట్'లో మాస్ పాత్రలో కనిపించనున్న రామ్ పోతినేని.. క్లాసీ లుక్‌లో తన పాత్రకు డబ్బింగ్‌ను పూర్తి చేశారు. దీనికి సంబంధించిన వీడియోను పంచుకున్నారు. 'మాస్ మ్యాడ్‌నెస్‌కు సిద్ధమా' అనే క్యాప్షన్ పెట్టారు. మరోవైపు 'మిస్టర్ బచ్చన్' పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయి. ఈ చిత్రంలో తన పాత్రకు డబ్బింగ్ పూర్తి చేసినట్లు కథానాయిక భాగ్యశ్రీ బోర్సే వెల్లడించారు. ఆమెకు ఇది టాలీవుడ్‌లో తొలి సినిమా అయినప్పటికీ స్వయంగా తెలుగు నేర్చుకొని తానే డబ్బింగ్ చెప్పారని చిత్రబృందం తెలిపింది. దీంతో సోషల్ మీడియాలో ఆమెపై ప్రశంసలు వెల్లువెత్తు తున్నాయి.'డబుల్ ఇస్మార్ట్' విషయాకిస్తే.. పూరి-రామ్‌ల హిట్ కాంబోలో తెరకెక్కిన 'ఇస్మార్ట్ శంకర్'కు సీక్వెల్‌గా ఇది రానుంది. ఆ సినిమా ప్రేక్షకాదరణ సొంతం చేసుకోవడంతో దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. అలాగే 'మిస్టర్ బచ్చన్' టీజర్, పాటలు ప్రేక్షకుల్లో ఆసక్తిని కలిగించాయి. 'ప్రేక్షకుల్ని పాత జ్ఞాపకాల్లోకి తీసుకెళ్తుందీ చిత్రం' అని విడుదల చేసిన వీడియోలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. యూట్యూబ్‌లోనూ భారీ వ్యూస్‌తో ట్రెండింగ్‌లో కొనసాగుతున్నాయి.



Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741